అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి,
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, య్రైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :244 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ గురువారం- 12 - మార్చి - 2026

## జగన్ చిట్టా కేంద్ర ప్రభుత్వం వద్ద ఉంది



జగన్ హయాంలో రాష్ట్రం దివాలా తీసిందన్న అప్పలనాయుడు

వింత పాలసీలతో ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేశారని మండిపాటు

జగన్ ప్రభుత్వం మహిళల మాంగల్యాలను తెంపిందని వ్యాఖ్య

అమరావతి : కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థికంగా నాశనం చేసిందంటూ వైసీపీ అధినేత జగన్ చేసిన వ్యాఖ్యలపై ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఘాటుగా స్పందించారు. జగన్ హయాంలో రాష్ట్రం దివాలా తీసిందని, ఇప్పుడు ఆయన ఆర్థిక వ్యవస్థ గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని మండిపడ్డారు. "జగన్ హయాంలో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారు. చివరకు మున్సిపల్ కార్యాలయాలను కూడా తాకట్టు పెట్టారు. దేశంలో ఎక్కడా లేని వింత పాలసీలతో ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేశారు" అని కలిశెట్టి ఆరోపించారు. మిగతా..2లో

## సంక్షోభం వేళ, గ్యాస్ బుకింగ్ పేరుతో సైబర్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండండి




'ఎక్స్' వేదికగా హెచ్చరించిన

హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్

గ్యాస్ కొరత ఉందన్న ఆందోళనను సైబర్ కేటుగాళ్లు అనుకూలంగా మార్చుకుంటున్నారన్న సజ్జనార్

తక్షణమే సిలిండర్ డెలివరీ చేస్తామంటూ నకిలీ ప్రకటనలు వస్తున్నాయని హెచ్చరిక

హైదరాబాద్ : గ్యాస్ బుకింగ్ పేరుతో మోసాలు చేసేవారి పట్ల జాగ్రత్తగా ఉండాలని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ హెచ్చరించారు. మిగతా..2లో

## దానం, కడియంలకు క్లీన్ చిట్ ఇవ్వడంపై కేటీఆర్ ఫైర్




2

★ఇది ప్రజాస్వామ్యంపై బహిరంగ దాడి అన్న కేటీఆర్

★కాంగ్రెస్ పార్టీ తరపున ఎంపీగా పోటీ చేసిన వ్యక్తికి క్లీన్ చిట్ ఇచ్చారని మండిపాటు

★ప్రజాస్వామ్య విలువలు ఎక్కడున్నాయని ప్రశ్న

## వెలుగుమట్ల బాధితులకు ఇళ్ల పట్టాల పంపిణీ
# 'భూదాన్ భూములు ఎప్పటికైనా పేదలవే'

▶▶వెలుగుమట్ల బాధితుల్లో 311 మంది మహిళలకు ఇళ్ల స్థలాలు, ఇంటి పట్టాలు ఇచ్చిన మంత్రులు

▶▶సెంబర్ 9లోపు 311 మందికి ఇళ్లు పూర్తి చేసి గృహప్రవేశం చేయిస్తామని హామీ

▶▶ఇళ్ల పట్టాలు, ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాలు ఇస్తున్న మంత్రులు



హైదరాబాద్: ఖమ్మం పట్టణంలో వెలుగుమట్ల బాధితులకు ఇళ్ల పట్టాలతో పాటు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను ఇచ్చారు. ఈ కార్యక్రమంతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి, తుమ్మల నాగేశ్వరరావులు పాల్గొన్నారు. 311 మంది మహిళలకు ఇళ్ల స్థలాలు, ఇంటిపట్టాలు ఇచ్చామని అధికారులు తెలిపారు. నిరాశ్రయులకు ఇందిరమ్మ ఇళ్లు కూడా కేటాయిస్తున్నట్లు తెలిపారు. వెలుగుమట్లలో 1953 నుంచి 31 ఎకరాల భూమి భూదాన్ భూమిగా ఉందని, వెంకట రాజారాం అనే రైతు భూదాన్ ట్రస్టుకు 31.1 ఎకరాలు రాసిచ్చినట్లు పేర్కొన్నారు. పక్కన ఉన్న మిగతా భూమి అంతా పట్టా భూములుగా ఉందని స్పష్టం చేశారు.

## ఫిరాయింపులపై కేటీఆర్ మాట్లాడటం విడ్డూరం

ఫిరాయింపులపై మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. కేటీఆర్..

'బీఆర్ఎస్ తీసుకుంటే అభివృద్ధి కోసం.. కాంగ్రెస్ తీసుకుంటే ప్రజాస్వామ్యంపై దాడా' అంటూ మంత్రి మండిపడ్డారు.



2 లో

హైదరాబాద్, మార్చి 11: బీఆర్ఎస్ నుంచి ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లను కొట్టివేస్తూ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇచ్చిన తీర్పుపై మంత్రి సీతక్క స్పందించారు.

## మేము మాట్లాడానికి లేచినప్పుడల్లా స్పీకర్ మమ్మల్ని అడ్డుకున్నారు



2

★'ప్రధాని మోదీ ఎప్పుడూ రాజీ పడలేదు'

★రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ ఎంపీ రవిశంకర్ ప్రసాద్ కౌంటర్

ఢిల్లీ : లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాపై విపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై వాడివేడి చర్చ జరుగుతోంది. లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ స్పీకర్ పాత్రపై, ప్రధాని మోదీపై కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ , అమెరికా మధ్య జరిగిన వాణిజ్య ఒప్పందం విషయంలో ప్రధాని మోదీ రాజీ పడ్డారని

## లోక్‌సభలో విపక్షాలపై అమిత్ షా ఫైర్- స్పీకర్‌పై వీగిపోయిన అవిశ్వాస తీర్మానం

★లోక్ సభలో స్పీకర్ అవిశ్వాస తీర్మానంపై చర్చ

★పార్లమెంటరీ రాజకీయాల్లో ఇదో దురదృష్టకరమైన ఘటన- అమిత్ షా కీలక వ్యాఖ్యలు



ఢిల్లీ : లోక్ సభలో స్పీకర్ పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం మూజువాణి ఓటుతో వీగిపోయింది. అయితే ఈ ఓటింగ్ కు ముందు అధికార, ప్రతిపక్షాలు ఒకరి మీద ఒకరు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించుకున్నారు. ముఖ్యంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాహుల్ గాంధీపై తీవ్ర విమర్శలు చేశారు. గతంలో రాహుల్ గాంధీ మోదీని కౌగిలించుకుని, తరువాత కన్ను గీటడం లాంటి చర్యలను గుర్తుచేశారు. దీనితో విపక్షాలు అమిత్ షాపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హోంమంత్రి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశాయి. ప్రతిపక్షాల నినాదాల మధ్యే, సభాపతి స్థానంలో ఉన్న జగదాంబికా పాల్ ఓటింగ్ నిర్వహించారు. దీనితో విపక్షాలు పెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. అనంతరం లోక్ సభను జగదాంబికా పాల్ రేపటికి వాయిదా వేశారు.

నిప్పులు చెరిగిన అమిత్ షా

అంతకు ముందు అవిశ్వాస తీర్మానంపై మాట్లాడుతూ అమిత్ షా విపక్షాలపై మండిపడ్డారు. లోక్ సభ స్పీకర్ అధికార, విపక్షాలకు సమానంగా ప్రాతినిధ్యం వహించే ఒక నిష్పాక్షిక సంరక్షకుడని అన్నారు. ఓం బిర్లాపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని మిగతా..2లో

## భారత్‌కు వస్తున్న థాయ్‌లాండ్ కార్గో షిప్‌పై క్షిపణి దాడి.. 22 మందిని కాపాడిన నేవీ



2 లో

మధ్యప్రాచ్యంలో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో హోర్ముజ్ జలసంధి గుండా వెళ్తున్న థాయ్‌లాండ్ కార్గో షిప్‌పై క్షిపణి దాడి జరిగింది.

ఒమన్ తీర ప్రాంతం సమీపంలో కార్గో షిప్ మయూరీ నారీని ఇరాన్ ప్రాజెక్టైల్ ఢీకొన్నట్టు థాయ్ అధికారులు తెలిపారు.

## పశ్చిమాసియాలో ఉద్రిక్తతలపై
# కాంగ్రెస్ రాజకీయం చేస్తోంది
### కేరళలో పర్యటిస్తోన్న ప్రధాని మోదీ

●పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులపై కాంగ్రెస్ రాజకీయం చేస్తోందంటూ వ్యాఖ్య

●పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన



ఢిల్లీ : కేరళ పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ కాంగ్రెస్ తీవ్రంగా విరుచుకుపడ్డారు. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులపై కాంగ్రెస్ రాజకీయం చస్తోందని మండిపడ్డారు. దేశంలో జరగుతున్న అభివృద్ధి గురించి వారికి తెలియడం లేదన్నారు. ఒకవైపు, బీజేపీ-ఎన్ డీఏ దేశాన్ని 'ఆత్మనిర్భర్'గా మార్చడానికి అవిశ్రాంతంగా కృషి చేస్తుంటే, కాంగ్రెస్ దాని మిత్రపక్షాలు ఆత్మనిర్భర భారత్ అభియాన్‌ను అపహాస్యం చేయడంలో బిజీగా ఉన్నాయన్నారు. వారు దేశాన్ని విదేశాలపై ఎక్కువగా ఆధారపడేలా చేశారని కాంగ్రెస్ ను ఉద్దేశించి మాట్లాడారు. ఇప్పుడు కాంగ్రెస్, విపక్షాలు కలిసి అసత్యాలను ప్రచారం చేయడంలో నిమగ్నమై ఉన్నారన్నారు. మిగతా..2లో

## ఉగాదికి సామూహిక గృహప్రవేశాలు.. ఏపీ సీఎం చంద్రబాబు ప్రకటన




2

★రాష్ట్రవ్యాప్తంగా 2.50 లక్షల మందికి చేకూరనున్న లబ్ధి

★మున్ముందు విద్యుత్ ఛార్జీలు మరింత తగ్గిస్తాం..

★కలెక్టర్ల సదస్సులో ఏపీ సీఎం చంద్రబాబు కీలక నిర్ణయాలు

అమరావతి : ఆంధ్రప్రదేశ్ లో ఉగాది కానుకగా సామూహిక గృహప్రవేశ కార్యక్రమం నిర్వహిస్తామని

## పాలనలో మార్పు రావాలి..
# పరిశుభ్రతపై దృష్టి పెట్టండి



2 లో

### కలెక్టర్లకు సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

●స్వచ్ఛాంధ్రపై సీరియస్‌గా ఉండాలని, పరిశుభ్రతపై దృష్టి పెట్టాలని సూచన

●సచివాలయ సిబ్బంది బదిలీలపై కలెక్టర్లకు పూర్తి అధికారాలు

●కౌలు రైతులకు రుణాల మంజూరులో అడ్డంకులు తొలగించాలని ఆదేశం

●పాలనలో డీప్ టెక్ వినియోగం పెంచాలని దిశానిర్దేశం

అమరావతి : ఆరు జిల్లాల కలెక్టర్లతో సీఎం చంద్రబాబు నిర్వహిస్తున్న కాన్ఫరెన్స్ సమావేశం కొనసాగుతోంది. ఈ సందర్భంగా పలు శాఖల ఉన్నతాధికారులు తమ నివేదికలను ప్రజెంటేషన్ల రూపంలో సమర్పించారు. ఈ సమావేశంలో స్వచ్ఛాంధ్ర, పాలనలో సాంకేతికత వినియోగం, సచివాలయ సిబ్బంది సర్దుబాటు, కౌలు రైతుల సమస్యలపై సీఎం చంద్రబాబు పలు కీలక ఆదేశాలు, సూచనలు జారీ చేశారు. ఇటీవల తాను కాకినాడ, సామర్లకోటలో పర్యటించినప్పుడు రోడ్ల పక్కన చెత్త కనిపించిందని, కొన్ని ప్రాంతాల్లో స్వచ్ఛాంధ్రపై సీరియస్‌నెస్ కొరవడిందని సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్లు పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని, స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల కోసం నగరాలు, పట్టణాలు ఒకదానికొకటి పోటీ పడాలని సూచించారు. పరిశుభ్రత మన సంస్కృతిలో భాగమని, ఆరోగ్యానికి ఇది చాలా కీలకమని గుర్తుచేశారు.

## రాష్ట్రాన్ని చంద్రబాబు అప్పుల ఊబిలోకి నెట్టారు



2

➤బడ్జెట్‌లో అన్నీ మోసపూరిత అంకెలే ఉన్నాయన్న జగన్

➤తాము ఐదేళ్లలో చేసిన అప్పుల కంటే రెండేళ్లలో చంద్రబాబు ఎక్కువ చేశారని ఆరోపణ

➤ట్రెజరీలో మినిమం బ్యాలెన్స్ కూడా ఉండటం లేదని విమర్శ

విజేత



మొదటి పేజి తరువాయి

## పాలనలో మార్పు రావాలి.. పరిశుభ్రతపై దృష్టి పెట్టండి: కలెక్టర్లకు సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

గ్రామ, వార్డు సచివాలయాల్లోని సిబ్బంది సేవలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవడం లేదని, ముఖ్యంగా మహిళా పోలీసుల సేవలు వృథా అవుతున్నాయని సీఎం పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, అవసరాన్ని బట్టి సిబ్బందిని ఆర్ అండ్ బి, హెల్త్, మున్సిపల్ వంటి ఇతర శాఖలకు సర్దుబాటు చేసే పూర్తి అధికారాలను కలెక్టర్లకు అప్పగిస్తున్నట్టు ప్రకటించారు. సిబ్బంది బదిలీలు సిఫార్సుల ఆధారంగా కాకుండా, రేషనలైజేషన్ ప్రకారమే పారదర్శకంగా జరగాలని స్పష్టం చేశారు. కౌలు రైతులకు రుణాలు మంజూరు చేయడంలో ఎలాంటి నిబంధనలు అడ్డంకిగా ఉన్నా వాటిని వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయంతో పాటు ఉద్యాన, పశుసంవర్ధక రంగాల వైపు రైతులను ప్రోత్సహించాలన్నారు. యూరియా వాడకాన్ని తగ్గించేందుకు నానో యూరియాను ఉచితంగా అందించే అవకాశాన్ని పరిశీలించాలని, దీనిపై కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరపాలని సూచించారు. ఈ నెల 16, 17, 18, 23, 24, 25 తేదీల్లో 'రైతన్నా మీకోసం' కార్యక్రమాన్ని చేపట్టాలని ఆదేశించారు. పాలనలో ఏఐ, బ్లాక్ చైన్, ఐఓటీ వంటి డీప్ టెక్నాలజీ వినియోగాన్ని పెంచడం ద్వారా వేగంగా, తక్కువ వ్యయంతో ఫలితాలు సాధించవచ్చని సీఎం తెలిపారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగానికి కంప్యూటర్ పరిజ్ఞానాన్ని తప్పనిసరి అర్హతగా చేర్చాలని సాధారణ పరిపాలన శాఖను ఆదేశించారు. ప్రతి జిల్లాలో హెచ్ఆర్ ఇనిస్టిట్యూట్, ఆర్టీజీఎస్ కేంద్రాన్ని ఏర్పాటు చేసుకుని పనితీరును మెరుగుపరుచుకోవాలని కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు.

## రాష్ట్రాన్ని చంద్రబాబు అప్పుల ఊబిలోకి నెట్టారు

అమరావతి : ఏపీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను కుప్పకూల్చిందని వైసీపీ అధినేత జగన్ మండిపడ్డారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఈరోజు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బడ్జెట్ గణాంకాల నుంచి అవినీతి వరకు పలు అంశాలపై గణంకాలతో సహా విమర్శలు గుప్పించారు. పరిపాలనాదక్షుడిగా బిల్డప్ ఇస్తున్న చంద్రబాబు, వాస్తవానికి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో అన్నీ మోసపూరిత అంకెలే ఉన్నాయని జగన్ ఆరోపించారు. కాగ్ నివేదికను ఉదహరిస్తూ.. ప్రభుత్వం చూపిస్తున్న లెక్కలకు, వాస్తవాలకు పొంతన లేదని విమర్శించారు. "మేము ఐదేళ్లలో చేసిన అప్పుల కంటే చంద్రబాబు రెండేళ్లలోనే ఎక్కువ అప్పులు చేశారు" అని జగన్ ఫైర్ అయ్యారు. వైసీపీ హయాంలో కోవిడ్ కష్టాల్లో కూడా ఎన్బీసీ (నెట్ బారోయింగ్ సీలింగ్ ) పరిమితిని దాటలేదని, కానీ చంద్రబాబు అధికారంలోకి రాగానే నెట్ బారోయింగ్ సీలింగ్ దాటి విచ్చలవిడిగా అప్పులు చేస్తున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఇప్పటికే రూ. 3.31 లక్షల కోట్ల అప్పులు దాటేసిందని, జీఎస్డీపీ లో అప్పుల శాతం 5.089కి పెరిగిందని గణాంకాలు వివరించారు. రాష్ట్రానికి రావాల్సిన ఆదాయం పడిపోవడానికి 'దోచుకో.. పంచుకో.. తినుకో..' అనే విధానమే కారణమని జగన్ విమర్శించారు. లిక్కర్ మాఫియా నుంచి భూములు కట్టబెట్టడం వరకు అన్నింటా అవినీతి జరుగుతోందని ఆరోపించారు. విశాఖలో రూ. 5 వేల కోట్ల విలువైన భూములను చంద్రబాబు తన బంధువులకు కట్టబెట్టారని, రియల్ ఎస్టేట్ సంస్థలకు తక్కువ ధరకు భూములు ఇస్తున్నారని ఆరోపించారు. ఫలితంగా ట్రెజరీలో మినిమం బ్యాలెన్స్ కూడా ఉండటం లేదని, ఏడాదిలో కేవలం 8 రోజులు మాత్రమే కనీస నిల్వలు ఉన్నాయని ఎద్దేవా చేశారు. 16 రోజుల అసెంబ్లీ సమావేశాల వల్ల ప్రజలకు జరిగిన మేలు సున్నా అని జగన్ అన్నారు. సూపర్ సిక్స్ హామీలను అమలు చేయకపోగా, గతంలో తాము ఇచ్చిన పథకాలను కూడా రద్దు చేశారని మండిపడ్డారు.

## ఉగాదికి సామూహిక గృహప్రవేశాలు.. ఏపీ సీఎం చంద్రబాబు ప్రకటన

ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 2.50 లక్షల మందికి లబ్ది చేకూరుతుందని ఆయన తెలిపారు. ఈ మేరకు ఈ రోజు సచివాలయంలో నిర్వహించిన కలెక్టర్ల సదస్సులో ఆయన ఈ ప్రకటన చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వ పాలనలో గడిచిన 20 నెలల్లో కీలకమైన పాలనా మార్పులు తీసుకొచ్చినట్లు చెప్పారు. 2047 స్వర్ణాంధ్ర విజన్‌లో భాగంగా 10 సూత్రాల అమలు తీసుకొచ్చామని గుర్తుచేశారు. ప్రభుత్వం తీసుకొచ్చే విధానాలు, పథకాలు దీర్ఘకాలంలో ప్రభావం చూపిస్తాయని.. సూపర్ సిక్స్ సహా వివిధ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయాలని, పథకాల పట్ల ప్రజల్లో అవగాహన పెంచాలని కలెక్టర్లకు సీఎం చంద్రబాబు సూచించారు. నిర్దేశిత లక్ష్యాలను క్షేత్రస్థాయిలో ప్రభావవంతంగా, ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పారదర్శకంగా అమలు చేయాలని చెప్పారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో విద్యుత్ చార్జీలను మరింత తగ్గిస్తామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో ట్రూఅప్ పేరిట ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం మోపారని చంద్రబాబు విమర్శించారు. కూటమి ప్రభుత్వం బాధ్యతలు చేపట్టాక ట్రూడౌన్ చేశామని, విద్యుత్ చార్జీల భారం మరింత తగ్గించేందుకు కట్టుబడి ఉన్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

## దానం, కడియంలకు క్లీన్ చిట్ ఇవ్వడంపై కేటీఆర్ ఫైర్

హైదరాబాద్: ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్ ఇచ్చిన క్లీన్ చిట్ ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో కార్చిచ్చు రాజేసింది. దానం నాగేందర్, కడియం శ్రీహరిలపై దాఖలైన పిటిషన్లను స్పీకర్ కొట్టివేయడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిని ప్రజాస్వామ్యంపై జరిగిన బహిరంగ దాడిగా కేటీఆర్ అభివర్ణించారు. కాంగ్రెస్ పార్టీ బీఫామ్ మీద ఎంపీగా పోటీ చేసిన వ్యక్తికే క్లీన్ చిట్ ఇవ్వడం అంటే ప్రజల తీర్పును అపహాస్యం చేయడమేనని ఆయన మండిపడ్డారు. అధికారంలో ఉన్నవారికి అనుకూలంగా రాజ్యాంగ వ్యవస్థలను వాడుకుంటున్నారని, ప్రజాస్వామ్య విలువలు ఎక్కడ ఉన్నాయని ఆయన ప్రశ్నించారు. ఇది కేవలం ఒక తీర్పు కాదని, పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించే చర్య అని, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని ఆయన హెచ్చరించారు.

## జగన్ చిట్టా కేంద్ర ప్రభుత్వం వద్ద ఉంది

జగన్ చిట్టా మొత్తం కేంద్రం వద్ద ఉందని, ఆయన ఢిల్లీకి లేఖలు రాసినా ప్రయోజనం ఉండదని అన్నారు. ఐదేళ్ల పాలనలో నకిలీ మద్యం విక్రయాల ద్వారా జగన్ ప్రభుత్వం మహిళల మాంగల్యాలను తెంపిందని కలిశెట్టి విమర్శించారు. దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా జగన్ ఇప్పుడు సంస్కరణల గురించి మాట్లాడుతున్నారని, ఆయన ప్రెస్ మీట్లు పెట్టుకోవచ్చు కానీ ప్రజలను తప్పుదోవ పట్టించవద్దని హితవు పలికారు. డిప్యూటీ సీఎం చెప్పినట్టు పవన్ కల్యాణ్ చెప్పినట్లుగా భవిష్యత్తు తరాల సంపద కోసం చంద్రబాబు పాలన అవసరమని, అందుకే కూటమి ప్రభుత్వం ఏర్పడిందని కలిశెట్టి పేర్కొన్నారు. పవన్ వ్యాఖ్యలతో జగన్ గుండెల్లో గుబులు మొదలైందన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఒకటో తేదీనే జీతాలు, పింఛన్లు ఇస్తోందని.. తల్లికి వందనం, ఉచిత బస్సు, గ్యాస్ సిలిండర్ వంటి పథకాలతో మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్నామని స్పష్టం చేశారు. ఎన్డీయే కూటమిపై అనవసర ఆరోపణలు చేయడం జగన్ మానుకోవాలని ఆయన హెచ్చరించారు.

## సంక్షోభం వేళ, గ్యాస్ బుకింగ్ పేరుతో సైబర్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండండి




ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ఈ కొత్త తరహా మోసాల పట్ల అప్రమత్తం చేశారు. వంట గ్యాస్ సిలిండర్ల కొరత ఉందన్న ఆందోళనను సైబర్ కేటుగాళ్లు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారని, గ్యాస్ బుకింగ్ కోసం ఆన్‌లైన్‌లో వెతికే అమాయకులే లక్ష్యంగా కొత్త తరహా మోసాలకు తెరతీశారని తెలిపారు. తక్షణమే సిలిండర్ డెలివరీ చేస్తామంటూ, అదనపు సిలిండర్లు ఇస్తామంటూ సామాజిక మాధ్యమాల్లో నకిలీ ప్రకటనలు ఇస్తూ బురిడీ కొట్టిస్తున్నారని, వాట్సాప్, ఎస్సెమ్మెస్‌ల ద్వారా ఫేక్ వెబ్‌సైట్ లింకులను పంపిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా, ఆన్‌లైన్‌లో ముందుగా డబ్బులు చెల్లిస్తే గ్యారెంటీగా, అత్యవసరంగా గ్యాస్ సరఫరా చేస్తామని నమ్మబలికే సందేశాలు వస్తే అవి కచ్చితంగా సైబర్ మోసాలేనని గ్రహించాలని ప్రజలకు సూచించారు. ఇలాంటి అనుమానాస్పద లింకులను ఎట్టి పరిస్థితుల్లోనూ క్లిక్ చేయకూడదని సూచించారు. సిలిండర్ బుకింగ్ లేదా ఆన్‌లైన్ చెల్లింపుల కోసం గ్యాస్ కంపెనీల అధికారిక వెబ్‌సైట్లను లేదా అధీకృత గ్యాస్ ఏజెన్సీలను మాత్రమే ఆశ్రయించాలని అన్నారు. ఆకర్షణీయమైన ఆఫర్లు చూసి గుర్తుతెలియని వ్యక్తులకు మీ బ్యాంక్ ఖాతా వివరాలు, ఓటీపీ, యూపీఐ పిన్ వంటివి ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోకూడదని సూచించారు.

# పశ్చిమాసియాలో ఉద్రిక్తతలపై కాంగ్రెస్ రాజకీయం చేస్తోంది

మొదటి పేజి తరువాయి

యుద్ధ సమయంలో కూడా, కాంగ్రెస్, వామపక్షాలు భయాందోళనలు సృష్టించడానికి ప్రయత్నిస్తున్నాయని మోదీ ధ్వజమెత్తారు. మరోవైపు, పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులపై ప్రధాని మోదీ మాట్లాడారు. "గల్ఫ్‌లోని మిత్రదేశాల ప్రభుత్వాలు మన పౌరులను జాగ్రత్తగా చూసుకుంటున్నాయని నేను సంతృప్తి చెందుతున్నాను. ఆ దేశాల్లోని మన రాయబార కార్యాలయాలు వారికి 24/7 సహాయ సహకారాలు అందిస్తున్నాయి. ఎవరికైనా ఆహారం, వైద్యం,నివాస సహాయాలు అందిస్తున్నాం. వాటితోపాటు చట్టపరమైన సాయం కూడా అందిస్తున్నాం. కానీ ఇంతపెద్ద ప్రపంచ సంక్షోభంలో కూడా కాంగ్రెస్ పార్టీ రాజకీయాలను చేయడం తీవ్ర దురదృష్టం."

**- మోదీ, భారత ప్రధాని**

మరోవైపు, కేరళలో త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల గురించి మోదీ మాట్లాడారు. ఈ సందర్భంగా యూడీఎఫ్ , ఎల్‌డీఎఫ్‌లపై విరుచుకుపడ్డారు. "కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని యూడీఎఫ్ ఉంది, అది ముస్లిం లీగ్-మావోయిస్ట్ కాంగ్రెస్ (ఎంఎంసీ)గా మారింది. రాబోయే ఎన్నికలలో గెలవడానికి, కాంగ్రెస్ జమాత్, ఇతర సంస్థలపై ఆధారపడుతోంది. తమ తీవ్రవాద ఎజెండాతో కేరళ శాంతిని దెబ్బతీయాలని ప్రయత్నించే పార్టీలకు, ఎంఎంసీ కాంగ్రెస్ మద్దతు ఇస్తుంది" అని మోదీ ఆరోపించారు. అదేవిధంగా శబరిమల బంగారు తాపడాల చోరీ గురించి మోదీ ప్రస్తావించారు. ఎల్ డీఎఫ్ సభ్యులు బంగారాన్ని దోచుకున్నారని, దాన్ని యూడీఎఫ్ సభ్యులు విక్రయించారని మోదీ ఆరోపించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం యూడీఎఫ్, ఎల్డీఎఫ్ ప్రభుత్వాలను ఎన్నుకునే విధానాన్ని విరమించుకోవాలని ఆయన ప్రజలను కోరారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ, ఎన్ డీఏకు అవకాశం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

కొచ్చి రిఫైనరీలో పాలీప్రొపిలిన్ యూనిట్ ప్రారంభించిన మోదీ

ఈ సందర్భంగా కేరళలో పర్యటించిన మోదీ రూ.10 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. కొచ్చి రిఫైనరీలో 5 వేల 500 కోట్ల రూపాయలతో నిర్మించనున్న పాలీప్రొఫైలిన్ యూనిట్‌కు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. దీంతో మరో 5 వేల కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. దేశాన్ని ఆత్మనిర్భర్ భారత్‌గా తీర్చిదిద్దడంలో పెట్రోలియం రంగం విస్తరణ అత్యంత కీలకమని ప్రధాని మోదీ పేర్కొన్నారు. మేక్ ఇన్ ఇండియా లక్ష్యాన్ని సాధించడంలో కూడా ఈ రంగం ముఖ్య పాత్ర పోషిస్తుందని తెలిపారు. కొచ్చి రిఫైనరీలో ప్రారంభించిన పాలీప్రొపిలిన్ యూనిట్ ప్రతి సంవత్సరం సుమారు నాలుగు లక్షల టన్నుల పాలీప్రొపిలిన్ ఉత్పత్తి చేయగలదని ప్రధాని తెలిపారు. ఈ ఉత్పత్తి ద్వారా ప్యాకేజింగ్, టెక్స్ టైల్, ఆటోమొబైల్, మెడికల్ పరికరాలు వంటి అనేక పరిశ్రమలకు ముడి పదార్థం అందుబాటులోకి వస్తుందని చెప్పారు. దీంతో దేశీయ తయారీ రంగానికి మరింత ఊతం లభిస్తుందని పేర్కొన్నారు. కృత్రిమ మేధస్సు, సాంకేతికతకు కేరళను కేంద్ర బిందువుగా మార్చడానికి బీజేపీ కృషి చేస్తుందని మోదీ అన్నారు.

### కేరళ పేరు మార్పు- మలయాళ సోదరులకు అద్భుత క్షణం: మోదీ

మరోవైపు, కేరళ రాష్ట్రం పేరును కేరళంగా మార్చడం మలయాళీ సోదరులకు సంతోషకరమైన క్షణమని ప్రధాని మోదీ అన్నారు. మలయాళీల చిరకాల కోరికను కేంద్ర ప్రభుత్వం నేరవేర్చిందన్నారు. ఇది ప్రపంచవ్యాప్తంగా కేరళ ప్రత్యేకతను, సంస్కృతిని ఉన్నతీకరిస్తుందని ఆయన అన్నారు. కేరళలోని కొచ్చిలో జరిగిన అఖిల కేరళ ధీవర సభ స్వర్ణోత్సవ వేడుకల్లో పాల్గొన్న మోదీ ఈ మేరకు ప్రసంగించారు.

## లోక్‌సభలో విపక్షాలపై అమిత్ షా ఫైర్- స్పీకర్‌పై వీగిపోయిన అవిశ్వాస తీర్మానం

మొదటి పేజి తరువాయి

ఖండించిన ఆయన, సభ అనేది పార్లమెంటరీ నిబంధనల ప్రకారమే నడుస్తుందని, ఆయా రాజకీయపార్టీల రూల్స్ ప్రకారం నడవదని స్పష్టం చేశారు. ఓం బిర్లాను స్పీకర్ పదవి నుంచి తొలగించాలని కోరుతూ విపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై లోక్ సభలో మాట్లాడుతూ అమిత్ షా ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. "ఇది సాధారణ విషయం కాదు. దాదాపు 4 దశాబ్దాల తరువాత, లోక్ సభ స్పీకర్ పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడం జరిగింది. కొన్ని ప్రతిపక్ష పార్టీలు స్పీకర్ చిత్తశుద్ధిని ప్రశ్నించడం పార్లమెంటరీ రాజకీయాల్లో ఒక దురదృష్టకరమైన విషయం. సభా కార్యకలాపాలు పరస్పర విశ్వాసం ఆధారంగా సాగుతాయి. రాజ్యాంగం స్పీకర్ కు ఒక మధ్యవర్తి (మీడియేటర్ ) పాత్రను ఇచ్చింది. కానీ మీరు ఆ స్పీకర్ పైనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. గత 75 ఏళ్లలో మన ఉభయ సభలు ప్రజాస్వామ్య పునాదులను చాలా బలోపేతం చేశాయి. కానీ విపక్షాలు ఆ పునాదుల ప్రతిష్ఠనే ప్రశ్నిస్తున్నాయి. మేము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బీజేపీ-ఎన్ డీఏ ఎన్నడూ లోక్ సభ స్పీకర్ పై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టలేదు. మేము ఒక నిర్మాణాత్మక ప్రతిపక్షంగా పనిచేశాం. స్పీకర్ పదవికి ఉన్న గౌరవాన్ని కాపాడాం."



**- అమిత్ షా, కేంద్ర హోంమంత్రి**

'స్పీకర్ చిత్తశుద్ధిని విపక్షాలు ప్రశ్నలు లేవనెత్తడం దేశ ప్రజాస్వామ్య ప్రక్రియనే ప్రశ్నించడంతో సమానం. మనం మన హక్కుల గురించి మాట్లాడవచ్చు. కానీ ఎవరూ సభ నియమాలను ఉల్లంఘించలేరు. స్పీకర్ నిర్ణయాలతో మనం ఏకీభవించలేకపోవచ్చు. కానీ మనం ఆయన మాటలకు కట్టుబడి ఉండాలే తప్ప సందేహించకూడదు. భారత పార్లమెంటరీ చరిత్రలో లోక్ సభ స్పీకర్ పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడం ఇది నాలుగోసారి. గతంలో బీజేపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు స్పీకర్ పై ఎప్పుడూ అవిశ్వాస తీర్మానం పెట్టలేదు' అని అమిత్ షా అన్నారు.

### పరస్పర విశ్వాసం ఉండాలి!

'సభ పరస్పర విశ్వాసంతో నడుస్తుంది. అధికార పక్షానికి, ప్రతిపక్షానికి స్పీకరే సంరక్షకుడు. అందుకే నిబంధనలు రూపొందించబడ్డాయి. ఈ సభ ఒక సంతో (మార్కెట్ ప్లేస్ ) లేదా పండుగో కాదు. ఇక్కడ నిబంధనల ప్రకారమే ముందుకు సాగాలి. సభా నిబంధనలకు వ్యతిరేకంగా మాట్లాడే హక్కు ఎవరికీ లేదు' అని అమిత్ షా పేర్కొన్నారు. ప్రభుత్వాన్ని వ్యతిరేకించాలనే ఉద్దేశంతో ప్రజాస్వామ్య గౌరవానికి చిహ్నమైన స్పీకర్ పై ప్రశ్నలు లేవనెత్తడం అత్యంత విచారకరమని, అది పూర్తిగా ఖండించదగినదని అమిత్ షా అన్నారు. పార్లమెంటరీ నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్న పదాలను (అన్ పార్లమెంటరీ వర్డ్స్ ) తొలగించే అధికారం స్పీకర్ కు ఉంటుందని, అలాంటి భాషను రికార్డుల నుంచి తప్పక తొలగించాలని అభిప్రాయపడ్డారు. చివరిగా "మీరు మీ హక్కులను కాపాడుకోవచ్చు. కానీ ప్రివిలేజ్ (ప్రత్యేక అధికారం) అనే భ్రమలో జీవించేవారిని వారి పార్టీగానీ, ప్రజలుగానీ రక్షించలేరు. అందుకే వారు క్రమంగా ప్రజల మద్దతును కోల్పోతున్నారు" అంటూ విపక్షాలపై ఆయన విమర్శలు గుప్పించారు.

## భారత్‌కు వస్తున్న థాయ్‌లాండ్ కార్గో షిప్‌పై క్షిపణి దాడి.. 22 మందిని కాపాడిన నేవీ

మొదటి పేజి తరువాయి

టెహ్రాన్: మధ్యప్రాచ్యంలో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో హోర్ముజ్ జలసంధి గుండా వెళ్తున్న థాయ్‌లాండ్ కార్గో షిప్‌పై క్షిపణి దాడి జరిగింది. ఒమన్ తీర ప్రాంతం సమీపంలో కార్గో షిప్ మయూరీ నారీ (మీుఎబతీవవ చీుతీవవ)ని ఇరాన్ ప్రాజెక్టైల్ ఢీకొన్నట్టు థాయ్ అధికారులు తెలిపారు. థాయ్‌లాండ్ నేవీ, అంతర్జాతీయ తీరప్రాంత అధికారులు వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. ప్రాజెక్టైల్ దాడితో నౌకలో మంటలు చెలరేగి సగభాగం కాలిపోయిందని, 20 మంది సిబ్బందిని రెస్క్యూ టీమ్ కాపాడగా, మరో ముగ్గురు ఓడలోనే చిక్కుకుపోయారని తెలుస్తోంది. ప్రాథమిక సమాచారం ప్రకారం, మయూరీ నారీ ఇంధన నౌక గుజరాత్‌లోని కాండ్లా పోర్టుకు వస్తుండగా ఈదాడి జరిగింది. మరో రెండు నౌకలు కూడా భద్రతా కారణాలతో హోర్ముజ్ జలసంధిలో చిక్కుకుపోయినట్టు తెలుస్తోంది. ఆయిల్ టాంకర్ల కదలికలను అడ్డుకునేందుకు హోర్ముజ్ జలసంధిని ఇరాన్ బ్లాక్ చేసింది. దీంతో క్రూడాయిల్, గ్యాస్ రవాణాకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. ప్రపంచ దేశాలపై ఇప్పటికే ఈ ప్రభావం కనిపిస్తున్నట్టు ఆందోళనలు వ్యక్తమవుతుండగా, తాజాగా థాయ్‌లాండ్ కార్గోషిప్‌పై దాడి మరింత ఆందోళనకు తావిస్తోంది. ఈ దాడి ఎవరు చేశారనేది ఇంకా నిర్ధారణ కానప్పటికీ, హౌతీ తిరుగుబాటుదారుల పని కావచ్చని వినిపిస్తోంది.

### ఫిరాయింపులపై కేటీఆర్ మాట్లాడటం విడ్డూరం

ఈ సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఫిరాయింపులపై మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. కేటీఆర్.. ముందు క్షమాపణలు చెప్పి మాట్లాడాలని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను తీసుకున్నారని.. మండలి చైర్మన్ పదవి లాగేసుకున్నారని గుర్తుచేశారు. తలసాని శ్రీనివాస్ యాదవ్, సబితా ఇంద్రారెడ్డిలకు నేరుగా మంత్రి పదవులు ఇచ్చిన విషయాన్ని కేటీఆర్ మర్చిపోయారా అని ప్రశ్నించారు. కేటీఆర్ నీతి మంతుడైనట్టు మాట్లాడుతున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. స్పీకర్ తన పరిధి మేరకే నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. 'బీఆర్ఎస్ తీసుకుంటే అభివృద్ధి కోసం.. కాంగ్రెస్ తీసుకుంటే ప్రజాస్వామ్యంపై దాడా' అంటూ మంత్రి మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతలకు సిగ్గుండాలని అంటూ మంత్రి సీతక్క తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.



ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందే బీఆర్ఎస్: టీపీసీసీ చీఫ్

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందే బీఆర్ఎస్ అని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. ఫిరాయింపుల గురించి కేటీఆర్, బీఆర్ఎస్ నాయకులు మాట్లాడడం సిగ్గుచేటని విమర్శించారు. స్పీకర్ తన అధికార పరిధిలోనే నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. కేటీఆర్, హరీష్ రావు ఏం మాట్లాడినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. రాజ్యాంగాన్ని ఖూనీ చేసిందే బీజేపీ అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చేస్తుందనే ప్రజలు ఆశీర్వదిస్తున్నారని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## మేము మాట్లాడడానికి లేచినప్పుడల్లా- స్పీకర్ మమ్మల్ని అడ్డుకున్నారు

మొదటి పేజి తరువాయి

పేర్కొన్నారు. భారత సైన్యం మాజీ అధిపతి జనరల్ మనోజ్ ముకంద్ నరవణె రచించిన 'ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ" పుస్తకంపై కూడా చర్చ జరగకుండా చేశారని పేర్కొన్నారు. లద్ధాఖ్ సంక్షోభ సమయంలో ప్రభుత్వ ప్రతిస్పందన గురించి నరవణె రాసిన విషయాలు చెప్పనివ్వకుండా చేశారని, అందుకే ఆయనపై అవిశ్వాస తీర్మానం పెట్టాల్సి వచ్చిందని అన్నారు. కాగా, జాతీయ భద్రత లాంటి అంశాలపై మాట్లాడేటప్పుడు ప్రతిపక్షనేత ఆచితూచి మాట్లాడాలని, పార్లమెంటరీ నిబంధనలను ఉటంకిస్తూ బీజేపీ నేత రవిశంకర్ చేసిన వ్యాఖ్యలపై కూడా రాహుల్ ఘాటుగా స్పందించారు. చర్చా సమయంలో తన పేరును పదేపదే ప్రస్తావిస్తూ, తనపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. "ఇక్కడ జరుగుతున్న చర్చ ప్రజాస్వామ్య ప్రక్రియ, స్పీకర్ పాత్ర గురించి. కానీ చాలా సార్లు నా పేరు ప్రస్తావనకు వచ్చింది. నా గురించి అడ్డగోలుగా మాట్లాడారు. వాస్తవానికి ఈ సభ భారత ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపం. ఇది కేవలం ఒక పార్టీకి మాత్రమే ప్రాతినిధ్యం వహించదు. పార్లమెంట్ అనేది దేశం మొత్తానికి ప్రాతినిధ్యం వహిస్తుంది. కానీ మేము మాట్లాడడానికి ప్రయత్నించిన ప్రతీసారి మమ్మల్ని అడ్డుకున్నారు. ముఖ్యంగా యూఎస్ తో ట్రేడ్ డీల్ విషయంలో ప్రధాని మోదీ రాజీపడ్డారని చెప్పినప్పుడు నన్ను మాట్లాడనీయకుండా చేశారు. భారతదేశ చరిత్రలో మొదటిసారిగా, ఒక చర్చా సమయంలో ప్రతిపక్ష నేతను మాట్లాడనీయలేదు."



– రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అగ్రనేత

'నేను ఎం.ఎం.నరవాణె రాసిన పుస్తకం గురించిన అంశాన్ని లేవనెత్తాను. ఎప్ స్టీన్ ఫైల్స్ గురించి మాట్లాడాను. అదానీ అంశాన్నీ తెరపైకి తెచ్చాను. కానీ నా గొంతు నొక్కేశారు. ఈ అంశాలు భారత ప్రజలు కచ్చితంగా తెలుసుకోవాల్సిన ముఖ్యమైన అంశాలు. మన ప్రధాని మోదీ రాజీపడ్డారు. దాని ఫలితం అందరికీ తెలుసు' అని రాహుల్ గాంధీ అన్నారు.

### ఖండించిన రవిశంకర్ ప్రసాద్

అంతకు ముందు ఓం బిర్లాపై విపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై బీజేపీ నేత రవిశంకర్ ప్రసాద్ మాట్లాడారు. 'స్పీకర్ ను తొలగించే తీర్మానాన్ని ఒక నాయకుడి (రాహుల్ గాంధీ) అహాన్ని సంతృప్తి పరచడానికి ఆయుధంగా వాడుకోకూడదు' అని అన్నారు. కేవలం ఒక నాయకుడి అహంకారం వల్ల ఈ తీర్మానంపై సభ చర్చించాల్సి రావడం బాధాకరమని వ్యాఖ్యానించారు. పార్లమెంటరీ ప్రాక్టీసులు, ప్రొసీజర్లను ఉటంకిస్తూ, ప్రతిపక్ష నేత జాతీయ భద్రత అంశాలపై ఆచితూచి మాట్లాడాలని, పక్షపాత రాజకీయాలకు దూరంగా ఉండాలని సూచించారు. అంతేకాదు మోదీపై రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై రవిశంకర్ ప్రసాద్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ ఎప్పుడూ రాజీపడలేదని పేర్కొన్నారు. "ఇప్పుడు స్పీకర్పై అవిశ్వాస తీర్మానం ప్రస్తావన వచ్చింది. అయితే పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తినప్పుడు చర్చకు ఆస్కారం లేదు. ప్రతిపక్ష నేతలు స్పీకర్ ను చాలా సార్లు అవమానించారు. ప్రచురించని పుస్తకం గురించి సభలో మాట్లాడడంతోనే వివాదం మొదలైంది. వాస్తవానికి స్పీకర్ పై అవిశ్వాసం ఎప్పుడు పెట్టాలో గతంలో మాజీ ప్రధాని నెహ్రూ స్వయంగా చెప్పారు. తీవ్ర ఆరోపణలు, రుజువులు ఉంటేనే స్పీకర్ పై అవిశ్వాసం పెట్టాలని ఆయన సూచించారు. ప్రతిపక్ష నేత (రాహుల్ గాంధీ) కూడా సభలో భాగమే. ఆయనకు చక్కటి వ్యక్తిత్వం ఉండడం చాలా అవసరం" అని రవిశంకర్ ప్రసాద్ వ్యాఖ్యానించారు. కాగా, రవిశంకర్ చేసిన ఈ వ్యాఖ్యలపై విపక్షాలు నిరసన చేపట్టాయి. దీనితో సభా కార్యకలాపాలు నిర్వహిస్తున్న దిలీప్ సైకియా, రాహుల్ గాంధీని మళ్లీ మాట్లాడడానికి అనుమతి ఇచ్చారు.

# విద్యా సంస్కరణలా.. ఉపాధ్యాయులపై నిందలా?

తెలంగాణ రాష్ట్ర విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేస్తామంటూ ప్రభుత్వం నియమించిన విద్యా కమిషన్ ఇటీవల సమర్పించిన నివేదిక రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. నివేదికలోని కొన్ని అంశాలు ఆకర్షణీయంగా ఉన్నప్పటికీ, లోతుగా పరిశీలిస్తే ఉపాధ్యా యులను ఈ వ్యవస్థలో 'అపరాధులు'గా నిలబెట్టే ప్రయత్నం స్పష్టంగా కనిపిస్తోంది. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యం బాగున్నా, ఆ లక్ష్య సాధన కోసం కమిషన్ ఎంచుకున్న మార్గాలు, చేసిన సిఫారసులు మాత్రం ఉపాధ్యాయ లోకాన్ని తీవ్ర విస్మయానికి గురి చేస్తున్నాయి.. కేవలం ఉపాధ్యాయులను మాత్రమే బాధ్యులుగా చిత్రీకరిస్తూ, వారిపై నిఘా పెంచడం, శిక్షలు విధించడం వంటి ప్రతిపాదనలు ప్రజాస్వామ్య విలువలకే విరుద్ధంగా ఉన్నాయి.

బోధనేతర పనులపై.. కమిషన్ మౌనం!

ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు కేవలం పాఠాలు చెప్పడం లేదు.. మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ, బియ్యం నిల్వల లెక్కలు, కోడిగుడ్ల పంపిణీ పర్యవేక్షణ వంటి పనులకే వారి సమయంలోని సగ భాగం సరిపోతోంది. దీనికి తోడు జనాభా గణన, కుల గణన, ఎన్నికల విధుల్లో ఉపాధ్యాయులను భాగస్వాములను చేస్తున్నారు. బోధన నాణ్యత తగ్గడానికి ప్రధాన కారణమైన ఈ 'బోధనేతర పనుల' భారాన్ని తగ్గించాలని ఉపాధ్యాయులు దశాబ్దాలుగా మొత్తుకుంటున్నారు.. అయితే కమిషన్ వీటిని పూర్తిగా పక్కన పెట్టి, కేవలం ఉపాధ్యా యుడి పనితీరునే ఎండగట్టడం పక్షపాత వైఖరి కాదా?

ఉపాధ్యాయుడిని బలిపశువును చేసి..

కమిషన్ నివేదికలో ప్రధానంగా ఉపాధ్యాయుల పని తీరును అంచనా వేసే విధానం అత్యంత వివాదాస్పదం. ప్రతి ఐదేళ్లకోసారి ఉపాధ్యాయుల పనితీరును సమీక్షించి, రెండు సంవత్సరాల తర్వాత ఫలితాలు సంతృప్తికరంగా లేకపోతే వారిని సర్వీసు నుంచి తొలగించవచ్చనే ప్రతిపాదన ఉపా ధ్యాయులను తీవ్ర అభద్రతా భావంలోకి నెట్టి వేస్తోంది. ఒక ప్రభుత్వ ఉద్యోగికి రాజ్యాంగ బద్ధంగా ఉండే ఉద్యోగ భద్రతను కాలరాయడం అంటే, వారిని రాజకీయ నాయకుల లేదా ఉన్నతాధికారుల కక్ష సాధింపులకు బలి చేయడమే! విద్యార్థుల ఫలితాలు కేవలం ఉపాధ్యాయుడి బోధనపైనే ఆధారపడి ఉండవు.. పాఠశాల మౌలిక సదుపాయాలు, విద్యార్థి సామాజిక నేపథ్యం, పోషకాహారం వంటి అనేక అంశాలు ప్రభావితం చేస్తాయి. వీటన్నింటినీ విస్మరించి కేవ లం ఉపాధ్యాయుడిని 'బలిపశువు'ను చేయడం అన్యాయం.

వ్యక్తిగత స్వేచ్ఛపై ఆంక్షలు..

దశాబ్దాలుగా ఉపాధ్యాయులు తమ సీనియారిటీ ఆధారంగా పదోన్నతులు పొందుతున్నారు. వృత్తిపరమైన ఎదుగుదలకు ఒక భరోసా. అయితే, ఆటోమేటిక్ ప్రమోషన్లను రద్దు చేసి, కేవలం 'మెరిట్' లేదా 'పనితీరు' ఆధారంగానే పదోన్నతులు ఇవ్వాలనడం ఉపాధ్యాయుల మధ్య అనారోగ్యకరమైన పోటీని సృష్టిస్తుంది. ఇది పాఠశాలల్లో ఉండాల్సిన సహకార వాతావరణాన్ని దెబ్బతీసి, గ్రూపు రాజకీయాలకు దారి తీస్తుంది. అలాగే ఉపాధ్యాయులు తాము పనిచేసే గ్రామంలోనే నివసించాలనే నిబంధన అశాస్త్రీయమైనది. ఏ ఇతర ప్రభుత్వ శాఖలోనూ ఇలాంటి కఠిన నిబంధన లేదు. కనీస సౌకర్యాలు లేని గ్రామాల్లో నివసించాలని బలవంతం చేయడం మానవ హక్కుల ఉల్లంఘనే అవుతుంది. ఉపాధ్యాయుల వ్యక్తిగత జీవితం, వారి పిల్లల చదువులు, వృద్ధ తల్లిదండ్రుల ఆరోగ్యం వంటి అంశాలను కమిషన్ పూర్తిగా విస్మరించింది.

వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే..

రాష్ట్రంలో వేల సంఖ్యలో ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. సింగిల్ టీచర్ స్కూళ్లు వందల సంఖ్యలో ఉన్నాయి. మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తుంది. ఈ వైఫల్యాలన్నింటినీ కప్పిపుచ్చుకోవడానికి, ఉపాధ్యాయులే పని చేయడం

## 25న సహస్ర దంపతులచే శివపార్వతుల కళ్యాణ మహోత్సవం





**విజేత,రాయికోడ్ :** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం ధర్మపూర్ గ్రామంలోని శ్రీలలిత కోటి పార్థివ లింగ దేవస్థానం 15వ వార్షికోత్సవంలో భాగంగా ఈనెల 23వ తేదీ నుంచి 25వ తేదీ వరకు వివిధ పూజా కార్యక్రమాలు, ధ్వజారోహణం, బోనాలు తీయడం, పల్లకి సేవ,1116 మంది దంపతులచే శివపార్వతుల కళ్యాణ మహోత్సవం నిర్వహించి, 1116 మంది దంపతులను శివపార్వతులుగా భావించి పాదపూజ చేయనున్నట్లు బుధవారం ఆలయ వ్యవస్థాపకుడు ఎస్ కె పాటిల్ తెలిపారు. అలాగే శివపార్వతుల కళ్యాణ మహోత్సవంలో పాల్గొనాలనుకునే దంపతులు ఎస్ కె పాటిల్ చరవాణి నెంబర్ - 81471 71889,81061 00889 సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని నిర్వాహకులు తెలిపారు.

## కొనసాగుతున్న రేణుక ఎల్లమ్మ తల్లి జీవిత చరిత్ర నాటకం





**విజేత,రాయికోడ్ :** నేటి ఆధునిక సమాజంలో ప్రజలు టీవీ లకు,సెల్ ఫోన్లకు బానిసై గత కాలంలో ఉన్న ఎన్నో ఆధునిక కళలను మర్చిపోతున్న తరుణంలో మరల వాటి విలువ ప్రజలకు తెలియజేయాలనే ఉద్దేశ్యంతో సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం చిమ్నాపూర్ లో గత శుక్రవారం నుంచి కళాకారులు రేణుక ఎల్లమ్మ తల్లి జీవిత చరిత్ర నాటకంను ప్రదర్శిస్తున్నారు కాగా మంగళవారం రాత్రి మూడవ భాగాన్ని ప్రదర్శించారు. ఈ నాటకాన్ని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఆసక్తిగా తిలకించారు.అలాగే రేణుక ఎల్లమ్మ తల్లి జీవిత చరిత్ర నాటకం నాల్గవ భాగం 12వ తేదీన, 14వ తేదీన ఐదవ భాగాన్ని ప్రదర్శించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం





**విజేత నారాయణపేట జిల్లా /ఊట్కూర్ :** ఊట్కూర్ మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పెద్దపొర్ల లో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా పాఠాలు బోధించడం ఎంతగానో ఆకట్టుకుంది. విద్యార్థులు చక్కని బోధనోపకరణాలు ఉపయోగిస్తూ చాలా చక్కగా బోధన చేయడం అందరిని ఆకట్టుకుంది. ఈ స్వయం పరిపాలన దినోత్సవంలో కలెక్టర్ గా కళ్యాణి, జిల్లా విద్యాధికారిగా విజయ్ , మండల విద్యాధికారిగా అరవింద్ , పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా మనీష వ్యవహరించడం జరిగింది. ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింగప్ప, గ్రామ సర్పంచ్ బోయినపల్లి కాశమ్మ , పాఠశాల చైర్మన్ అనురాధ ,శివరాణి భాయ్ లు మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా పాఠాలు బోధించడం జరిగిందని వారిని మెచ్చుకుంటూ , నిజ జీవితంలో కూడా గొప్ప గొప్ప లక్ష్యాలు పెట్టుకునేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదం చేస్తాయని కొనియాడారు. ఈరోజు ఉపాధ్యాయులుగా ఉత్తమ బోధన చేసిన విద్యార్థులకు బహుమతులు అందించడం జరుగింది .ఈ కార్యక్రమంలో సీఆర్పి రాజశేఖర్ , ఉపాధ్యాయులు నరేందర్ , రాజశేఖర్, కృష్ణ,రాజశ్రీ, అశోక్ , సాయిపూజ , గ్రామస్తులు నరేష్ , వెంకటేష్ ,కృష్ణయ్య , మాల శ్రీనివాస్, మద్దెలబండ బాలు , విద్యార్థుల తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు...

## 150 క్వింటాళ్లు రేషన్ బియ్యం పట్టివేత



**విజేత, గంపలగూడెం :** గంపలగూడెం మండలంలోని దుందిరాలపాడు గ్రామంలో అక్రమంగా నిల్వచేసిన 150 క్వింటాళ్ళరేషన్ బియ్యాన్ని మంగళవారం అధికారులు స్వాధీనం చేసుకున్నారు తునికిపాడు గ్రామానికి చెందిన కొమ్మినేని వెంకటేశ్వరరావు గ్రామాల్లో తక్కువ ధరకు రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి ఆ బియ్యాన్ని ఫారాల్లోని కోళ్లకు మేతగా వినియోగించుకునుటకు పొలంలో నిల్వచేశారు సమాచారం అందుకున్న తహసీల్దార్ వి.రాజాకుమారి స్థానిక ఎస్సై జి.అనిల్,పిడిఎస్ డిప్యూటీ తహసీల్దార్ శివ నాగరాజుతో కలిసి అక్రమంగా నిల్వ చేసిన పొలం వద్ద తనిఖీ చేశారు మొత్తం 300 బస్తాల్లో ఉన్న 150 క్వింటాళ్ళ బియ్యాన్ని గుర్తించి స్వాధీనం చేసుకోవడం జరిగిందని తహసీల్దార్ తెలిపారు వెంకటేశ్వరరావు పై 6ఏ, క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు ఎవరైనా రేషన్ అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించినా,అక్రమ నిల్వలు చేసినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

# రెండో రోజు కొనసాగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ క్రీడోత్సవాలు..







ఎమ్మెల్యే జిఎంఆర్, గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి..

రేపు జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో వేలాది మంది మహిళలతో నియోజకవర్గస్థాయి మహిళా దినోత్సవ వేడుకలు..

**పటాన్చెరు విజేత :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని.. పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానం వేదికగా ఏర్పాటు చేసిన మహిళా క్రీడోత్సవాలు రెండో రోజు ఘనంగా కొనసాగాయి. ఎమ్మెల్యే జిఎంఆర్ గారు గూడెం యాదమ్మ గారితో కలిసి స్వయంగా వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా పటాన్చెరు పట్టణం వేదికగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. నిత్యం కుటుంబ నిర్వహణ, ఉద్యోగం వంటి బాధ్యతలతో క్షణం తీరిక లేకుండా ఉండే మహిళల కోసం క్రీడోత్సవాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈనెల 12వ తేదీ గురువారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో నియోజకవర్గస్థాయి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలు, మున్సిపాలిటీలు, డివిజన్ల పరిధిలోని మహిళలందరూ వేడుకల్లో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. క్రీడోత్సవాల్లో విజేతలుగా నిలిచిన వారందరికీ బహుమతులు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు విజయ్ కుమార్, విజయ్ భాస్కర్ రెడ్డి, గూడెం కల్పన మధుసూదన్ రెడ్డి, హారిక విజయ్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు, మహిళలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్షలు రాసేందుకు ప్యాడ్స్ పంపిణీ చేసిన బిఆర్ఎస్ పార్టీ కోట్ పల్లి మండల అధ్యక్షుడు సుందరి అనిల్





**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** కోట్ పల్లి మండల్ లో అన్ని హై స్కూల్ పిల్లకు (900)ఎగ్జామ్స్ ప్యాడ్స్ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు, కరీంపూర్ మాజీ సర్పంచ్ సుందరి అనిల్ పంపించేశారు.కోట్పల్లి మండలంలోని అన్ని హై స్కూల్ విద్యార్థులకు 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ప్యాడ్స్ పంపిణీ చేశారు. మండల పరిధిలోని కోట్ పల్లి హై స్కూల్,కేజీవీపీ కోట్ పల్లి, మోత్కుపల్లి బర్వాద్, రాంపూర్,ఎన్నారం పాఠశాలల విద్యార్థులకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు విద్యార్థులకు ఎగ్జామ్ రాసే ప్యాడ్స్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుందరి అనిల్ మాట్లాడుతూ, విద్యార్థులు ఒత్తిడి లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయనులని సూచించారు. మంచిగా పరీక్షలు రాసి విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో రైతు బంధు మజీ అధ్యక్షులు మల్లేశం మార్కెట్ కమిటీ మజీ చెర్మన్ మహేందర్, మజీ వైస్ ఎంపీపీ నర్సింలు,శ్రీనివాస్ గ్రామ అధ్యక్షులు రవి గౌడ్ ఎస్సీ సెల్ అధ్యక్షులు లక్ష్మణ్ సంతు,యాకుబ్, గ్రామ అధ్యక్షులు అశోక్, గ్రామ అధ్యక్షులు మైనోదిన్ గ్రామ అధ్యక్షులు వెంకట్ రెడ్డి లక్ష్మణ్ దేవా దాస్ పురుషోత్తం,సంగారెడ్డి, వెంకటేష్, నాయకులు పాల్గొన్నారు.

## పరకాల వైద్యుడికి అరుదైన గౌరవం..

భారతీయ నంది అవార్డు అందుకున్న డా. రోహిత్ సాదు



**విజేత/ పరకాల :** పరకాల పట్టణానికి చెందిన ప్రముఖ ఫిజియోథెరపీ వైద్యుడు డా. సాదు రోహిత్‌కు అరుదైన గౌరవం దక్కింది. హైదరాబాద్‌లోని స్ఫూర్తి సొసైటీ ఆధ్వర్యంలో ప్రదానం చేసే "భారతీయ నంది అవార్డు"ను ఆయన అందుకున్నారు. కరోనా సమయంలో ప్రజలకు అందించిన విశిష్ట సేవలను గుర్తిస్తూ ఈ అవార్డును అందజేసినట్లు సొసైటీ ప్రతినిధులు తెలిపారు.పరకాల పట్టణంతో పాటు శాయంపేట, రేగొండ, నడికూడ, మొగుళ్లపల్లి మండలాల్లో ప్రజలకు ఫిజియోథెరపీ సేవలు అందిస్తూ మంచి గుర్తింపు పొందిన డా. రోహిత్ సాదుకు ఈ అవార్డు రావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు నిరంతరం సేవలు అందిస్తున్న ఆయనకు ఈ గౌరవం దక్కడం గర్వకారణమని పలువురు అభినందించారు.

**కరోనా సమయంలో విశేష సేవలు**

కరోనా మహమ్మారి సమయంలో అనేక మంది రోగులకు ఫిజియోథెరపీ సేవలు అందిస్తూ వారి ఆరోగ్య పునరుద్ధరణకు డా. రోహిత్ సాదు కృషి చేశారు. ఈ సేవలను గుర్తించిన స్ఫూర్తి సొసైటీ ఆయనకు భారతీయ నంది అవార్డు ప్రదానం చేసింది.

## 12ఏళ్ల నిరీక్షణకు తెర.. గ్రామానికి ఆర్టీసీ బస్సు పునఃరుద్ధరణ



**విజేత,రాయికోడ్ :** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం హుల్గెరా గ్రామానికి జహీరాబాద్ డిపో నుండి ఆర్టీసీ బస్సు సౌకర్యం ఉండేది కానీ పన్నెండేళ్ల క్రితం రోడ్డు బాగాలేదని,ఆదాయం అంతంత మాత్రంగా రావడం తదితర కారణాలతో బస్సు సర్వీసు ను నిలిపివేశారు, బస్సు సౌకర్యం నిలిచిపోవడంతో గ్రామప్రజలు,విద్యార్థులు ఆనాటి నుండి తీవ్రఇబ్బందులు పడుతూ ఆటోలు ప్రైవేటు వాహనల ద్వారా రాకపోకలు సాగిస్తున్నారు. గ్రామస్తులు ఈ విషయాన్ని సర్పంచ్ గొల్ల నరసింహ యాదవ్ దృష్టికి తేవడంతో జహీరాబాద్ డిపో మేనేజర్ తో మాట్లాడారు.దింతో బుధవారం నుండి హుల్గెరా గ్రామానికి ఆర్టీసీ బస్సు సర్వీసులు పునఃరుద్ధరించారు,ఈ సందర్భంగా గ్రామస్తులు,విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.

## మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.10,000 వేతనం ఇవ్వాలి: ఏఐటియుసి

ఈనెల 16న చలో హైదరాబాద్‌కు పిలుపు.



**విజేత, సత్తుపల్లి :** సత్తుపల్లి: తెలంగాణలో మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు రూ.10,000 వేతనం వెంటనే అమలు చేయాలని ఏఐటియుసి తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకుడు నిమ్మటూరు రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలను రూ.10,000కు పెంచుతామని మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు పూర్తవుతున్నప్పటికీ ఆ హామీ ఇంకా అమలు కాలేదని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 16న నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సత్తుపల్లి మండల విద్యాశాఖ అధికారి నక్క రాజేష్ రావుకు కార్మికులతో కలిసి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. గత ప్రభుత్వం కాలంలో పెండింగ్‌లో ఉన్న అల్పాహార బిల్లులను వెంటనే చెల్లించాలని, వచ్చే విద్యా సంవత్సరంలో అల్పాహార పథకాన్ని భోజన కార్మికుల ద్వారానే నిర్వహించాలని కోరారు. గత 24 సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులకు గుర్తింపు కార్డులు, అపాయింట్మెంట్ లెటర్లు ఇవ్వాలని, ఉద్యోగ భద్రతతో పాటు ఈఎస్ఐ, పీఎఫ్, ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎస్కే రహీమ్ ఉన్నిసా, మహాదేవ లక్ష్మి, జక్కంపూడి వెంకటలక్ష్మి, జై నాగమ్మ, తడికమల యోబు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వధించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర



**విజేత,జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని10వ వార్డు నర్సింహారెడ్డి పల్లి వాస్తవ్యులు కొమునవేణి కొమురక్క - కొమురయ్య కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొన్ని నూతన వధూ వరులను ఆశీర్వధించిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ ని మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు



**విజేత,గణపురం :** గణపురం మండలం నూతనంగా గణపురం ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టిన బి.అశోక్ నీ మర్యాదపూర్వకంగా కలిసిన గణపురం గ్రామ సర్పంచ్ కట్కూరి రాధిక-శ్రీనివాస్,ఉప సర్పంచ్ ఓరుగంటి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్, కో ఆప్షన్ సభ్యులు ఎండి చోటేమియా. అధికార ప్రతినిధి మామిళ్ళ మల్లికార్జున గౌడ్, వడ్ల యాదగిరి, రమేష్ రెడ్డి తదితరులు మర్యాదపూర్వ కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

## చేయూత ఆధ్వర్యంలో చలివేంద్రం

ప్రారంభించిన ఎస్సై నరేష్ రెడ్డి



**విజేత చొప్పదండి :** చొప్పదండి పట్టణంలోని ప్రధాన రహదారి మార్గంలో చేయూత వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రం ను చొప్పదండి ఎస్సై నందిరెడ్డి నరేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొంతమంది మిత్రులు కలిసి గత 6 సంవత్సరాలుగా ఇలాంటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఎండల తీవ్రత రోజురోజుకూ పెరిగిపోతున్నదని, నిత్యం పరిసర గ్రామాల నుంచి చొప్పదండి పట్టణానికి వివిధ పనుల కోసం ప్రజలు వస్తుంటారని, వారి దాహార్తిని తీర్చడానికి ఇలాంటి చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగ పడతాయని పేర్కొన్నారు. అనంతరం కార్యక్రమంలో అలాగే ఓదెల రాజయ్య జ్ఞాపకార్థం 300 మందికి మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేయుత వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జిట్టా కుమార్, మహేషుని మల్లేశం, మహమ్మద్ చాంద్ పాషా, చిట్యాల శ్రీకాంత్,ఓదెల రవికాంత్, ఎలిగేటి చంద్రశేఖర్, పిట్టల మహేష్,కోటగిరి ప్రశాంత్,రాజు, సునిల్ , శేఖర్ యువకులు పాల్గొన్నారు.

# ఆశ కార్యకర్తల పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలి

## బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు టైగర్ కృష్ణయ్య

**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ లో పనిచేస్తున్న ఆశ కార్యకర్తలకు పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలని, బి ఆర్ టి యు . వికారాబాద్ జిల్లా అధ్యక్షులు టైగర్ కృష్ణయ్య తెలంగాణ గ్రామీణ ఆరోగ్య ఆశ కార్యకర్తల సంఘం (బి.ఆర్.టి.యు అనుబంధం) జిల్లా అధ్యక్షురాలు మంజుల, కార్యదర్శి అనిత లు డిమాండ్ చేశారు. పెండింగ్ జీతాలను చెల్లించే వరకు విధులు బహిష్కరిస్తున్నామని తెలియజేశారు, బుధవారం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జిల్లాలోని అన్ని పీహెచ్సీలల్లో , అలాగే, ప్రతి జిల్లా డి ఎం హెచ్ ఓ లకు వినతి పత్రాలు ఇవ్వాలనే పిలుపులో భాగంగా, వికారాబాద్ జిల్లా కేంద్రంలోని డిఎం హెచ్ ఓ కార్యాలయ సూపరింటెండెంట్ లు, నర్సింలు, నస్రీన్ సుల్తానా, డిపిహెచ్ఎన్ దీపారాణి లకు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశా కార్యకర్తలకు నెలకు 18000 రూపాయల జీతం చెల్లిస్తామని, ప్రమాద బీమా పథకం వర్తింప జేస్తామని,కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టి, అధికారం వచ్చి రెండు సంవత్సరాలు దాటుతున్న, నేటికీ 18 వేల రూపాయల జీతాన్ని చెల్లించడం లేదని విమర్శించారు. జీతాలు చెల్లించాలని, ప్రభుత్వాన్ని అడిగితే బడ్జెట్ లేదని. నిర్లక్ష్య సమాధానాలు చెప్తున్నారని



విమర్శించారు. జీతాలు లేకుండా ఆశా కార్యకర్తలు వారి, వారి, కుటుంబాలను ఎలా పోషించుకుంటారని, పిల్లల ఫీజులు ఎలా కడతారని ,ఇంటి అద్దెలు ఎలా కడతారని, ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం, కేసీఆర్ నాయకత్వంలో ఆశా లకు జీతాలు పెంచి, వారిని గుర్తించి, సక్రమంగా నెల నేల జీతాలు ఇచ్చే వారని గుర్తు చేశారు. ప్రస్తుతం రేవంత్ రెడ్డి ప్రభుత్వం, కార్మిక వర్గాన్ని, ఉద్యోగుల్ని, ఇచ్చిన మాట తప్పి ఘోరంగా మోసం చేస్తుందని విమర్శించారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కార్మిక వర్గానికి, ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోతే,



కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తగిన బుద్ధి చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు. పి హెచ్ సి లల్లో మెడికల్ ఆఫీసర్లు, నర్సులు, ఆశలపై వేధింపులు ఆపాలని, డిమాండ్ చేశారు. పెండింగ్ జీతాలు చెల్లించే వరకు ఆశా వర్కర్లు విధులు నిర్వహించాకూడదని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మంజుల, కార్యదర్శి అనిత, జ్యోతి, బి.అనిత, అమృత, గంగమ్మ, అనసూయ, సునీత, వెంకటమ్మ, రంజిత, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

# 2027 జనగణన నిర్వహణపై అధికారులకు శిక్షణ



## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**విజేత,జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** రాబోయే 2027 జనగణన (సెన్సెస్ -2027) నిర్వహణకు సంబంధించి అధికారులు సమర్థంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయంలో ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో రెవెన్యూ, పంచాయతీరాజ్, మున్సిపాలిటీ, విద్యాశాఖల అధికారులతో గణన ప్రక్రియపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2027 జనగణన రెండుదశల్లోనిర్వహించబడుతుందని, మొదటిదశలో హౌస్ లిస్టింగ్ మరియు హౌసింగ్ సెన్సస్ ఉంటుందని తెలిపారు. ఈ దశలో సర్వే ఎన్యూమరేటర్లు ఇంటింటికి వెళ్లి గృహాల వివరాలు సేకరిస్తారని



స్పష్టం చేశారు. వాటిలో గృహ పరిస్థితులు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, కుటుంబాల ఆస్తుల సమాచారం నమోదు చేస్తారని అన్నారు. ఈ వివరాలు రెండో దశ జనగణనకు ప్రామాణిక ఆధారంగాఉపయోగపడతాయన్నారు. ఈ దశలో ఫీల్డ్ వర్క్తో పాటు 15 రోజుల స్వీయ నమోదు అవకాశం కూడా ఉంటుందని తెలిపారు. రెండో దశలో జనాభా గణన ఉంటుందని, ఎన్యూమ రేటర్లు ప్రతి ఇంటి నుండి ప్రజల వ్యక్తిగత వివరాలు నమోదు చేస్తారన్నారు. ఇందులో జనాభా గణాంకాలు, సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక వివరాలు, వలసలు, జననాల వివరాలు తదితర సమాచారం సేకరిస్తారని సూచించారు. ఫీల్డ్ వర్క్ అనంతరం 5 రోజుల రివిజన్ రౌండ్ నిర్వహించి వివరాలను ధృవీకరించాలని పేర్కొన్నారు.జిల్లా స్థాయిలో సర్వేను పూర్తిగా డిజిటల్



విధానంలోనిర్వహించనున్నందున అధికారులు ఎలాంటి పొరపాట్లుకు తావులేకుండా లేకుండా సమగ్రంగా వివరాలు నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి ఇంటిని తప్పకుండా సర్వే చేసి ఎఫిషియెన్సీ మరియు అక్యురసీతో పని చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్,అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, సీపీఓ జవహర్, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపిడిఓలు, మాస్టర్ ట్రైనర్లు, హోబాలాల్, సరళ తదితరులు పాల్గొన్నారు.

# కావూరి మృతి పట్ల మాజీ ఎంపీ నామా దిగ్భ్రాంతి

## కావూరి సాంబశివరావు

## రాజకీయాల్లో, వ్యాపార రంగంలో మచ్చలేని నాయకుడు - మాజీ ఎంపీ నామ

**విజేత ఖమ్మం ప్రతినిధి :** బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తన చిన్న మామయ్య అయిన మాజీ కేంద్ర మంత్రి కావూరి సాంబశివరావు మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మరణ వార్త తెలుసుకున్న మాజీ ఎంపీ నామ ఉద్వేగానికి లోనయ్యారు. ఇటీవల నామ కావూరిని పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు. త్వరగా కోలుకుంటారని భావించిన సమయంలో ఇలా జరగడం ఎంతో బాధాకరమని నామ ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మరణం దేశ రాజకీయాలకు, తెలుగు ప్రజలకు తీరని లోటని అన్నారు. రాజకీయాల్లో, వ్యాపార రంగంలో ఎంతో అనుభవం గడించిన వ్యక్తి, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల ప్రజలకు సుపరిచితమైన వ్యక్తి ,రాజకీయాల్లో, వ్యాపారాల్లో మచ్చలేని నాయకుడే కాక కావూరి నామకు బంధుత్వాల్లో పెద్ద దిక్కుగా ఉండేవారని తెలిపారు. రాజకీయ రంగంలో అడుగుపెట్టిన నాటి నుండి కూడా కావూరి ప్రజా సేవకు అంకితభావంతో పనిచేసిన అనుభవజ్ఞుడైన నాయకుడని, ఐదుసార్లు పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికై, ఒకసారి కేంద్ర జౌళీ శాఖ మంత్రిగా పని చేసిన సమయంలో ప్రజా సమస్యలను ధైర్యంగా ప్రస్తావిస్తూ దేశాభివృద్ధికి విశేషంగా కృషి చేశారని కొనియాడారు. తన దగ్గరకు సహాయం కోరి వచ్చిన ఎందరికో తన వంతు సహాయ సహకారాలు అందించారని, అంతే కాకుండా ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ఆయన నిరంతరం పనిచేసిన నాయకుడిగా గుర్తింపు పొందటంతో పాటు దశాబ్దాల పాటు రాజకీయాల్లో కొనసాగుతూ ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్న నాయకుడిగా కావూరి నిలిచారని నామ తెలిపారు. పారిశ్రామిక రంగం, మౌలిక వసతుల అభివృద్ధి విషయంలో కూడా ఆయన చేసిన కృషి చిరస్మరణీయమైందన్నారు. వ్యాపార, రాజకీయాల్లో ఆయన అనుభవం, దూరదృష్టి, పరిపాలనా నైపుణ్యం అనేక మందికి మార్గదర్శకంగా నిలిచిందని వెల్లడించారు. కావూరి సాంబశివరావు మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు, సన్నిహితులకు మరియు అభిమానులకు నామ నాగేశ్వరరావు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. భగవంతుడు ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యం ఇవ్వాలని



ప్రార్థించారు. ఆయన చేసిన సేవలు ఎప్పటికీ ప్రజల హృదయాల్లో నిలిచిపోతాయని నామ ఉద్ఘాటించారు.

# ఏదుల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం



**విజేత :ఏదుల :**వనపర్తి నియోజకవర్గానికి అదనంగా రెండు వ్యవసాయ మార్కెట్ యార్డులు ఐదు సింగిల్ విండోలు మంజూరు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వంపార్టీ పదవులు, నామినేటెడ్ పదవులు, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా ప్రతినిధులుగా ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ పదవి బాధ్యతలో ఉంటారని ఎవరు ఎలాంటి నిరుత్సాహానికి గురి కాకూడదని వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి గారు, జిల్లా అధ్యక్షులు శివసేనరెడ్డి గారు, ప్రణాళికసంఘంఉపాధ్యక్షులు చిన్నారెడ్డి గార్లు పేర్కొన్నారు కాంగ్రెస్ పార్టీ మండల కమిటీల ఏర్పాటుతో భాగంగా బుధవారం రేవల్లి, ఏదుల గోపాల్పేట్ మండలాలలో నిర్వహించిన కమిటీ ఎన్నిక కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు కాంగ్రెస్ పార్టీ అధికారుల్లోకి వచ్చాక వనపర్తి నియోజకవర్గానికి రెండు నూతన వ్యవసాయ మార్కెట్ యార్డులను మంజూరు చేసిందని, అదేవిధంగా 7 సింగిల్ విండో సంఘాలను సైతం మంజూరు చేసిందని వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి గారు పేర్కొన్నారురానున్న రోజుల్లో గ్రామస్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ గారితో పాటు అధిష్టానం ప్రత్యేక దృష్టి సారించిందని ఈ సందర్భంగా నూతన మండల కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు



వారు తెలిపారుకాంగ్రెస్ పార్టీ పదవుల్లో గ్రామ అధ్యక్షుడి పదవికి అధిక ప్రాముఖ్యత ఉంటుందని గ్రామస్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు బూత్ అధ్యక్షులను ఫలితం నూతనంగా నియమిస్తున్నట్లు వారు తెలిపారు కాంగ్రెస్ పార్టీ అండా గా ఉంటూ జెండా మోసిన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ పదవులు తప్పకుండా దక్కుతాయని, కొందరికి పార్టీ పదవులు దక్కితే మరికొందరికి నామినేటెడ్ పదవులు మరికొందరికి సర్పంచ్ ఎంపీటీసీ జడ్పిటిసి ఉపసర్పంచ్ సింగిల్ విండో లాంటి వాటిలలో తప్పకుండా సముచిత స్థానం కల్పించనున్నట్లు వారు చెప్పారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఇందిరమ్మ ఇండ్లు ఉచిత కరెంటు రేషన్ బియ్యం రేషన్ కార్డులు ఆర్టీసీలు ఉచిత ప్రయాణం మహిళల సంఘాల భాగస్వామ్యంతో ఆర్టిసి బస్సులు కొనుగోలు, వడ్డీ లేని రుణాలు లాంటి అనేక పథకాలు చేపట్టిందని కాంగ్రెస్ పార్టీ చేపట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు మనం వెనకబడి పోతున్నామని అందుకు తావివ్వకుండా ప్రతిపక్షాల విమర్శలను ఎప్పటికప్పుడు తిప్పి కొట్టాలని వారు సూచించారు ఏదుల గ్రామంలో రిజర్వాయర్ నిర్మించారు తప్ప రిజర్వాయర్ నుంచి వనపర్తి నియోజకవర్గంలోని సాగుభూములకు చుక్క నీరు రాకపోవడం దురదృష్టకరమని వారన్నారు ఎమ్మెల్యే ఎన్నికల్లో , ఎంపీ ఎన్నికల్లో, సర్పంచ్ ఎన్నికల్లో,



కౌన్సిలర్ల , ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగరవేసిందని రానున్న రోజుల్లో సైతం ప్రతిపక్షాలు చేసే ప్రతి పనిని తిప్పికొడుతూ కాంగ్రెస్ పార్టీని గ్రామ గ్రామాన బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు సైనికుల్లా పనిచేయాలని వారు సూచించారునూతనంగా ఏర్పాటైన ఏదుల మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామన్నారుఈ సందర్భంగా మండల అధ్యక్షుడి నియామకం కోసం ఆశావాకుల నుంచి వారు పేర్లను సేకరించారు త్వరలోనే మండల కమిటీ ని ప్రకటించనున్నట్లు వార్తలు తెలిపారుఈ కార్యక్రమంలో వనపర్తి వైశాల్ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, టీపీసీసీ జర్నల్ సెక్రెటరీ నందిమల్ల యాదయ్య, ఓ బి సి,జిల్లా అధ్యక్షుడు కోట్ల రవి, ఖిల్లా ఘణపురం మండల నాయకులు సాయి చరణ్ రెడ్డి, రేవల్లి మండల అధ్యక్షుడు పర్వతాలు, జిల్లా యూత్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, చీర్ల జనార్ధన్, న్యాయవాది తిరుపతయ్య, మాజీ జెడ్పిటిసి రాజేందర్ రెడ్డి, గోపాల్పేట మండల యూత్ అధ్యక్షులు యాదగిరి. ఏదుల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పందెం సుఖేందర్ రెడ్డి, గోపాల్పేట మండల ఎన్ ఎస్ యు ఐ నాయకులు జానకి రాములు, ఆయా గ్రామాల్లో సర్పంచులు మాజీ ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఈనెల 13న కామేపల్లి మండలంలో జరిగే పొంగులేటి పర్యటనలు జయప్రదం చేయండ

## మేకల మల్లిబాబు యాదవ్



**విజేత ఖమ్మం ప్రతినిధి :** ఈనెల 13 న కామేపల్లి మండలం లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవం మరియు ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం కు తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ,రెవిన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మరియు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య విచ్చేయుచున్న సందర్భంగా పండితాపురం పశువుల సంత నుండి పొంగులేటి శ్రీనన్న వెంట మధ్యాహ్నం 1.00 గంటకు భారీ ర్యాలీ కార్యక్రమం జరుగుతుందని, కావున పొంగులేటి అభిమానులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని జయప్రదం చేయవలసిందిగా, కామేపల్లి మాజీ జెడ్పిటిసి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ముఖ్యంగా ఖమ్మం జిల్లా కు ఎక్కువ ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేసిన నేపథ్యంలో దాదాపు ఇప్పటికే 70% పైగా ఇండ్ల నిర్మాణం పూర్తయిందని, ఎక్కడ ఎలాంటి అవినీతికి తావులేకుండా పారదర్శకంగా బిల్లులు మంజూరు చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి, నిర్వహిస్తున్న మంత్రివర్యులు పొంగులేటి శ్రీనన్నకు, ఇల్లందు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యేకోరం కనకయ్యకు దక్కుతుందని మల్లి బాబు యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో కొమ్మినేపల్లి గ్రామ ఉప సర్పంచ్ మేకల మల్లికార్జునరావు, వార్డు మెంబర్లు ధరావతలాలు నాయక్, ఎస్.కె రబ్బానీ పాషా మండల కాంగ్రెస్ నాయకులు గుగులోతు రవి, దేరంగుల తిరుపయ్య మొగిలి శ్రీను, మేకల లక్ష్మీనారాయణ, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# విజయ్ కుటుంబానికి టెన్త్,ఇంటర్ మిత్రుల ఆర్థిక సహాయం



**విజేత చొప్పదండి :** చొప్పదండి పట్టణం ఇందిరా నగర్ కు చెందిన మిత్రుడు గుండెటి విజయ్ రోడ్డు ప్రమాదం లో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను కలిసి ఆర్థిక సహాయం 45,100రూపాయలు చిన్ననాటి మిత్రులు, మిత్ర బృందం ద్వారా ఆర్థిక సహాయం అందించారు . విజయ్ కుటుంబ సభ్యులను పరామర్శించి విజయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి వారి కుటుంబ సభ్యులకు ప్రడాగా సానుభూతి తెలియజేసి ఆర్థిక భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ముస్కా తిరుపతిరెడ్డి,సంబోజి సునీల్, బట్టు రాజు, తుమ్మ శీను, నల్లి శేఖర్, అనిల్,బత్తుల నర్సింగం, అంజి, శ్రావణ్, మధు, మహేష్, సతీష్, బాలి వేణు, శ్యామ్, మహేష్ మిత్రులు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేల



**విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం చేబర్తి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు స్వయంపాలన దినోత్సవం నిర్వహించారు.విద్యార్థులే ఉపాధ్యాయులైన వేల అందరినీ ఆకట్టుకున్నారు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింలు నేతృత్వంలో స్వయంపాలన దినోత్సవం లో విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.డీఈవో గా రుబెన్ ప్రవీణ్, ఎంఈఓ గా రోహిత్, హెచ్ఎం గా లలిత ఉపాధ్యాయులుగా నాగచరణ్ రామ్ చరణ్ యశ్వంత్ కార్తీక్ మణికంఠ కోటేష్ ప్రణయ్ ప్రభు సాహితీ నిహారిక గాయత్రి,అక్షరేఖ శ్రీవల్లి,రిక్షిత రాజేష్ అభిలాష్, చక్కని ప్రతిభ కనబరిచారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింలు, ఉపాధ్యాయ బృందం ఉమారాణి జ్యోతి,రాణి,శ్రీధర్ కమలాకర్ రెడ్డి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాయచూర్ బంద్ నేపథ్యంలో వాహనాలను యాద్గిర్ వైపు మళ్లింపు

## మక్తల్ సీఐ రామ్ లాల్






జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీస్ ఆదేశాల మేరకు కర్ణాటక రాష్ట్రంలోని రాయచూర్ జిల్లాలో కొనసాగుతున్న బంద్ నేపథ్యంలో తెలంగాణ--కర్ణాటక సరిహద్దు ప్రాంతాల్లో పోలీసుల ద్వారా ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు మక్తల్ సీఐ రామ్ లాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయచూర్ వైపు వెళ్లే వాహనాలను కృష్ణ మండలం గుడెబల్లూరు టై రోడ్ జంక్షన్ వద్ద నిలిపి యాద్గిర్ వైపు మళ్లిస్తూ ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. బంద్ కారణంగా రాయచూర్ వైపు ప్రయాణించే వాహనాలు ఇబ్బందులు పడకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ప్రయాణం చేయాలని సూచించారు. రాయచూర్ వైపు వెళ్లాల్సిన వారు ప్రత్యామ్నాయ మార్గాలు ఉపయోగించుకోవాలని అధికారుల సూచనలు పాటించాలని కోరారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలీసులు అక్కడే బందోబస్తు నిర్వహిస్తూ ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తున్నారని తెలిపారు. శాంతి భద్రతలకు భంగం కలగకుండా పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నారని చెప్పారు. ఈ బందోబస్తులో ఎస్సై లు ఎస్.ఎం. నవీద్, భాగ్యలక్ష్మి రెడ్డి, రేవతి, మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కొల్గుర్ పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం కొల్గుర్ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు లతామంగేశ్వరి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని మంచి క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. చదువుకు పేదరికం అడ్డంకి కాదని, కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరాలని తెలిపారు. విద్యార్థులు నిహారిక,ప్రధానోపాధ్యాయురాలిగా,ప్రవళిక మండల విద్యాధికారిగా, ఈశ్వర్, శ్రీజ, కనకలక్ష్మి, సాహితి, అనూష, శ్రావణి, లక్ష్మి, చందు, హర్షవర్ధన్ తదితరులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రణితారాణి,హరిప్రసాద్, శ్రీనివాస్,శివలింగం,విద్యాసాగర్, జ్యోత్స్న,బాపురెడ్డి, స్రవంతి పాల్గొన్నారు.

# డ్రంకన్ డ్రైవ్లో పట్టుబడ ఒకరికి జైలు శిక్ష

## 21 మందికి భారీ జరిమానా




**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** మద్యం తాగి వాహనాలు నడిపినటువంటి 22 మందిని పట్టుకున్నట్టు ట్రాఫిక్ ఇన్స్ పెక్టర్ పి. ప్రసాద్ తెలిపారు. ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ ఆదేశానుసారం వారికి బుధవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ హైమద్ మొయినుద్దీన్ ఎదుట హాజరుపరచగా 21 మందికి ఒకరికి 10 వేల చొప్పున 21 వేల జరిమానా విదించగా, ఉత్తం పరశురాం అనే వ్యక్తికి వారం రోజుల జైలు శిక్ష విధించినట్టు పేర్కొన్నారు. వాహనాదారులు మద్యం సేవించి వాహనాలు నడపకూడదని ట్రాఫిక్ సిఐ హెచ్చరించారు.

# నిజామాబాద్ అర్బన్ అభివృద్ధిపై కలెక్టర్ తో ఎమ్మెల్యే ధన్ పాల్ సమీక్ష



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం అభివృద్ధిపై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో బుధవారం నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్యనారాయణ ప్రత్యేకంగా సమీక్షించారు. అనంతరం ధన్ పాల్ మాట్లాడుతూ నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే నిర్మించి అర్హులైన నిరుపేదలకు అందించే విధంగా ప్రణాళికలు చేపట్టాలన్నారు. అదే విధంగా ప్రభుత్వం నుండి రావలసిన యూజీడి పనుల నిధుల విషయంలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కి సూచించారు. బోధన్ బస్టాండ్ సమీపంలో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ మరమ్మతులను పూర్తిచేసి అర్హులైన వారికి కేటాయించాలన్నారు. గత 12 రోజుల క్రితం 12 శాఖల ముఖ్య అధికారులతో జిల్లా కలెక్టర్ నేతృత్వంలో తాను రివ్యూ చేపట్టడం జరిగిందని ఆ రివ్యూ కు సంబంధించిన పురోగతిని తెలుసుకునేందుకు తిరిగి ఈ రోజు జిల్లా కలెక్టర్ తో పూర్తి వివరాలు తెలుసుకోవడం జరిగిందన్నారు. ఏది ఏమైనా నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం అభివృద్దె తన లక్ష్యమని స్పష్టం చేశారు.



# ఆపద మిత్ర వాలంటీర్లకు శిక్షణ

## సర్టిఫికెట్ లు, ఐ.డీ కార్డులు పంపిణీ




**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆపద మిత్ర వాలంటీర్లకు బుధవారం న్యాక్ భవనంలో ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 10.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు కొనసాగిన ఈ శిక్షణ కార్యక్రమంలో ఆపద మిత్ర వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఫైర్, ఇరిగేషన్, ఫిషరీస్, వైద్యారోగ్య శాఖల అధికారులు హాజరు అయి ప్రకృతి విపత్తుల సమయం లో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వాలంటీర్లకు శిక్షణ ఇచ్చారు. శిక్షణలో పాల్గొన్న వాలంటీర్లకు అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ చేతుల మీదుగా సర్టిఫికెట్స్, ఐ.డీ కార్డులు, హ్యాండ్ బుక్ లు అందజేసారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ విపత్తుల విభాగం పర్యవేక్షకుడు శ్రీనివాస్ రావు, అగ్నిమాపక శాఖ అధికారి పరమేశ్వర్, ఫిషరీస్ ఏ.డీ ఆంజనేయస్వామి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ప్రజాప్రతి నిధులకు నేడు శిక్షణా కార్యక్రమం



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నూతనంగా ఎన్నికైన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఉదయం 10 గంటలకు అమృత గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఆయా గ్రామాల సర్పంచులకు, భూమారెడ్డి కన్వెన్షన్ హాల్ లో నగర పాలక సంస్థ మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లకు, బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపల్ చైర్ పర్సన్ లకు, వైస్ చైర్మన్లకు, కౌన్సిలర్లకు శిక్షణ కార్యక్రమం ప్రారంభం అవుతుందని అన్నారు.

# కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంను తనిఖీ చేసిన కలెక్టర్

## స్పెషల్ ఆఫీసర్ సహా ఇరువురికి షోకాజ్ నోటీసులు



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నవీపేట మండలం మోకన్ పల్లిలో కొనసాగుతున్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదులను పరిశీలించారు. సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్ లను తనిఖీ చేశారు. నిర్వహణపరమైన లోపాలను గమనించిన కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇంచార్జి స్పెషల్ ఆఫీసర్ కవితతో పాటు బోధనా విధులలో కొనసాగుతున్న రాజశ్రీకి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. బాలికల విద్యాలయాల నిర్వహణలో నిర్లక్ష్యాన్ని ఉపేక్షించబోమని, విద్యార్థినుల భద్రతకు, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని నిర్వాహకులను ఆదేశించారు. పాఠశాల పరిసరాలు నిశితంగా పరిశీలించిన కలెక్టర్ ఎట్టి పరిస్థితుల్లోనూ బయటి వ్యక్తులు ఏ ఒక్కరిని కూడా లోనికి అనుమతించకూడదని అన్నారు. అనంతరం 10వ తరగతి క్లాస్ రూంను కలెక్టర్ సందర్శించి, విద్యార్థినులకు పాఠాలు బోధించి, పలు ప్రశ్నలు వేస్తూ వారి బోధనా సామర్థ్యాన్ని పరిశీలించారు. చక్కగా చదువుకుని ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని సూచించారు. ఏవైనా ఇబ్బందులు ఎదురైతే ధైర్యంగా అధికారులకు ఫిర్యాదు చేయాలని, అనారోగ్య సమస్యలు తలెత్తితే నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. విద్యార్థినుల కోసం పాఠశాలలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్ ను కలెక్టర్ పరిశీలించారు. వ్యక్తిగత పరిశుభ్రత,ఆరోగ్య పరిరక్షణ గురించి బాలికలకు వైద్యులు చక్కగా అవగాహన కల్పించడం పట్ల వారిని కలెక్టర్ అభినందించారు. కాగా కేజీబీవీ పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు.

# జన గణన విధులను పక్కాగా నిర్వహించాలి

## శిక్షణ తరగతుల్లో కలెక్టర్ ఇలా త్రిపాఠి ఉద్బోధ





**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** జన గణన విధులను పక్కాగా నిర్వహించాలని, అప్పుడే ఆయా వర్గాల ప్రజలకు భవిష్యత్తులో కల్పించాల్సిన మౌలిక సదుపాయాలు, అమలు చేయాల్సిన సంక్షేమ పథకాలపై ప్రభుత్వం ఒక అవగాహనకు వచ్చి కార్యాచరణను అమలు చేసేందుకు ఆస్కారం ఉంటుందని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. సెన్సెస్ -- 2027 ను పురస్కరించుకుని జనాభా లెక్కల సేకరణ ప్రక్రియలో భాగస్వాములు అయ్యే తహసిల్దార్లకు, సంబంధిత శాఖల అధికారులకు బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు. ఈ నెల 13వరకు మూడు రోజుల పాటు ఈ శిక్షణ కొనసాగనుండగా, హైదరాబాద్ నుండి వచ్చిన మాస్టర్ ట్రైనర్ అవగాహన కల్పిస్తున్నారు. జనాభా గణన కోసం ఎలా సన్నద్ధం కావాలి, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం తదితర అంశాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ మాట్లాడుతూ, 2011 లో చివరిసారి జనాభా గణన జరిగిందని గుర్తు చేశారు. వాస్తవానికి 2021 లో ఈ ప్రక్రియను చేపట్టాల్సి ఉండగా, కరోనా తీవ్రత వల్ల నిర్వహించలేదని అన్నారు. ప్రస్తుతం సాంకేతికతను వినియోగిస్తూ, డిజిటల్ విధానంలో జనాభా లెక్కల సేకరణ జరిపేందుకు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. తొలి దశలో నివాస గృహాలతో పాటు అన్ని రకాల కట్టడాలు, కుటుంబ వివరాలను సేకరించడం జరుగుతుందని, రెండవ విడతలో వ్యక్తిగత వివరాలు సేకరించాల్సి ఉంటుందన్నారు. దేశంలోనే తొలిసారి పూర్తిగా డిజిటల్ విధానం ద్వారా జన గణన జరపాల్సి ఉంటుందన్నారు. ఇప్పటికే గతేడాది నల్గొండ జిల్లా తిప్పర్తి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలాల్లో ప్రయోగాత్మకంగా కుటుంబ, ఇళ్ళ వివరాల సేకరణ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించారని కలెక్టర్ గుర్తు చేశారు. జన గణనలో ప్రతి ఒక్కరు భాగస్వాములై వాస్తవ వివరాలు వెల్లడించాలని సూచించారు. ఏ ఒక్కరి వివరాలు సైతం ఎక్కడ కూడా బయటికి వెల్లడి కావని, నేరుగా సర్వర్ లో నిక్షిప్తం అయ్యేలా సాంకేతికతను వినియోగిస్తున్నారని అన్నారు. ఈసారి సెల్ఫ్ డిక్లరేషన్ ఎంతో ముఖ్యమని, అధికారులు, ఎన్యుమరేటర్లు సమన్వయంతో పని చేయాలని సూచించారు. చార్జ్ ఆఫీసర్లు ప్రతిరోజూ జన గణన ప్రక్రియను సమీక్షించాలని, తాము కూడా రోజువారీగా పర్యవేక్షణ జరుపుతామని అన్నారు. అందుబాటులో ఉన్న సిబ్బందితో నిర్దేశిత గడువు లోపు జనాభా లెక్కల సేకరణ ప్రక్రియను మెరుగైన రీతిలో పూర్తి చేసేలా సన్నద్ధం చేయాలన్నారు. ప్రణాళికల రూపకల్పన, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల రూపకల్పనకు దోహదపడే జన గణన ప్రక్రియను నిబద్ధత, అంకితభావంతో నిర్వహించాలని కలెక్టర్ హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బోధన్, ఆర్మూర్ సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ ఆడిటోరియం ఆధునీకరణకు చర్యకు చేపట్టాలి

## కలెక్టర్ ఇలా త్రిపాఠి





**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ నగర నడిబొడ్డున గల రాజీవ్ గాంధీ ఆడిటోరియంను ఆధునీకరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం ఆమె రాజీవ్ గాంధీ ఆడిటోరియం, న్యూ అంబేద్కర్ భవన్ లను సందర్శించారు. ఆడిటోరియం హాల్, పరిసరాలను నిశితంగా పరిశీలించారు. సంస్కృతిక కార్యక్రమాలు, సదస్సులు, సమావేశాలు నిర్వహించేందుకు ఆడిటోరియం అనువైనదిగా ఉన్నందున, దీనిని పూర్తి స్థాయిలో మరమ్మతులు చేయించి ఆధునీకరించాలని కలెక్టర్ సూచించారు. ఎయిర్ కండిషన్ సదుపాయం సైతం అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఆధునీకరణ పనులకు అయ్యే అంచనా వ్యయం, అందుబాటులో ఉన్న నిధులు తదితర సమగ్ర వివరాలతో ప్రతిపాదనలు పంపాలని నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ ను ఆదేశించారు. ఆడిటోరియంను ఆనుకుని పక్కనే ఉన్న న్యూ అంబేద్కర్ భవన్ ను కూడా మరమ్మతులు చేయించి, సరైన విధంగా నిర్వహణ జరిగేలా పర్యవేక్షణ చేయాలన్నారు.

**శిక్షణ కార్యక్రమం కోసం వేదికల పరిశీలన**

కాగా, ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు ఈ నెల 12న ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్న నేపథ్యంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి పలు వేదికలను పరిశీలించారు. న్యూ అంబేద్కర్ భవన్, రాజీవ్ గాంధీ ఆడిటోరియంతో పాటు అమృతా గార్డెన్ లను సందర్శించి అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. నూతనంగా ఎన్నికైన మున్సిపల్ కార్పోరేషన్ మేయర్లు, చైర్ పర్సన్ లు, కౌన్సిలర్లు, గ్రామ పంచాయతీల సర్పంచ్ లకు ఉదయం నుండి సాయంత్రం వరకు శిక్షణ కార్యక్రమం కొనసాగనున్న దృష్ట్యా అనువైన వేదికలను ఎంపిక చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీ.పీ.ఓ శ్రీనివాస్ రావు తదితరులు ఉన్నారు.

# వెలుగుమట్ల పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క







## వెలుగుమట్లలో మోడల్ కాలనీ నిర్మిస్తాం

## డిసెంబర్ 9న సీఎం రేవంత్ రెడ్డి చేతులమీదుగా ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం

## రాష్ట్రంలో ప్రతి పేదవానికి ఇల్లు మా ప్రభుత్వ లక్ష్యం

## రాష్ట్రంలో నాలుగున్నర లక్షల ఇళ్ల నిర్మాణానికి ఒకేసారి 22,500 కోట్లు కేటాయించి దేశ చరిత్రలో రికార్డు సృష్టించాం

**విజేత ఖమ్మం ప్రతినిధి :** ఖమ్మం జిల్లా కేంద్రంలోని వెలుగుమట్లలో పేదల కోసం మోడల్ కాలనీ నిర్మిస్తాం, దేశంలోని ఇతర రాష్ట్రాల వారు వచ్చి చూసే విధంగా మోడల్ కాలనీ నిర్మాణం జరుగుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. వెలుగుమట్లలో పేదలకు పంచగా మిగిలిన 16 ఎకరాల భూమిని తెలంగాణ పబ్లిక్ స్కూల్, ఇతర ప్రభుత్వ విద్యా సంస్థల నిర్మాణానికి ఉపయోగిస్తాం అన్నారు. భూదాన్ భూముల్లో పేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వడమే కాదు కరెంటు, నీళ్లు, రోడ్లు, ఆసుపత్రి, కమ్యూనిటీ హాల్, షాపింగ్ కాంప్లెక్స్ అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. రేపటి నుంచే (గురువారం) ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించండి డిసెంబర్ 9 కల్లా మోడల్ కాలనీలో ఇళ్ల నిర్మాణం పూర్తి కావాలి అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశిస్తున్నాను, ముగ్గురు మంత్రులము కలిసి సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానిస్తాం డిసెంబర్ 9 కల్లా నిర్మాణం పూర్తి చేయాలి పాలు పొంగించాలి, సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా గృహప్రవేశాలు జరగాలని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు. ఇది పేదల పక్షాన మాకు ఉన్న నిబద్ధత అన్నారు. ఇల్లు కట్టిస్తామని పది సంవత్సరాలపాటు పరిపాలించిన వారు చెప్పిన మాటలు నమ్మి చూసి చూసి పేదల కళ్ళు కాషాయని, వారు ఒక్క ఇల్లు కూడా పంపిణీ చేయలేదని తెలిపారు. అలాంటి వారికి మా ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు లేదన్నారు. ఈ రాష్ట్రంలో జీవించే ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించాలి అనేది సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని క్యాబినెట్ ఆలోచన అన్నారు. ఆ ఆలోచనలో భాగంగానే రాష్ట్రంలో పేదవారి కోసం నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇల్లు నిర్మించేందుకు 22,500 కోట్లు ఒకేసారి మంజూరు చేసి చేసే చరిత్రలోనే రికార్డు సృష్టించిన ప్రభుత్వం తమది అనే డిప్యూటీ సీఎం తెలిపారు. ఇలాంటి ప్రభుత్వంపై కావాలని పేదలకు మేలు జరగవద్దని కొద్దిమంది బురద జల్లుతున్నారు అని డిప్యూటీ సీఎం ఆరోపించారు. గత కొన్ని సంవత్సరాలుగా మాఫియా వెలుగుమట్లలో పేదల నుంచి డబ్బులు వసూలు చేసింది వారికి కనీస సౌకర్యాలు లేకుండా సమాంతర వ్యవస్థను ఏర్పాటు చేసింది, పేదలు ఆత్మగౌరవంతో బతికేలా చేయాలని వెలుగుమట్లలో అవసరమైన చర్యలను ప్రభుత్వం చేపట్టింది అన్నారు. పేదలు చట్టబద్ధంగా న్యాయబద్ధంగా ఆత్మ గౌరవంగా బతికేందుకు ఎన్ని కోట్లయినా ఖర్చు చేసేందుకు ప్రజా ప్రభుత్వం వెనుకాడదని తెలిపారు. వెలుగుమట్లలో అర్హత కలిగిన 412 మందిని గుర్తించి తన తమ భేదం లేకుండా జిల్లా పట్టాలు పంపిణీ చేసి ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. వివిధ జిల్లాల్లో ఉన్న 101 మంది పేదలకు వారి గ్రామాల్లో ఉన్న స్థలాల్లో ఇందిరమ్మ నిర్మాణానికి అనుమతి పత్రాలు మంజూరు చేసినట్టు తెలిపారు. పేదలనిసహాయతను అడ్డుపెట్టుకొని బతికే మాఫియా శక్తులను దరిదాపుల్లోకి రానివ్వద్దని పేదలకు, అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు.

# సొసైటీ సోల్జర్స్ యూత్ ఆధ్వర్యంలో విజయ స్ఫూర్తి కార్యక్రమం





**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** సొసైటీ సోల్జర్స్ యూత్ ఆధ్వర్యంలో అర్సపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విజయ స్ఫూర్తి కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా న్యాయవాద పరిషత్ జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ గౌడ్ హాజరై మాట్లాడుతూ విద్యార్థులు సరైన ఉన్నత లక్ష్యంతో ముందుకు వెళ్లాలని ప్రణాళిక బద్ధంగా చదువుకొని కొనసాగించాలని దేశభక్తి సామాజిక స్పృహతో ముందుకు వెళ్లాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సొసైటీ సోల్జర్స్ యూత్ అధ్యక్షుడు మేదర్ శేఖర్ మాట్లాడుతూ పరీక్షల సమయంలో విద్యార్థులు కంగారు పడకుండా తమ లక్ష్యం వైపు ముందుకు సాగాలని తమ లక్ష్యంలో ఏవైనా అడ్డంకులు వస్తే స్వామి వివేకానంద,ఏపీజే అబ్దుల్ కలాం వంటి మహనీయులను స్ఫూర్తిదాయకంగా తీసుకొని ముందుకు సాగుతూ లక్ష్యాలను ఛేదించాలని వారి యొక్క ఆదర్శాలను మన జీవితంలో ఇమ్మడింపజేసుకొని మన జీవితాలను మెరుగుపరచుకొని వాటితో పాటు సమాజ సేవా కార్యక్రమంలో కూడా ముందుండాలని వారు తెలిపారు. ఈ సందర్భంగా భాగంగా పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల కీట్లను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జ్ హెడ్మాస్టర్ బెల్లల్ శ్రీనివాస్ , ఇతర ఉపాధ్యాయులు యూత్ సభ్యులు కుచ్చుల సంజు, దండు చందు,గుడుమల నీతిన్ తదితరులు పాల్గొన్నారు.

# మోదుగు చిన్న పుల్లయ్య ట్రస్ట్ సేవలు అమోఘం








**విజేత ఖమ్మం ప్రతినిధి :** నేలకొండపల్లి మండలం చెరువు మాదారం జడ్పీహెచ్ఎస్ పాఠశాల నందు పదవ తరగతి చదువుతున్న తున్న విద్యార్థిని విద్యార్థులకు 29 మంది పిల్లలకు ఫైనల్ ఎగ్జామ్స్ కావలసిన కిట్లు మోదుగు చిన్నపుల్లయ్య ట్రస్ట్ ద్వారా ఉచితంగా ప్యాడ్స్ పెన్సిల్స్ పెన్స్ మొదలగు వాటిని పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నేలకొండపల్లి ఎస్ టి ఓ మరియు టీజీవో జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి మాట్లాడుతూ నేను కూడా ప్రైమరీ స్కూల్ ప్రాథమిక పాఠశాల లాలాపురం, నందు, ఆరు నుండి పదవ తరగతి వరకు జడ్పీహెచ్ఎస్ పల్లిపాడునందు ,ఇంటర్మీడియట్ ప్రభుత్వ జూనియర్ కళాశాల వైరా నందు,డిగ్రీ ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ కాలేజ్ నందు,ఎంఏ ఉస్మానియా యూనివర్సిటీ నుండి బీఈడీ మహబూబ్ నగర్ గవర్నమెంట్ కాలేజీ నుంచి ఎం. ఫీల్ ఉస్మానియా యూనివర్సిటీ నుండి చదవడం జరిగింది. తర్వాత కాంపిటేటివ్ ఎగ్జామ్స్ లో గ్రూప్ 2 ద్వారా సీనియర్ అకౌంటుగా డిటిఓ ఖమ్మం నందు 2007లో జాయిన్ అవ్వడం జరిగింది. ఈ రోజున సబ్ ట్రెజరీ ఆఫీసర్ గా డి టి ఓ ఖమ్మం నందు పని చేస్తున్నాను .ఇన్చార్జి ఎస్ టి ఓ గా నేలకొండపల్లి నందు పనిచేస్తున్నాను. ఇదంతా కూడా మా తల్లిదండ్రులు మోదుగు మరియమ్మ మోదుగు చిన్నపుల్లయ్య (లేటు) యొక్క కష్టార్జితం వారికి అక్షర జ్ఞానం లేకపోయినా వారి పిల్లలను చదివించాలని ఒక ఆలోచన రావటం ఆ ఆలోచనలో భాగంగా నేను ఉన్నత స్థాయికి వెళ్లి ఉన్నత ఉద్యోగం చేయడం వారికి చదువు లేకపోయినప్పటికీ నన్ను ఉన్నత స్థాయికి తీసుకురావాలని వారు ఎంతో కృషి చేశారు. మా నాన్నగారు ఉమ్మడి కుటుంబంలో జీతం చేసి కుటుంబాన్ని పోషించడానికి మూలస్థానం అయ్యాడు. నేను పుట్టిన తర్వాత జీతం మానేసి వ్యవసాయ కూలీగా మారి వ్యవసాయం ఆధారంతో మా కుటుంబ సభ్యులందరినీ చదివించడం జరిగింది. అలాగే మీరు కూడా ఉన్నత చదువులు చదివి మీ తల్లిదండ్రుల యొక్క ఆశలను ఆశయాలను మీ లక్ష్యం వైపు వెళ్లాలని ఇప్పుడు ప్రభుత్వం సకల సౌకర్యాలు కల్పిస్తుంది వాటన్నిటిని సద్వినియోగం చేసుకుని మీరు ఉన్నతమైన స్థానంలో సివిల్ సర్వీస్ లలో విజయం సాధించి. ఈ దేశానికి మంచి సర్వీసులు అందించాలని మీ తల్లిదండ్రుల యొక్క ఆశయాలను అనుగుణంగా ప్రయాణం చేయాలని వారికి తెలియజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో హెచ్ఎం మరియు స్కూల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మహా సహచర ఉద్యోగ సిబ్బంది వై శ్రీనివాస్ రెడ్డి మరియు కే శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో భాగస్వాములు అవ్వడం జరిగింది.

# 10వతరగతి పరీక్షల్లో విద్యార్థులు100%ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టిపెట్టాలి







జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**విజేత, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి పరీక్షల్లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.బుధవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్తో పాటు ఇతర రికార్డులను పరిశీలించారు.10వ తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడిన కలెక్టర్, రాబోయే పరీక్షలకు ఒక ప్రణాళిక ప్రకారం క్రమబద్ధంగా చదివి సిద్ధం కావాలని సూచించారు. క్రమశిక్షణతో చదివితే తప్పకుండా మంచి ఫలితాలు సాధించవచ్చని, ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని ఆయన ప్రోత్సహించారు.పాఠశాలలో విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా ఉపాధ్యాయులు మరింత శ్రద్ధ తీసుకోవాలని, విద్యార్థులకు పూర్తి స్థాయిలో పరీక్షలు అంటే భయం లేకుండా అవగాహన కల్పించాలని సూచించారు. మీరు చదివిన అంశాల మీదనే పరీక్ష ఉంటుందని భయపడితే తడబాటుకు గురవుతారని ఎలాంటి భయం లేకుండా నిర్భయంగా పరీక్షలు వ్రాయాలని సూచించిఈ సందర్భంగా విద్యార్థులకు బెస్ట్ విషెస్ తెలిపారు.అనంతరంమధ్యాహ్న భోజనశాలను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

# పాడిచన్ పల్లి పాఠశాలలో ఘనంగా పదవతరగతి వీడ్కోలు సమావేశం

పాఠశాల దశ ఎంతో కీలకం

విద్య-క్రమశిక్షణ భవిష్యత్ ను నిర్దేశిస్తాయి

ఎంఈఓ ప్రతాప్ రెడ్డి



**విజేత,పాపన్నపేట :** పాఠశాలలో అయిదేళ్ల ప్రయాణం..వెలకట్టలేని స్నేహాలు కన్నతండ్రిలా విద్యాబుద్ధులు నేర్పిన గురువులు.. ఇవన్నీ ఒక ఎత్తైతే, ఇప్పుడు ఆ పాఠశాల దాటి వెళు_్తన్నామన్న బాధ మరో ఎత్తు. పాపన్నపేట మండలం పొడిచన్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం జరిగిన 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం అత్యంత భావోద్వేగాల మధ్య జరిగింది.?9వ తరగతి విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు ఏర్పాటు చేసిన ఈ వీడ్కోలు సమావేశం కేవలం వేడుకగానే కాకుండా ఆత్మీయ కలయికగా మారింది. పాఠశాల ప్రాంగణంలో గడిపిన ప్రతి క్షణం విద్యార్థుల కళ్లముందు కదలాడాయి. తమను తీర్చిదిద్దిన ఉపాధ్యాయుల కు నమస్కరిస్తూ విద్యార్థులు కృతజ్ఞతలు తెలుపుతున్నప్పుడు పలువురి కళ్లు చెమర్చాయి. ఉపాధ్యాయులు నేర్పిన పాఠాలు తమ జీవితాలకు వెలుగునిస్తాయంటూ విద్యార్థులు ఉద్వేగంగా ప్రసంగించారు.తరగతి గదిలో చేసిన సందడి, ఆటస్థలంలో కొట్టిన కేరింతలు, మధ్యాహ్నం పూట భోజనాలు పంచుకున్న రోజులను గుర్తు చేసుకుంటూ ఒకరినొకరు కౌగిలించుకుని వీడ్కోలు చెప్పుకున్నారు. రేపు పాఠశాల గంట మోగితే తాము ఇక్కడ ఉండమన్న ఆలోచన వారిని కలిచివేసింది. అయితే తమ సీనియర్ల భవిష్యత్ అంతా బంగారుమయంగా ఉండాలని 9వ తరగతి విద్యార్థులు ఆకాంక్షించి వారిని సాగనంపారు. వీడ్కోలు అంటే విడిపోవడం కాదు.. కొత్త శిఖరాలను అధిరోహించేందుకు చేసే మరో ప్రయాణం అని ఉపాధ్యాయులు విద్యార్థులను ఆశీర్వదించారు.

**ఈ సందర్భంగా పాపన్నపేట**

ఎంఈఓ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల జీవితంలో పాఠశాల దశ ఎంతో కీలకమని, ఇక్కడ పొందిన విద్య, క్రమశిక్షణ, నైతిక విలువలు వారి భవిష్యత్ను దిశానిర్దేశం చేస్తాయన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులతో తమ అనుభవాలను పంచుకుంటూ పదవ తరగతి పరీక్షల విషయం లో విద్యార్థుల కు విలువైన సూచనలు అందించారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక,నృత్య ప్రదర్శనలు అలరిస్తూ ఉత్సాహాన్ని నింపాయి. ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు మాధవరెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్ గౌడ్, కె. కిషన్, పి. భద్రయ్య, జి. భవానీప్రసాద్, డి. గన్ను, సుబ్బారావు, కొడపాక శివశంకర్, శివలింగం గౌడ్, చంద్రకాంత్, డాక్టర్ బి. దేవయ్య, శశికళ, పి డి మహిపాల్ , పాషా తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధార్థ కళాశాలలో కల్చరల్ అండ్ స్పోర్ట్స్ మీట్







**విజేత, ఇబ్రహీంపట్నం :-** సిద్ధార్థ ఇనిస్టూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో "ఇన్ఫీ నైట్ వైబ్స్" ఏ నేషనల్ లెవెల్ కల్చరల్ అండ్ స్పోర్ట్స్ మీట్ 2026 అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలకు సంబంధించిన విద్యార్థినీ విద్యార్థులు తమ కళల ప్రతిభను చాటుకున్నారు. నృత్య, సంగీత, వాయిద్య, ఫోటోగ్రఫీ, ముగ్గుల పోటీ, మెహందీ, ఫ్యాషన్ షో ప్రదర్శనలు చేశారు. అద్భుత ప్రదర్శన కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు ప్రథమ ద్వితీయ బహుమతులను యాజమాన్యం అందజేశారు. అలాగే గత 15 రోజులుగా జరుగుతున్న ఆటల పోటీలలో పాల్గొన్న వివిధ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు కూడా బహుమతులు అందజేశారు. వీరిలో క్రికెట్ ప్రథమ బహుమతి స్ఫూర్తి ఇంజనీరింగ్ కాలేజ్, ద్వితీయ బహుమతి గురునానక్ ఇంజనీరింగ్ కాలేజ్, కబడ్డీలో ప్రథమ బహుమతి విఎన్ఆర్ ఇంజనీరింగ్ కాలేజ్ ద్వితీయ బహుమతి సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజ్, వాలీబాల్ లో ప్రథమ బహుమతి గురునానక్ ఇంజనీరింగ్ కాలేజ్ ద్వితీయ బహుమతి భారత్ ఇంజనీరింగ్ కాలేజ్ విద్యార్థులకు లభించాయి. కోకో, త్రోబాల్ , కబడ్డీ, వాలీబాల్, చెస్, క్యారమ్స్ లలో ప్రథమ ద్వితీయ బహుమతులు కూడా అందజేశారు. విజేతలను ప్రిన్సిపాల్ ప్రత్యేకంగా అభినందించారు. కన్వీనర్స్ పాల్గొన్న అందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ డాక్టర్ డి ప్రదీప్ కుమార్, ప్రిన్సిపాల్ పి.శేఖర్ బాబు, డైరెక్టర్ జి.భగత్, వైస్ ప్రిన్సిపాల్ సుబ్బారావు, కన్వీనర్స్ సతీష్ గౌడ్, సాయిరాం, సాక్షి శుక్ల, ఉదయ్ భాస్కర్, హెచ్వోడీలు, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని మంత్రులను నిలదీత

జర్నలిస్టుల ఇండ్ల సమస్యను వెంటనే పరిష్కరించండి

టీయూడబ్ల్యూజే టి జే ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట

ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి డిమాండ్.



**విజేత ఖమ్మం ప్రతినిధి :** దశాబ్ద తరబడి అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను సత్వరమే పరిష్కరించాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లను తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ టీజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లతో కూడిన జర్నలిస్టుల బృందం నిలదీశారు.ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లో బుధవారం జరిగిన అధికారిక కార్యక్రమంలో ముగ్గురు మంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టి యు డబ్ల్యూ జె టీజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు జర్నలిస్టుల సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకువెళ్లారు. దశాబ్దాలు తరబడి జర్నలిస్టులు ఇండ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్నారని, అనేక దఫాలుగా వినతిపత్రాలు విజ్ఞప్తులు, చేస్తున్న తీవ్ర కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండే జర్నలిస్టుల పట్ల తీవ్ర నిర్లక్ష్యం వైఖరి సరైంది కాదని, ఇప్పటికైనా జర్నలిస్టులకు తక్షణమే ఇళ్లస్థలాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రులు స్పందిస్తూ జర్నలిస్టుల సమస్యలపై సత్వరమే సమాలోచనచేసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఇళ్ల స్థలాలు అంశంలో కూర్చొని చర్చించి సమస్యను పరిష్కరించుకుందామని మంత్రులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టియు డబ్ల్యూ జే టి.జె.ఎఫ్ జిల్లా కార్యదర్శి చిర్రా రవి, జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు,ఎలక్ట్రాన్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్ , జిల్లా ఉపాధ్యక్షులు మందులు ఉపేందర్,ఎలక్ట్రాన్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, సాయి , ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, ఉపాధ్యక్షులు పానకాలరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకట్ రెడ్డి,వీడియో గ్రాఫర్స్ జిల్లా అధ్యక్షులు నాగరాజు, సుధాకర్, ఐజేయు నాయకులు గుండ్ల రాంబాబు, టీజేఎఫ్ నాయకులు మోహన్, తోట గణేష్,పాల్గొన్నారు.

# పదేండ్ల బాలికపై అత్యాచారయత్నం

బాలికపై అత్యాచారయత్నానికి పాల్పడిన యువకుడిపై పోలీసులు కేసు నమోదు..



**విజేత,శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని సికింద్రాపూర్ గ్రామంలో అదే గ్రామానికి చెందిన చేగురి అంజనేయులు పది సంవత్సరాల బాలికపై అత్యాచారానికి ప్రయత్నించడంతో ఆ విషయం ని గ్రామస్తులు తెలుసుకోవడంతో ఆ యువకుడిని చితకబాది పోలీసులకు అప్పగించారు. పోలీసులు విచారించి యువకుడిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# భద్రాచల రామునికి గోటి తలంబ్రాలు అందించి

భక్తిని చాటుకున్న గజ్వేల్ సిఐ రవికుమార్

రామకోటి రామరాజు కృషి, పట్టుదల అమోఘం

రామయ్య కల్యాణ తలంబ్రాల్లో పాల్గొనడం అదృష్టం



**విజేత గజ్వేల్ :** భద్రాచల రామయ్య కల్యానానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కోటి తలంబ్రాల దీక్షలో పాల్గొని రామయ్య కల్యానానికి వడ్లు ఒలిచి అందిస్తున్నారు. అందులో భాగంగా బుధవారం నాడు గజ్వేల్ సిఐ రవికుమార్ కోటి తలంబ్రాల దీక్ష కార్యక్రమంలో పాల్గొని రామనామ స్మరణ చేస్తూ గోటి వడ్లు ఒలిచి రామయ్య కళ్యానానికి అందించాలని శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజుకు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ నాడు శ్రీరామునికి సేవలు హనుమంతుల వారు ఎలా చేశారో నేడు అదే మన రామకోటి రామరాజు ఆణువణువున రామభక్తిని నింపుకొని రామయ్య సేవలు చేయడం అభినందనీయం అన్నారు. అందరితో గోటి తలంబ్రాలు ఒలిపించి భద్రాచల రామయ్య కల్యానానికి అందించడం మన అదృష్టం అన్నారు. మమ్మల్ని కూడా అందులో బాగా స్వాములను చేయడం సంతోషదాయం అన్నారు. తొలిసారిగా గోటితో వడ్లు ఒలిచే భాగ్యం కలిగిందన్నారు.హిందూ సనాతన ధర్మ రక్షణకు అందరు కృషి చేయాలన్నారు.అనంతరం పోలీస్ డిపార్ట్మెంట్ వారికి గోటి తలంబ్రాల ప్యాకెట్లు అందజేశారు.

# గణపురంలో యువ మండల్ వికాస్ అభ్యాన్ కార్యక్రమం




**విజేత,గణపురం :** గణపురం మండలం కేంద్ర ప్రభుత్వం మేరా యువభారత్ వరంగల్ కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్,సూపర్డెంట్ బానోత్ దేవిలాల్ వారి ఆదేశాల మేరకు గణపురం, రేగొండ,చిట్యాల మండలాలకు సంబంధించిన యువ మండల్ వికాస్ అభ్యాన్ అనే కార్యక్రమాన్ని మేరా యువ భారత్ ఆధ్వర్యంలో యువతరం యూత్ అసోసియేషన్ ద్వారా మూడు మండలాలకు సంబంధించిన యువజన సంఘాలను బలోపేతం చేయడం యువజన సంఘాలకు రిజిస్ట్రేషన్ యువజన సంఘాలను ఏర్పాటు చేసుకోవడం తెలియజేస్తూ ఈ యొక్క కార్యక్రమాన్ని యువజన సంఘాలను నిర్వహించుకునే విధంగా యువతరం యువజన సంఘం నుండి గణపురం మండల్ లో నూతనంగా ఏర్పాటుచేయడంజరిగింది.యువతలో యువజన సంఘం అసోసియేషన్ ప్రెసిడెంట్ మామిడి శివను ఎన్నుకోవడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమం 10 నుండి 16 వ తారీకు వరకు రెండు మండలాల్లో ఉన్న యువజన సంఘాలకు అవగాహన కల్పిస్తూ స్వచ్ఛందంగా కార్యక్రమాలను నిర్వహించాలని తెలియపరుస్తూ ఇందులో భాగంగా యువతరం యూత్ అసోసియేషన్ యువజన సభ్యులు , సాయి తేజ, అజయ్ , దాదు, అభిరామ్ పాల్గొన్నారు.




# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

మహిళలు అన్ని రంగాలలో రాణించాలి: మున్సిపల్ ఛైర్మన్ సీమ షెట్కార్



**విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ అశోక్ అధ్యక్షత వహించగా, బిచ్కుంద మున్సిపల్ ఛైర్మన్ సీమ షెట్కర్, వైస్ ఛైర్మన్ భాగ్యలక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అతిథులందరూ సరస్వతీ పూజ, జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహిళా దినోత్సవ నేపథ్యంలో విద్యార్థులు ఉపన్యాసాలు ఇచ్చారు. బిచ్కుంద మున్సిపల్ ఛైర్మన్ సీమ షెట్కర్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని విద్యార్థులకు సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ కె.అశోక్ మాట్లాడుతూ నేడు మహిళలు పురుషులతో పోటీపడుతూ అవని నుండి అంతరిక్షం వరకు అన్ని రంగాల్లో మహిళలు తమ ప్రావీణ్యం ప్రదర్శిస్తున్నారని వారిని ఆదర్శంగా తీసుకొని ఉన్నత లక్ష్యాలను పెట్టుకొని అందుకు తగిన శ్రమ కృషితో మీ కల లను నెరవేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం అధ్యాపక బృందం అతిథులను మరియు కళాశాల మహిళా ఉద్యోగులను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో కళాశాల మహిళా సాధికారత విభాగం సమన్వయకర్త వై.రేవతి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డిని

# కలిసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు!

కొడకంచి సుదర్శన్ గౌడ్!!





**విజేత,శివంపేట :** శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సువాసిని రెడ్డితో కలిసి తెలంగాణ రాష్ట్రం నుండి రాజ్యసభ సభ్యులుగా ఏకాగ్రేయంగా ఎన్నికైన రాజ్యసభ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పూల బొకే ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# గిర్నూర్ అంగన్వాడీని సందర్శించిన సర్పంచ్.



**విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి :** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలకేంద్రంలోని గిర్నూర్ గ్రామపంచాయతీలో సర్పంచ్ పూసల ప్రియాంక--భీమేష్ అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి పిల్లలతో కలిసి భోజనం చేసి వారికి అందుతున్న పోషకాహారం నాణ్యతను పరిశీలించారు. చిన్నారులకు సమయానికి మంచి పోషకాహారం అందేలా చూడాలని అంగన్వాడీ సిబ్బందికి సూచించారు. కేంద్రంలో శుభ్రత, పిల్లల ఆరోగ్యం, చదువు విషయాల్లో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని తెలిపారు. అలాగే పిల్లల అభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాలు ఎంతో ముఖ్యమని, ప్రభుత్వం అందిస్తున్న పథకాలు పూర్తిగా పిల్లలకు చేరేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. గ్రామంలో ఉన్న ప్రతి చిన్నారి ఆరోగ్యంగా ఎదగడానికి అంగన్వాడీ సిబ్బంది, గ్రామస్తులు కలిసి పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికి సక్రమంగా రేషన్ బియ్యం పంపిణీ చేయాలి: తాహసిల్దార్ వేణుగోపాల్



**విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల రేషన్ డీలర్లతో తాహసిల్దార్ వేణుగోపాల్ సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా తాహసిల్దార్ మాట్లాడుతూ మండలంలోని అంత్యోదయ రేషన్ కార్డు ఉన్నటువంటి వారికి చక్కెర కార్డుకి ఒక ఒక కిలో చక్కెర ఇచ్చుటకు ఆదేశాలు వచ్చినందున ఇట్టి విషయం వారికి తెలియజేస్తూ, రేషన్ డీలర్స్ అందరూ చక్కెరకు డీడీలు కట్టుకోవాలని ఆదేశించారు. రేషన్ డీలర్లు అందరూ సమయపాలన పాటిస్తూ, ప్రతి నిరుపేద కుటుంబానికి రేషన్ బియ్యం సక్రమంగా పంపిణీ చేయాలన్నారు. వేసవి కాలం ఉన్నందున ప్రతి రేషన్ షాప్ నందు చలివేంద్రం ఏర్పాటు చేయాలని, ఉదయం, సాయంత్రం సరుకులు పంపిణీ చేయవలసిందిగా వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రవీందర్, గోనె నాగేష్, జాదవ్ పండరి, బాబా, మండల రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# మరణించిన కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన జెర్కోని మమత రాజు



**విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలో 5వ వార్డు లో ఆకస్మికగా కొండ్రు దాసు మరణించిన వార్త విన్న కుటుంబని జెర్కోని మమత రాజు పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా 5,000/- రూపాయలు క్వింటల్ బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో జెర్కోని విరేష్, చింతపట్ల యాదగిరి, చింతపట్ల కిషన్, మల్లెల శివ, కోండ్రు కుటుంబ సభ్యులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 9 న ముఖ్యమంత్రి చేతుల మీదుగా గృహ ప్రవేశాలు జరుపుకోవాలి







డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క
మంత్రులు పొంగులేటి, తుమ్మలలి
దళారులకు చెక్ పెడుతూ
అర్హులకు అండగా నిలిచిన ప్రభుత్వం.
వెలుగుమట్ల భూ నిర్వాసితుల్లో అర్హులకు
ఇళ్ల పట్టాలు, ఇందిరమ్మ ఇండ్లు.
311 మందికి భూదాన్ భూమిలో
భూమి పట్టాతో పాటు ఇందిరమ్మ ఇండ్లు.
101 మంది అర్హులకు వారి
సొంతూర్లలో ఇందిరమ్మ ఇండ్లు.
యుద్ధ ప్రాతిపదికన మౌళిక వసతుల కల్పన పనులు.
దళారుల నుంచి బాధితులకు
డబ్బు వసూలు చేసి అందిస్తాం.
వెలుగుమట్ల భూ నిర్వాసితుల్లో అర్హులకు పట్టాలు,
ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను
అందజేసిన డిప్యూటీ సీఎం, మంత్రులు.

**విజేత ఖమ్మం ప్రతినిధి :** డిసెంబర్ 9 న సోనియాగాంధీ పుట్టిన రోజు సందర్భంగా వెలుగుమట్ల భూదాన్ భూముల లబ్ధిదారులు సామూహిక గృహప్రవేశం జరుపుకోవాలని, ఆ దిశగా ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన అవసరమైన చర్యలు చేపడుతుందని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులు తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మలనాగేశ్వరరావులు వెలుగుమట్ల భూ నిర్వాసితుల్లో అర్హులకు పట్టాలు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు.

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ**

ప్రతి నిరుపేద కుటుంబానికి సొంత ఇండ్లు ఉండాలని నిర్ణయం తీసుకుని తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. హౌసింగ్ శాఖ ద్వారా 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లను 22 వేల 500 కోట్లతో మంజూరు చేశామన్నారు. ప్రతి వారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రభుత్వం బిల్లులు విడుదల చేస్తుందని తెలిపారు. పేదలకు న్యాయం జరగాలనే ఉద్దేశ్యంతో పనిచేస్తున్న ప్రభుత్వంపై కొంత మంది కావాలని బురద చల్లుతున్నారని తెలిపారు. పేదల నిస్సహాయత ఆసరాగా తీసుకొని సమాంతరమైన వ్యవస్థ ఏర్పాటు చేసి త్రాగునీరు, బడి, విద్యుత్ సదుపాయం వంటి సౌకర్యాలు లేకుండా పేదలు భయం లోనే బ్రతికేలా విష వలయం పన్నారని డిప్యూటీ సీఎం అన్నారు. పేదలు ఆత్మగౌరవంతో జీవించాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం నేడు పట్టాలు అందిస్తుందని అన్నారు. పేదల కోసం పనిచేస్తున్న ప్రభుత్వంపై కొంతమంది కావాలని దురుద్దేశంతో సామాజిక మాధ్యమాలలో విష ప్రచారం చేస్తున్నారని, ఎవరు ఏం ప్రచారం చేసిన పేదలకు న్యాయం జరగాలనీ అంతిమ లక్ష్యాన్ని సాధించే దిశగా తాము పని చేస్తున్నట్లు తెలిపారు. రాజకీయ దురుద్దేశాలు, ప్రభుత్వాన్ని విమర్శించారు అనే పట్టింపులు లేకుండా అర్హులైన 412 మంది నిరుపేద కుటుంబా లకు ఒకేసారి ఇందిరమ్మ ఇండ్లను నేడు మంజూరు చేస్తున్నామని తెలిపారు. పేదలను అనేకమంది అనేకసార్లు వచ్చి బెదిరించే వారని, భయాందోళనల మధ్య గతంలో వారు గడిపారని, ఆ పరిస్థితికి నేడు ప్రజా ప్రభుత్వం స్వస్తి పలికిందని తెలిపారు.ప్రభుత్వం అందించిన పట్టాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం భూమి పూజ కార్యక్రమం గురువారం జరుపుకోవాలని ఆయన సూచించారు. డిసెంబర్ 9 న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, ఇతర మౌళిక వసతులు పూర్తి చేసి ముఖ్యమంత్రి చేతుల మీదుగా గృహ ప్రవేశ కార్యక్రమం నిర్వహించు కోవాలన్నారు. పేదల పట్ల తమ ప్రభుత్వానికి ఉన్న కమిట్మెంట్ ను పది సంవత్సరాల పాటు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరిట మోసం చేసిన ప్రతిపక్షాలు ప్రశ్నించడం హాస్యాస్పదమని, ప్రభుత్వాన్ని ప్రశ్నించే అర్హత తమకు ఉందా అని ఆత్మవిమర్శ చేసుకోవాలని డిప్యూటీ సీఎం హితవు పలికారు. పేదల నిస్సహాయతను ఆసరాగా చేసుకుని డబ్బులు వసూలు చేసిన ప్రతి ఒక్కరికి కఠిన శిక్ష పడేలా చూస్తామని, ప్రతి ఒక్క రూపాయి నిందితుల నుంచి వసూలు చేసి బాధితులకు పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రపంచ స్థాయి పోటీలకు సన్నద్ధమయ్యే విధంగా మన విద్యార్థులను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకులాలను నిర్మిస్తుందని తెలిపారు. వెలుగు మట్ల భూదాన్ భూములలో పేదలకు పంచగా మిగిలిన భూమిలో తెలంగాణ పబ్లిక్ స్కూల్, స్కూల్స్ పక్క భవనాలకు ఆ స్థలం ఉపయోగిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. వెలుగుమట్ల లబ్ధిదారులు నేటి నుంచి నిర్భయంగా ఉండాలని, మోడల్ కాలనీగా తయారు చేసి అందించే బాధ్యత తాము తీసుకుంటామని తెలిపారు. రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ మార్చి 1, 2026 నాడు ఇచ్చిన మాట ప్రకారం నిరుపేదలైన లబ్ధిదారులకు సీఎం, కేబినెట్ సహచరుల సహకారంతో 311 మంది ఇంటి స్థలం లేని వారికి ఇండ్ల పట్టాలు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రం, సొంత ఊరిలో స్థలం ఉన్న మరో 101 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను ఎటువంటి భేషజాలు లేకుండా ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. ఫిబ్రవరి 24న వెలుగుమట్ల ఇండ్ల కూల్చివేతలు జరిగిన తర్వాత ప్రధాన ప్రతిపక్ష నాయకులు వచ్చి మొసలి కన్నీరు కార్చారని మంత్రి ఎద్దేవా చేశారు. 2023 జూలై నెలలో ఎన్నికల కంటే ముందు వెలుగు మట్ల ప్రాంతంలో కూల్చివేతలకు గత ప్రభుత్వం పాల్పడింది వాస్తవం కాదా, 9 సంవత్సరాలుగా పేదలు ఎటువంటి వసతులు లేకుండా నివసిస్తుంటే చూస్తూ ఊరుకున్నారు తప్ప ఎటువంటి పట్టాలు పంపిణీ చేయలేదని తెలిపారు. పది సంవత్సరాలు రాష్ట్రాన్ని పరిపాలించే సమయంలో పేదలకు పట్టాలు ఇవ్వాలనే బుద్ధి జ్ఞానం ఎందుకు రాలేదని మంత్రి విమర్శించారు. గత పాలకులకు విశాల హృదయం లేదని, తమ ప్రభుత్వం ప్రజల కష్టాలను చూసి చలించి నేడు పట్టాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం గురించి మాట్లాడే నైతిక హక్కు ప్రతిపక్షానికి లేదని స్పష్టం చేశారు. ప్రతిపక్ష నాయకులు మా ప్రభుత్వం వస్తుందని పగటి కలలు కంటున్నారని, అనేక ఎన్నికల ఫలితాలు వస్తున్నప్పటికీ మార్పు చెందకుండా కక్ష పూరిత మనస్తత్వం తో ప్రవర్తిస్తున్నారని అన్నారు. 10 సంవత్సరాల పాటు పేదలను పట్టించు కోలేదని, ప్రస్తుత ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు పేదలకు ఇస్తుందని అన్నారు. త్రాగునీరు, రోడ్లు, ఫంక్షన్ హాల్, షాపింగ్ కాంప్లెక్స్, స్కూల్, విద్యుత్ సరఫరా వంటి అనేక మౌళిక వసతుల వసతుల పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని అన్నారు. గత 8 సంవత్సరాలుగా పేదలు ఇబ్బందులు పడిన మాట వాస్తవమేనని, ఆ సమస్యలకు నేడు పరిష్కారం లభిస్తుందని, అర్హులైన బాధితులు ఎవరైనా ఇంకా మిగిలి ఉంటె వారికి కూడా తమ ప్రభుత్వం తప్పని సరిగా ఇండ్లు మంజూరు చేస్తుందని అన్నారు. పేదలను మోసం చేసి దళారులు వసూలు చేసిన డబ్బు ఒక్క రూపాయి కూడా వదలకుండా పూర్తి స్థాయిలో వసూలు చేసి బాధితులకు అందించాలని మంత్రి పోలీస్ కమీషనర్ ను ఆదేశించారు. వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ పేదలను కొంత మంది ముఠాగా ఏర్పడి మోసం చేస్తే గత పాలకులు పట్టించుకోలేదన్నారు. తెలంగాణ భూదాన్ యజ్ఞ బోర్డు పేరిట ఇచ్చిన పత్రాలు బోగస్ అని, సిసిఎల్ఏ ఆ భూములు స్వాధీనం చేసుకోవాలని ఆదేశాలు జారీ చేసిందన్నారు. లాఠీ ఛార్జ్ లేకుండా అక్రమ నిర్మాణాలు కూల్చివేసి దగా కోరులను తరిమివేశామని మంత్రి తెలిపారు. నిరుపేదలకు వెలుగు మట్ల భూదాన్ భూములలో భూ పట్టాలు పంపిణీ చేస్తున్నామని, పిల్లల భవిష్యత్తు కోసం ఇక్కడ మోడల్ స్కూల్ నిర్మిస్తామని చెప్పారు. యుద్ధ ప్రాతిపదికన రహదారులు, విద్యుత్, మంచి నీరు, రోడ్లు, డ్రైయిన్ వంటి మౌళిక వసతుల కల్పన పనులు పూర్తి చేస్తామన్నారు. డిసెంబర్ 9న సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా ముఖ్యమంత్రి ని తీసుకువచ్చి భూ దాన్ భూములలో నూతనంగా చేపట్టే 311 మంది లబ్ధిదారుల కాలనీ ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. నిరుపేదలకు న్యాయం చేయాలనే ఉద్దేశ్యంతో కొంత ఇబ్బంది పడటం జరిగిందని ఆయన తెలిపారు. అనధికారికంగా నిరుపేదలు నివసించే దుస్థితి రాకుండా అవసరమైన మౌళిక వసతులు కల్పిస్తామని అన్నారు. 311 మంది లబ్ధిదారులే కాకుండా మరో 101 మంది నిరుపేదలకు వారి సొంత ఊరిలో ఉన్న స్థలంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసామని అన్నారు. చివరి లబ్ధిదారుడి వరకు ఇండ్లు ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, వెలుగుమట్ల కాలనీ అద్భుతంగా తీర్చి దిద్దుతామని, పేదల దగ్గర డబ్బులు వసూలు చేసిన దళారుల వివరాలు పోలీసులకు అందించాలని, వారికి కఠిన శిక్ష పడేలా చూస్తామని మంత్రి స్పష్టం చేశారు.

**ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ**

వెలుగు మట్ల భూదాన్ భూములకు సంబంధించి పెద్ద భూ మాఫియా నడుస్తుందని, ప్రజల దగ్గర నుంచి డబ్బులు వసూలు చేసిన వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. 311 మంది నిరుపేదలకు పట్టాలు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. నిరుపేదలు నివసించే కాలనీలో ఇండ్లతో పాటు పార్క్, రోడ్డు, స్కూలు, విద్యుత్తు, త్రాగు నీరు వంటి మౌళిక సదుపాయాల పనులు కూడా వేగవంతంగా పూర్తి అయ్యేలా చూడాలన్నారు. ప్రత్యేక కేసు క్రింద పరిగణించి ఇంటి నిర్మాణానికి మంజూరు చేసే నిధులు పెంచాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ**

వెలుగుమట్ల భూదాన్ భూముల నిర్వాసితుల బాధితులలో పారదర్శకంగా చేపట్టిన సర్వే ద్వారా అర్హులుగా గుర్తించిన 311 మంది లబ్ధిదారులకు నేడు డిప్యూటీ సీఎం, మంత్రుల చేతుల మీదుగా వెలుగు మట్లలో ఇంటి స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ చేస్తున్నామన్నారు. వెలుగుమట్ల భూదాన్ భూములలో లేఔట్ వేసి 311 ప్లాట్ లు చేశామని, లబ్ధిదారులకు పారదర్శకంగా సాఫ్ట్ వేర్ తో మానవ ప్రమేయం లేకుండా ర్యాండమైజేషన్ ద్వారా ప్లాట్ లు కేటాయించామని తెలిపారు. 1953 రికార్డుల ప్రకారం 147, 148, 149 సర్వే నెంబర్ లో 31 ఎకరాల 7 గుంటల భూమినీ రాజా రామారావు భూదాన్ ఉద్యమంలో దానం చేశారని తెలిపారు.

**ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ**

2014లో కత్తి రామ చంద్రయ్య, ముత్తయ్య, కల్లూరి కృష్ణ, బాబురావు, ఇతరులు ఇలా 21 మంది సభ్యులు కలిసి ఒక సంఘం తయారు చేసి భూదాన్ భూములను కబ్జా చేసి పేదల దగ్గర నుంచి 30 వేల నుంచి మూడు లక్షల రూపాయల వరకు వసూలు చేసి భూమి పట్టాలు ఇస్తామని ఆక్రమణలు చేయించా రని, వీరిపై ఇప్పటివరకు 26 కేసులు నమోదు చేసి 11 మందిని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. కల్లూరు కృష్ణ ఇంటిలో చేపట్టిన తనిఖీ లలో మూడు కోట్ల రూపాయల వరకు పేదల నుంచి వసూలు చేసినట్లు ఆధారాలు లభించాయని, వీరి ఆస్తులు వివరాలు సేకరించి వాటి ద్వారా పేదల నుంచి వసూలు చేసిన డబ్బు రికవరీ కు ప్రయత్నం చేస్తామని సిపి తెలిపారు.

**కార్యక్రమంలో పాల్గొన్న వెలుగు మట్ల లబ్ధిదారులు మాట్లాడుతూ**

గత 8 సంవత్సరాలుగా భూదాన్ భూములలో ఉంటున్నప్పటికీ రోడ్లు, కరెంట్, త్రాగునీరు వంటి మౌళిక వసతులు లేక చాలా ఇబ్బందులు పడ్డామని, నేడు అన్ని వసతులతో కూడిన లేఔట్ లో తమకు ఇంటి స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ఎంపిక చేయడం సంతోషంగా ఉందని, నిరుపేదలైన తమను అర్హులుగా ఎంపిక చేసి పట్టాలు పంపిణీ చేసినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. దళారులు కొంతమంది పార్టీ ఫండ్, విద్యుత్ పోల్స్, భూమి రెగ్యులరైజ్ కోసమని తమ దగ్గర నుంచి డబ్బులు వసూలు చేశారని, ప్రజలను మోసం చేస్తున్న వారికి శిక్ష పడే విధంగా చూడాలని మంత్రులను లబ్ధిదారులు కోరారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, కార్పొరేషన్ చైర్మన్లు రాయల నాగేశ్వరరావు, నాయుడు సత్యనారాయణ, ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, నగర డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# తల్లి, బిడ్డల ఆరోగ్యానికి మరో అడుగు...





ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.

మదర్ ఫీడింగ్ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే.

**విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం బస్ స్టాప్‌లో మహిళా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మదర్ ఫీడింగ్ కేంద్రాన్ని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. ఇది కేవలం మదర్ ఫీడింగ్ కేంద్రం కాదని, ప్రజల కోసం చూపించే పరిపూర్ణ సేవా ప్రేమకు చిహ్నం అని అన్నారు. "తల్లి -- బిడ్డల ఆరోగ్యం ఎంతో ముఖ్యమని, ప్రజలకు అవసరమైన ప్రతి సౌకర్యాన్ని అందించేందుకు తాము ఎల్లప్పుడూ కృషి చేస్తామని" తెలిపారు. ప్రజలకు అవసరమైనా ప్రతి సౌకర్యం అందించడం మా ధ్యేయమని తెలిపారు. తల్లులు, చిన్నపిల్లల కోసం ఈ కేంద్రం అనివార్యం" అని ఎమ్మెల్యే తెలిపారు.

# డ్రైవింగ్ లైసెన్స్ మేళా యువతకు ఆహ్వానం

బజారత్నూర్ పోలీస్ స్టేషన్ నందు వివరాలను నమోదు చేసుకోవాలి.
ఈనెల 18 వరకు అవకాశం.
వాహన నియమ నిబంధనలు పాటించేలా చర్యలు.
అభ్యర్థులు ఆధార్ కార్డు టెన్త్ క్లాస్ మెమో అడ్రస్ ప్రూఫ్ జిరాక్స్ పేపర్లతో మీ సేవ సెంటర్ లో స్లాట్ బుక్ చేసి పేపర్లను పోలీస్ స్టేషన్ నందు అందజేయాలి.
బజార్ హత్నూర్ ఎస్సై జి సంజయ్ కుమార్.




**విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి :** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల పరిధిలోని యువత డ్రైవింగ్ లైసెన్స్ పొందేందుకు ముందుకు రావాలని బజార్ హత్నూర్ ఎస్సై జి. సంజయ్ కుమార్ కోరారు. డ్రైవింగ్ లైసెన్స్ మేళా నిర్వహణలో భాగంగా ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 18వ తేదీ లోపు బజార్హత్నూర్ పోలీస్ స్టేషన్ నందు తమ వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు. అభ్యర్థులు ఆధార్ కార్డు, టెన్త్ క్లాస్ మెమో, అడ్రస్ ప్రూఫ్ జిరాక్స్ పేపర్లతో సమీప మీ సేవా సెంటర్ లో స్లాట్ బుక్ చేసుకుని సంబంధిత పత్రాలను పోలీస్ స్టేషన్ నందు అందజేయాలని సూచించారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని ఎస్సై తెలిపారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగించుకుని డ్రైవింగ్ లైసెన్స్ పొందాలని కోరారు.

# అయ్యప్ప సన్నిధానముకు సీసీ కెమెరాలు

సొంత ఖర్చులతో అందించిన బిఆర్ఎస్ నాయకులు దొండ వినోద్ రెడ్డి.



**విజేత, ఇబ్రహీంపట్నం :-** మండల పరిధిలోని పోల్కంపల్లి గ్రామంలో అయ్యప్ప స్వామి సన్నిధానముకు బిఆర్ఎస్ నాయకులు దొండ వినోద్ రెడ్డి సహాయ సహకారంతొ 5 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. దొండ వినోద్ రెడ్డిని గ్రామస్తులు అడుగగానే వెంటనే తన సొంత ఖర్చుతో అయ్యప్ప స్వామి సన్నిధానంకు 5 సీసీ కెమెరాలు ఏర్పాటుకు సహకరించినందుకు అయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# రేపు 'ప్రధాత'మండలనేని చరణ్ తేజ' జన్మదిన వేడుకలు

### సేవా కార్యక్రమాలతో హోరెత్తనున్న జనసేన శ్రేణులు



**విజేత చిలకలూరిపేట :** జనసేన పార్టీ యువ నాయకులు మండలనేని చరణ్ తేజ జన్మదినాన్ని పురస్కరించుకుని రేపు నియోజకవర్గ వ్యాప్తంగా భారీ ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జనసేన టీం చరణ్ తేజ ప్రకటించారు. రాజకీయాలకతీతంగావివిధ రంగాల ప్రముఖులు ఈ వేడుకల్లో పెద్ద ఎత్తున పాల్గొననున్నారు.

**నేరుగా కలిసి శుభాకాంక్షలు తెలిపే అవకాశం**

చరణ్ తేజ తన జన్మదినం సందర్భంగా రేపు ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంట వరకు గణపవరం సి.ఆర్. కాలేజీ ఎదురుగా ఉన్నఎం వి ఆర్ కంపెనీ అందుబాటులో ఉంటారు. ఈ క్రమంలో వ్యాపారవేత్తలు, పార్టీ నాయకులు మరియు అభిమానులు ఆయనను కలిసి నేరుగా శుభాకాంక్షలు తెలియజేయవచ్చు.

**గడియారం స్తంభం వద్ద 5వ ఏడాది 'మహా అన్నదానం'**

తోట మల్లికార్జునరావు ఆధ్వర్యంలో చరణ్ తేజ జన్మదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని గడియారం స్తంభం సెంటర్ వద్ద వరుసగా 5వ సంవత్సరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు. పేదలకు, బాటసారులకు పెద్ద ఎత్తున భోజన సౌకర్యం కల్పించనున్నారు.

**మానవత్వమే చాటుతూ.. పలు సేవా కార్యక్రమాలు**

కేవలం వేడుకలకే పరిమితం కాకుండా, టీం చరణ్ తేజ ఆధ్వర్యంలో సామాజిక బాధ్యతగా పలు కార్యక్రమాలు చేపట్టనున్నారు:

వృద్ధాశ్రమంలో అన్నదానం: స్థానిక వృద్ధాశ్రమాల్లో వృద్ధులకు భోజన వితరణ.

ప్రభుత్వ ఆసుపత్రిలో పళ్ల పంపిణీ: ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేయనున్నారు.

సేవా పథం: మరికొన్ని స్వచ్ఛంద కార్యక్రమాల ద్వారా ప్రజలకు చేరువకావాలని జనసేన కార్యకర్తలు నిర్ణయించారు.

ఈ వేడుకలను జయప్రదం చేయాలని, టీం చరణ్ తేజ తెలిపారు.

# కాటారం సబ్ డివిజన్ చర్చిలకు2.55 కోట్ల నిధుల మంజూరు పై చర్చి పాస్టర్ల అసంతృప్తి



**విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** జిల్లాలోని కాటారం సబ్ డివిజన్ ఐదు మండలాల చర్చిలకు 2 కోట్ల 55 లక్షల రూపాయల నిధులను మంజూరు చేసిన ఐటీ మంత్రి శ్రీధర్ బాబు కు కృతజ్ఞతలు తెలుపుతూ ఆ నిధులు సరియైన పద్ధతిలో అవసరత కలిగిన సేవకులకు అందలేదని బాధను వ్యక్తపరచడం జరిగింది. కాటారం సబ్ డివిజన్ లో మొత్తం 93 మంది సేవకులు పనిచేయుచుండగా కాటారం సబ్ డివిజన్ లో లేని మంథని సబ్ డివిజన్ కు చెందిన ఒక ఇద్దరు వ్యక్తులు కాటారం సబ్ డివిజన్ సభ్యుల అనుమతి లేకుండానే , వారి స్వార్థం కొరకు వారికి అనుకూలమైన పదిమంది సేవకులకు మాత్రమే అవసరానికి మించి అవసరం లేని వాళ్ళకి పంచడం జరిగిందని బాధను వ్యక్తపరిచారు. దీనిని డివిజన్ కమిటీ లోగల సభ్యులందరూ కూడా వ్యతిరేకిస్తున్నారు. కాబట్టి డివిజన్ పరిధిలో 5 మండలాలలో సేవ చేస్తున్న ప్రతి చర్చ్ అవసరత గుర్తించి ఆనిధులను సరి అయిన పద్ధతిలో అవసరత ఉన్నటువంటి ప్రతి చర్చ్ కి ఉపయోగపడునట్లుగా మంత్రి జోక్యం చేసుకొని అర్హులైన ప్రతి సంఘానికి నిధులు ఉపయోగపడే విధంగా పంచాలని డివిజన్ కమిటీ సేవకులు అందరూ కూడా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల డివిజన్ అధ్యక్షులు ఎం.డేవిడ్ మార్క్, సెక్రెటరీ బి.జీవరత్నం,జాయింట్ సెక్రెటరీ బి.ప్రకాష్ ట్రెజరర్ ఎ. బన్సిలాల్ , కమిటీ మెంబర్స్ పాస్టర్ బి.రవి, అడ్వైజర్ పాస్టర్ ఎస్ రవి దానియేలు, 5 మండలాల ప్రెసిడెంట్స్, సేవకులు అందరూ పాల్గొని అసంతృప్తి వ్యక్తం చేశారు.

# ముర్కుంజాల్ గ్రామ సచివాలయంలో గ్రామ సభ

### సర్పంచ్ సారంగి అనూష లాల్ కుమార్,ఉపా సర్పంచ్ విజయ్ పాటిల్,పంచాయతీ కార్యదర్శి జ్ఞానదేవ్





**విజేత, కంగ్టి :** కంగ్టి మండల పరధిలోని ముర్కుంజాల్ గ్రామ సచివాలయంలో సర్పంచ్ సారంగి అనూష లాల్ కుమార్,అధ్యక్షతన బుధవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గత గ్రామ సభలో చరచించిన అంశాలను వంద శాతం పనులను పరిష్కరించడం జరిగిందని అన్నారు.నేటి గ్రామసభలో సభ దృష్టికి తీసుకువచ్చిన విషయాలను గ్రామంలోని త్రాగునీటి సరఫరా,నర్సరీ మొక్కల పెంపకం,సకాలంలోనే పూర్తి చేస్తామని సభాముఖంగా గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. అనంతరం గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఉపాధి హామీ కూలీలు ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పనులు చేపట్టాలని ఉపాధి హామీ కూలీలకు దిశా నిర్దేశం చేశారు. ఉపాధి హామీ కూలీలకు ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకు వచ్చినట్టుగా అయితే సమస్యల పరిష్కారానికి సుముఖంగా ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు రమేష్, కే.అనిత,మీసాల లక్ష్మి,మాదిగ నర్సింలు, అంగన్వాడి టీచర్ లలిత, కాంత్ రెడ్డి,జగన్నాథ్, కురుమ సాయి గొండ,గైని సాయిలు, కురుమ పండరి గొండ, మీసాల మారుతి, కురుమ పండరి గొండ, కురుమ సాయి గొండ, ఖాజాపూర్ సాయిలు, సర్పంచ్ మల్గొండ , కురుమ తుకారం గొండ, ఏక్నాథ్ మహారాజ్, శివాజీ రావు,కురుమ జ్ఞానేశ్వర్,ముదిరాజ్ శేఖర్,కురుమ శ్రీకాంత్,ఉప్పరి నాగప్ప,కోటగిరి రాములు,మీసాల పెంటన్న,కుమ్మరి కంట్యప్ప, చీమలపాడ్ సాయిలు, వివో ఏ రుక్మిణి, గ్రామ ఆశ వర్కర్ సుబ్బమ్మ, మిషన్ భగీరథ వాటర్ సప్లై మ్యాన్ గోపాల్, మాదిగ యేసయ్య, మాదిగ రాములు, మాదిగ మొగులయ్య, గ్రామ పెద్దలు,యువజన సంఘ నాయకులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఐఎన్టియుసి కార్మిక శాఖ అధ్యక్షుడిగా గాదె కుమార్ ఏకగ్రీవం



**విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కిచెన లక్ష్మారెడ్డి, నియోజకవర్గం ఐఎన్టియుసి అధ్యక్షులు నడికుడ శివ చేతుల మీదగా కందుకూరు మండలం ఐ ఎన్ టి యు సి కార్మిక శాఖ విభాగం అధ్యక్షులుగా గాదె కుమార్, ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. తర్వాత ఆయనకు నియమక నియామక పత్రం అందజేసి మండలంలో ఉన్న ప్రతి కార్మిక సమస్యల పైన పనిచేయాలని చెప్పారు. మరియు కార్మికులకు ఇన్సూరెన్సుల కార్డులను పించవలసిందిగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏనుగు జంగారెడ్డి మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ సభావత్ కృష్ణ నాయక్ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సరికొండ మల్లేష్ కందుకూరు గ్రామ సర్పంచ్ సరికొండ పాండు మాజీ వైస్ ఎంపీపీ గంగుల సమంతా ప్రభాకర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, సీనియర్ నాయకులు రాణా ప్రతాపరెడ్డి అఫ్జల్ బేగు సయ్యద్ అజీజ్ ఎగిడి కృష్ణ వరికుప్పల బాబు ఇంద్ర కంటికి రాకేష్ గౌడ్ చౌలపల్లి కృష్ణ యాదగిరి మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు,

# ప్రతి ఒక్కరూ మానవత్వం కలిగి పార్డ్ అధ్యక్షులు వెంకటేష్



**అక్షర విజేత గోపాలపురం :** ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరిపై ఉందని ప్రగతి అసోసియేషన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ స్వచ్ఛంద సేవా సంస్థ గోపాలపురం మండల శాఖ అధ్యక్షులు దొడ్డిగర్ల వెంకటేష్ అన్నారు. గోపాలపురంలో ఇటీవల విద్యుదాఘాతానికి గురై శ్రీనివాసరావు మృతి చెందిన విషయం తెలిసింది. ఆ కుటుంబాన్ని సంస్థ సభ్యులు బుధవారం సాయంత్రం గోపాలపురం పెద్దగూడెంలో పరామర్శించారు. భార్య మౌనిక ముగ్గురు ఆడపిల్లలను ఓదార్చారు. ఈ సందర్భంగా సంస్థ సభ్యులు మాట్లాడుతూ శ్రీనివాసరావు మృతి బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. యజమాని మృతితో కుటుంబ పరిస్థితి ఇబ్బందికరంగా మారిన నేపథ్యంలో సంస్థ తరఫున అన్ని రకాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. బాధితుని భార్యకు సంస్థ తరుపున పాఠశాల అనంతరం ఏర్పాటు చేసే ట్యూషన్ సెంటర్కు టీచర్ గా ఇంటికి చేయడం జరుగుతుందన్నారు. అలాగే ముగ్గురు ఆడ పిల్లలకు ఉపకార వేతనాలు అందించమన్నామన్నారు. అలాగే తొందరలో సంస్థ ఆధ్వర్యంలో ఉట్టి శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నామని ఆ శిక్షణ కేంద్రంలో భాగస్వామి చేయడం జరుగుతుందన్నారు. అయితే ప్రస్తుతం తక్షణ సహాయం కింద 50 కేజీల బియ్యం నిత్యావసర వస్తువులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి చింతలపూడి భాస్కరరావు, కోశాధికారి ఎం కొండలరావు, ఉపాధ్యక్షులు వింజమూరు సుబ్బారావు, సహాయ కార్యదర్శి రేవుల గడ్డ రత్న భాస్కర్, చింతలపూడి శ్రీనివాసరావు, పాముల తిరుపతయ్య, సోమిశెట్టి వెంకట్రావు, గుమ్మడి నాగేంద్రబాబు, జేమ్స్, బేతాళ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో వివిధ రైల్వే లైన్ నిర్మాణానికి సహకరించండి

### కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌లను కలిసిన కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి



**అక్షర విజేత** వైఎస్సార్ జిల్లా బాకరాపేట నుంచి ప్రకాశం జిల్లా బెస్తవారిపేట వరకూ నేషనల్ హైవే నిర్మించాలని నితిన్ గడ్కరీకి విన్నవించిన వైఎస్ అవినాష్‌రెడ్డి. కడప జిల్లాలో పలు రైల్వే లైన్ల నిర్మాణానికి మరియు పలు రైళ్లను జిల్లాలోని ప్రధాన స్టేషన్లో నిలుపుదల చేసేందుకు సహకరించాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కి జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి వినతి పత్రం అందించారు. వీటిలో భాగంగా పులివెందుల, ముదిగుబ్బల మీదుగా పెండ్లిమర్రి నుంచి పుట్టపర్తి వరకూ రైల్వే లైన్, ముద్దనూరు నుంచి పులివెందులకు రైల్వే లైన్ నిర్మించాలని, ఈ రైల్వే లైన్ల వల్ల ఇటు ముద్దనూరు, కొప్పర్తి ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లకు ఉపయోగంగా ఉంటుందని, కాచిగూడ--పుదుచ్చేరి ఎక్స్‌ప్రెస్‌ను ముద్దనూరులో నిలపాలని, విశాఖపట్నం--కడప తిరుమల ఎక్స్‌ప్రెస్‌ను ముద్దనూరులో నిలపాలని, కడప--గుంతకల్ స్పెషల్ ట్రైన్‌కు ముద్దనూరులో స్టాపింగ్ ఇవ్వాలని, చెన్నై--ముంబై మెయిల్ ఎక్స్‌ప్రెస్‌ను కమలాపురంలో స్టాపింగ్ ఇవ్వడం ద్వారా జిల్లాలో రైల్వే ప్రయాణికుల సంఖ్య మరింత పెరిగే అవకాశం కలదని వీటన్నింటినీ పరిగణలోనికి తీసుకొని పలు రైళ్ల స్టాపింగ్ లకు సహకరించాలని తెలియజేశారు.

# టీసీఎస్ బాటలోనే వాల్‌మార్ట్.. హెచ్-1బీ వీసా అభ్యర్థుల నియామకాలు నిలిపివేత..!




అమెరికా లో ఉద్యోగం చేయాలనుకునే వారికి డొనాల్డ్ ట్రంప్ భారీ షాక్ ఇచ్చిన విషయం తెలిసిందే. విదేశీ నిపుణుల నియామకానికి జారీ చేసే హెచ్-1బీ వీసా దరఖాస్తులపై వార్షిక రుసుంను లక్ష డాలర్లకు పెంచారు. ట్రంప్ నిర్ణయంతో అమెరికాలో కార్యకలాపాలు సాగిస్తున్న టెక్ సంస్థల్లో గందరగోళం నెలకొంది. ఈ ఫీజు పెంపు కారణంగా, వీసా అభ్యర్థులను నియమించుకోవడంలో పలు టెక్ సంస్థలు వెనకడుగు వేస్తున్నాయి. ట్రంప్ నిర్ణయంతో ఈ ఆర్థిక సంవత్సరంలో హెచ్-1బీ వీసాదారులను అమెరికాలో ఉద్యోగులుగా నియమించుకోమని దేశంలోనే అతిపెద్ద ఐటీ సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ఇటీవలే ప్రకటించిన విషయం తెలిసిందే. అమెరికాకు చెందిన రిటైల్ దిగ్గజం వాల్‌మార్ట్ కూడా అలాంటి నిర్ణయమే తీసుకున్నట్లు తెలుస్తోంది. వాల్‌మార్ట్ హెచ్-1బీ వీసా అభ్యర్థుల నియామకాలను తాత్కాలికంగా నిలిపివేయాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఈ మేరకు బ్లూమ్‌బర్గ్ నివేదించింది. హెచ్-1బీ వీసా నియామక విధానాలను జాగ్రత్తగా పరిశీలిస్తున్నట్లు సంస్థ ప్రతినిధి ఒకరు తెలిపినట్లు బ్లూమ్‌బర్గ్ నివేదించింది. అయితే, కస్టమర్లకు ఉత్తమ సేవ అందించేందుకు, ప్రతిభావంతులను నియమించడంలో కట్టుబడి ఉన్నట్లు పేర్కొంది. కాగా, ప్రస్తుతం వాల్‌మార్ట్‌లో 2,390 హెచ్-1బీ వీసా హోల్డర్లు పని చేస్తున్నారు.

**లక్ష డాలర్ల ఫీజు వారికే!**

హెచ్1బీ వీసా దరఖాస్తు ఫీజును లక్ష డాలర్లకు(దాదాపు రూ. 88 లక్షలు) పెంచిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం నెలరోజుల తర్వాత ఫీజును ఎలా చెల్లించాలో, ఈ ఫీజు నుంచి ఎవరికి మినహాయింపు లభిస్తుందో వివరాలు వెల్లడించింది. అమెరికా సిటిజన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్ (యూఎస్‌సీఐఎస్) సోమవారం ఫీజు పేమెంట్ పోర్టల్‌ను ప్రవేశపెడుతూ ఫీజు చెల్లించినట్లు రసీదు సమర్పించిన దరఖాస్తుదారులు మాత్రమే తదుపరి అడుగులు వేయాలని, అయితే కొందరు స్టూడెంట్ వీసాదారులకు మాత్రం ఫీజు రాయితీ ఉంటుందని తెలిపింది. ఎఫ్-1 వీసాలపై ఉన్న అంతర్జాతీయ విద్యార్థులు, ఎల్-1 వీసాలపై ఉన్న ప్రొఫెషనల్స్‌తోసహా ప్రస్తుత వీసాదారులు హెచ్-1బీ హోదా కోసం దరఖాస్తు చేసినపుడు లక్ష డాలర్లను చెల్లించవలసిన అవసరం లేదని యూఎస్‌సీఐఎస్ వెల్లడించింది. అమెరికా వెలుపల ఉన్న వ్యక్తులు దాఖలు చేసే దరఖాస్తులకు మాత్రం కొత్త ఫీజు వర్తిస్తుందనిగ్రీన్ అండ్ స్పీగెల్‌కు చెందిన డాన్ బెర్గర్ ఓ ఇంటర్వ్యూలో చెప్పినట్లు ఫోర్బ్స్ తెలిపింది. అమెరికాను వీడి ఉండి ప్రస్తుత హెచ్-1బీ వీసాపై దేశంలోకి తిరిగి ప్రవేశించడం కోసం మళ్లీ దరఖాస్తు చేసుకునే వారికి కొత్త ఫీజు వర్తిస్తుందని యూఎస్‌సీఐఎస్ తెలిపింది. హోదా మార్పు లేదా స్టే పొడిగింపునకు దరఖాస్తుదారు అర్హుడు కాదని తాము నిర్ధారిస్తే కంపెనీ యజమాని ఫీజును చెల్లించాల్సిన అవసరం ఉంటుందని యూఎస్‌సీఐఎస్ పేర్కొంది.

**అమెజాన్ టాప్..**

అమెరికా లో ఉద్యోగం చేయాలనుకునే వారికి డొనాల్డ్ ట్రంప్ భారీ షాక్ ఇచ్చిన విషయం తెలిసిందే. విదేశీ నిపుణుల నియామకానికి జారీ చేసే హెచ్-1బీ వీసా దరఖాస్తులపై వార్షిక రుసుంను లక్ష డాలర్లకు పెంచారు. ఈ మేరకు కార్యనిర్వాహక ఉత్తర్వులపై సంతకం చేశారు. ట్రంప్ చర్య భారతీయులపై తీవ్ర ప్రభావం పడనుంది.భారత్‌కు చెందిన పలు దిగ్గజ సంస్థలు ఎక్కువగా హెచ్-1బీ వీసాలతోనే అమెరికాలో తమ వ్యాపార కార్యకలాపాలు సాగిస్తున్నాయి. ఈ వీసాలతోనే భారతీయుల్ని నియమించుకుంటున్నాయి. ఇందులో అమెజాన్ (%ూఝొశీఅ%) సంస్థ టాప్‌లో ఉంది. ఆ తర్వాత టాటా కన్సల్టెన్సీ రెండోస్థానంలో నిలిచింది. యూఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ డేటా ప్రకారం.. 2024-25 ఆర్థిక సంవత్సరం జూన్ నాటికి అమెజాన్ దాదాపు 10,044 హెచ్-1బీ వీసాలను ఉపయోగించింది. ఆ తర్వాత టీసీఎస్ 5,505, మైక్రోసాఫ్ట్ (5,189), మెటా (5,123), యాపిల్ (4,202), గూగుల్ (4,181), డెలాయిట్ (2,353), ఇన్ఫోసిస్ (2,004), విప్రో (1,523), టెక్ మహీంద్రా అమెరికాస్ (951), ఒరాకిల్ (2,092), అమెజాన్ వెబ్ సర్వీసెస్ (2,347), కాగ్నిజెంట్ టెక్నాలజీ సొల్యూషన్స్ (2,493), వాల్‌మార్ట్ అసోసియేట్స్ (2,390) హెచ్-1బీ వీసాలను దక్కించుకున్నాయి. ఇవే కాకుండా అమెరికాకు చెందిన పలు కంపెనీలు కూడా హెచ్-1బీ వీసాలతో ఎక్కువమంది భారతీయులను నియమించుకుంటున్నాయి. వాటిపై కూడా తీవ్ర ప్రభావం పడనుంది.

**హెచ్-1బీ ఉద్యోగులను నియమించుకోం : టీసీఎస్**

టీసీఎస్ అమెరికాలో తమ ఉద్యోగుల నియామక వ్యూహంపై ఇటీవలే స్పష్టతను ఇచ్చింది. ఈ ఆర్థిక సంవత్సరంలో హెచ్-1బీ వీసాదారులను అక్కడ ఉద్యోగులుగా నియమించుకోమని ఆ కంపెనీ సీఈవో కృతివాసన్ తెలిపారు. టైమ్స్ ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం స్థానిక ప్రతిభావంతుల నియామకంపై టీసీఎస్ దృష్టి పెడుతుంది. ప్రస్తుతం అమెరికాలోని సుమారు 33 వేల టీసీఎస్ ఉద్యోగుల్లో సుమారు 11 వేల మంది హెచ్-1బీ వీసాదారులు ఉన్నారు. హెచ్-1బీ వీసా కలిగిన ఉద్యోగులపై ఆధారపడటాన్ని తగ్గించుకోవాలనుకుంటున్నట్టు కృతివాసన్ తెలిపారు. ఉద్యోగుల కోసం ఎల్-1వీసాల సదుపాయం ఉన్నప్పటికీ అవి హెచ్-1బీని పూర్తిగా భర్తీ చేయలేవని ఆయన చెప్పారు.

# సెలబ్రిటీల మాదిరిగా ఎల్లప్పుడూ మీ చర్మం యవ్వనంగా కనిపించాలంటే ఈ ఆహారాలను రోజూ తీసుకోవాలి..!



వయస్సు మీద పడుతున్న కొద్దీ సహజంగానే ఎవరికైనా సరే చర్మం ముడతలు పడుతుంది. వృద్ధాప్య ఛాయలు వస్తుంటాయి. కానీ సెలబ్రిటీలు మాత్రం ఎంత వయస్సు వచ్చినా సరే వృద్ధాప్య ఛాయలు కనిపించవు. వారు ఎల్లప్పుడూ యవ్వనంగానే కనిపిస్తారు. మరి సాధారణ ప్రజలకు ఇది ఎందుకు సాధ్యం కాదు..? అంటే.. అందుకు అనేక కారణాలు ఉంటాయి. నివసిస్తున్న లేదా పనిచేస్తున్న వాతావరణ పరిస్థితులు, కాలుష్యం, వ్యాయామం, ఆహారపు అలవాట్లు, వ్యాధులు, ఒత్తిడి, ఆందోళన వంటివి వృద్ధాప్య ఛాయలు కనిపించేందుకు కారణం అవుతుంటాయి. అయితే సెలబ్రిటీలు ఎల్లప్పుడూ యవ్వనంగా కనిపించడం వెనుక ప్రధాన కారణాలు రెండు ఉంటాయని చెప్పవచ్చు. ఒకటి వ్యాయామం చేయడం, రెండు పౌష్టికాహారం తీసుకోవడం. ఈ రెండింటి వల్లే వారు యవ్వనంగా కనిపిస్తారు. అయితే వ్యాయామం చేయడంతోపాటు పలు రకాల ఆహారాలను తీసుకుంటే ఎల్లప్పుడూ యవ్వనంగా కనిపించేలా ఉండవచ్చని వైద్యులు, పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

# పది పరీక్షలకు సర్వం సిద్ధం

### ఎంఈఓ కే భరతరాజ్ కె.ఆర్ఎ.ఎస్ వివి అప్పారావు



**విజేత దేవరపల్లి :** దేవరపల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు మరియు ప్రైవేటు పాఠశాలలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు మార్చి 16వ తారీకు నుండి ప్రారంభం కాబోయే పబ్లిక్ పరీక్షల నిమిత్తము పూర్తిస్థాయిలో ఏర్పాటు పూర్తి చేసామని ఎంఈఓ. కే భరత్. కె.ఆర్ కె ఆర్ రాజ్. కె.ఆర్ ఎస్ వి వి అప్పారావు తెలిపారు. దేవరపల్లి మండలంలోని 9 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోను మరియు 9 ప్రైవేట్ ఉన్నత పాఠశాలలలోనూ ...బాలురు 474 మంది బాలికలు 582 మంది మొత్తము 1056 మంది పదవ తరగతి పరీక్షలు దేవరపల్లి మండలంలోని ఐదు సెంటర్లలో పబ్లిక్ పరీక్షలు వ్రాయనున్నట్లు తెలియజేశారు. దేవరపల్లి గ్రామంలో ాూాచీ= జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చైతన్య ఇంగ్లీష్ మీడియం పబ్లిక్ స్కూల్, భాష్యం పబ్లిక్ స్కూల్లోనూ సెంటర్లుగా ఉన్నట్లు మరియు చిన్నాయగూడెం జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో మరియు యర్నగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొత్తము దేవరపల్లి మండలంలో ఐదు సెంటర్లు ఉన్నట్లు మండల విద్యాశాఖ అధికారులు తెలియజేశారు. విద్యాశాఖ అధికారులు వివిధ పాఠశాలల నుండి పరీక్షల నిర్వహణకు చీఫ్ సూపర్డెంట్ లను మరియు డిపార్ట్మెంట్ ఆఫీసర్లను నియమించినారు. ఈ ఐదు సెంటర్లలోనూ పబ్లిక్ పరీక్షలు రాయడానికి వచ్చే విద్యార్థులకు మంచి నీటి సదుపాయము, గదులలో కూర్చుని వ్రాయడానికి బెంచీలు , వెలుతురుకు ట్యూబ్ లైట్లు, గాలికి ఫ్యాన్లు ప్రతి తరగతి గదిలోను ఏర్పాటులో ఉన్నట్లు తెలియజేశారు .విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో ఎటువంటి ఇబ్బంది కరమైన పరిస్థితులు లేకుండా పరీక్షలు వ్రాసుకోవడానికి తగిన ఏర్పాట్లు చేశారు. తల్లిదండ్రులందరూ వారి పిల్లలను పబ్లిక్ పరీక్షల నిమిత్తము చక్కగా ప్రిపేర్ చేయించి, మంచి పౌష్టికాహారాన్ని అందించి సకాలంలో సెంటర్లకు పంపించవలసి నద

# కార్మికుల సమస్యలపై పోరాటం చేయాలి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి

### కేంద్రం కొత్త చట్టాలతో కర్షకలోకానికి నష్టం

### శ్రామికులకు కాంగ్రెస్ ప్రభుత్వంతోనే న్యాయం కెఎల్ఆర్



**విజేత మహేశ్వరం :** పారిశ్రామిక అభివృద్ధితోపాటు... కర్షకుల బాగోగులు చూసినప్పుడే రాష్ట్రం, దేశాభివృద్ధి జరుగుతుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, అన్నారు. ఇవాళ.కందుకూరుకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాదె కుమార్ కు మండల ఐ ఎన్ టి యూసి కార్మిక శాఖ విభాగం అధ్యక్షుల నడి కూడా శివ నియామక పత్రాన్ని అందజేశారు. మహేశ్వరం నియోజకవర్గం ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు నడికుడి శివ ఆధ్వర్యంలో తుక్కుగూడ కార్యాలయంలో జరిగిన సమావేశంలో కేఎల్ఆర్ , మాట్లాడారు.కేంద్రం రూపొందించిన కొత్త చట్టాలతో కార్మికుల భద్రత, ప్రాణ, ఆరోగ్యానికి రక్షణ లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మికుల చట్టాలు, రక్షణపై అవగాహన పెంచుకోవాలని నూతనంగా ఎన్నికైన ఐ ఎన్ టి యు సి నాయకులకు లక్ష్మారెడ్డి, సూచించారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం, కందుకూరు మండలాల నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం సర్పంచ్ కృష్ణవేణి శ్రీను

### ఈదమ్మ పండుగ భక్తులకు ఇబ్బంది కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటా గ్రామ సర్పంచ్




**విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండలం సిరిగిరిపురం గ్రామ పంచాయతీ పరిధిలో 99 రోజుల ప్రణాళికలో భాగంగా ఈదమ్మ పండగ సందర్భంగా రోడ్డుకు ఇరువైపుల మొరం పోసి రాకపోకలకు భక్తులకు ఇబ్బంది కలగకుండా పనులు చేపట్టడం జరిగింది ఈకార్యక్రమంలో సిరిగిరిపురం గ్రామ సర్పంచ్ కృష్ణవేణి శ్రీను ఉపసర్పంచ్ నాగరాణి మహేష్ , గ్రామ కార్యదర్శి శివ వార్డు సభ్యులు సత్యనారాయణ చారి , బండ స్వప్న నరసింహ , ఆవ జగమ్మ బీరప్ప , గండికోట బాబు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు,

# పండక్కి ఊరెళ్తున్నారా..? అయితే ఈ గుడ్‌న్యూస్ మీకే!



సంక్రాంతి పండగకు సొంతూళ్లకు వెళ్లే వారికి దక్షిణ మధ్య రైల్వే శుభవార్త చెప్పింది. పండగ రద్దీని దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్ నుండి ఆంధ్రాకు వెళ్లే ప్రయాణికుల కోసం పలు ప్రత్యేక రైళ్లను ప్రకటించింది. విశాఖపట్నం-చర్లపల్లి, అనకాపల్లి-వికారాబాద్ మధ్య నడిచే ఈ రైళ్లకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. %సంక్రాంతి పండగకు నగరాల్లో ఉండే జనం సొంతూళ్లకు వెళ్తారు. కుటుంబ సభ్యులతో కలిసి పండగను చాలా గ్రాండ్‌గా సెలబ్రేట్ చేసుకుంటారు. ముఖ్యంగా హైదరాబాద్ నుంచి వేల సంఖ్యలో ఆంధ్రాకు జనం తరలివెళ్తారు. తెలంగాణలో కంటే ఆంధ్రాలో సంక్రాంతి మరింత బాగా జరుపుకుంటారు. ఆంధ్రా వాసులకు సంక్రాంతి ఎంత పెద్ద పండగో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. కోడి పందెలు, పిండి వంటలు, ముగ్గులు, చుట్టాలు, కొత్త అల్లుళ్లతో ఇళ్లన్ని కళకళలాడుతూ ఉంటాయి. అంతటి ప్రముఖ్యత ఉన్న పండగ కనుక దాదాపు ?ప్రతి ఒక్కరు వారి స్వగ్రామాలకు వెళ్తారు. సంక్రాంతి సందర్భంగా హైదరాబాద్ నగరం దాదాపు సగం ఖాళీ అయిపోతుంది. అయితే పండక్కి ఇంటి వెళ్లడం ఎంత సంతోషకరమైన విషయమో.. ప్రయాణం అంత దారుణంగా ఉంటుంది. ముఖ్యంగా రైల్వే రిజర్వేషన్ దొరకడం చాలా కష్టం. చాలా మంది నెలల ముందుగానే తమ టిక్కెట్లు రిజర్వ్ చేసుకొని ఉంటారు. ఎప్పటిలాగే ఈసారి కూడా పండగ రద్దీ తీవ్ర ఉంటుందని గ్రహించిన సౌత్ సెంట్రల్ రైల్వే ప్రయాణికులకు శుభవార్త చెప్పింది. పండగ కోసం ఇప్పటికే పలు ప్రత్యేక రైళ్లను ప్రకటించిన ఎస్‌సీఆర్.. తాజాగా మరో మూడు ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించింది. వాటి వివరాలు ఇలా ఉన్నాయి.. రైలు నంబర్ 08511 విశాఖపట్నం టూ చర్లపల్లి సాయంత్రం 5.30 గంటలకు బయలుదేరి మరోసటి రోజు ఉదయం 08.15 గంటలకు చేరుకుంటుంది. జనవరి 10, 12, 17, 19 తేదీల్లో నడవనుంది. రైలు నంబర్ 08512 చర్లపల్లి టూ విశాఖపట్నం మధ్యాహ్నం 3.30 గంటలకు బయలుదేరి మరుసటిరోజు ఉదయం 7 గంటలకు చేరుకుంటుంది. జనవరి 11, 13, 18, 20 తేదీల్లో నడవనుంది. రైలు నంబర్ 07416 అనకాపల్లి టూ వికారాబాద్ రాత్రి 9.45 గంటలకు బయలుదేరి మరుసటి రోజు 12.30 గంటలకు చేరుకుంటుంది. జనవరి 18న నడవనుంది. రైలు నెం. 08511/08512 విశాఖపట్నం చర్లపల్లి విశాఖపట్నం ప్రత్యేక రైళు దువ్వాడ, అనకాపల్లి, సామర్లకోట, అనపర్తి, రాజమండ్రి, ఏలూరు, విజయవాడ, గుంటూరు, మిర్యాలగూడ, నల్గొండ స్టేషన్లలో ఆగుతాయి. రైలు నెం.07416 అనకాపల్లి వికారాబాద్ స్పెషల్ రైళు ఎలమంచిలి, తుని, అన్నవరం, సామర్లకోట, రాజమండ్రి, తణుకు, భీమవరం టౌన్, కైకలూరు, గుడివాడ, రాయనపాడు, ఖమ్మం, వరంగల్, కాజీపేట, సికింద్రాబాద్, బేగంపేట, లింగంపల్లి స్టేషన్లలో ఆగుతాయి. ఈ రైళ్లలో 2%ూజ, 3ూజ%, స్లీపర్, జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లు ఉంటాయి. టిక్కెట్ బుకింగ్ డిసెంబర్ 31 (బుధవారం) ఉదయం 8 గంటలకు ఓపెన్ అవుతుంది.

## బంగారం ధరలపై ఊరటనిచ్చే న్యూస్.. కొద్ది రోజుల్లో మరింత తగ్గుతాయా..?







బంగారం ధరలు గత కొద్దిరోజులుగా భారీగా కుప్పకూలుతూ వస్తోన్నాయి. దీంతో రానున్న రోజుల్లో మరింతగా పతనమవుతాయా అనే చర్చ నడుస్తోంది. బంగారంతో పాటు వెండి ధరలు కూడా భారీగా తగ్గుముఖం పడుతున్నాయి. దీని వెనుక అనేక కారణాలు వినిపిస్తున్నాయి. అవేంటో చూద్దాం

గత వారంలో భారీగా పెరిగిన బంగారం, వెండి ధరలు.. ఈ వారంలో శాంతించాయి. ఈ వారం నుంచి బంగారం ధరలు భారీగా పతనమవుతూ వస్తోన్నాయి. నూతన సంవత్సరం వేళ పసిడి ధరలు కుప్పకూలడం కొనుగోలుదారులకు ఊరటనిస్తోంది. ధర తగ్గుతుండటంతో బంగారం కొనుగోలు చేసేందుకు ప్రజలు ఆసక్తి చూపిస్తున్నారు.

**1 / 5**

బంగారం ధర 1.7 శాతం తగ్గగా.. వెండి ధరలు 3 శాతానికిపైగా ధమాల్ అయ్యాయి. అయితే మొన్నటిపెరుగుతూ వచ్చిన ధరలు ఉన్నట్లుండి ఒక్కసారిగా డౌన్ అవ్వడం వెనుక కారణాలు ఏంటనే చర్చ జరుగుతోంది. ఇందుకు అంతర్జాతీయంగా అనేక రీజన్స్ ప్రముఖంగా వినిపిస్తున్నాయి. అంతర్జాతీయంగా చోటుచేసుకున్న కొన్ని సంఘటనలే ఇందుకు కారణంగా తెలుస్తోంది.

**2 / 5**



ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాట్లాడారు. దీంతో ఉక్రెయిన్-రష్యా మధ్య యుద్ధం ముగిసిపోతుందనే వార్తలు వినిపిస్తున్నాయి. శాంతి ఒప్పందానికి కట్టుబడి ఉన్నామని ప్రకటించడంతో పాటు త్వరలో ఈ రెండు దేశాల మధ్య యుద్ధం ముగిసిపోతుందనే చర్చ నడుస్తోంది. ధరల తగ్గుదలకు ఇదొక ప్రధాన కారణంగా చెప్పవచ్చు.

**3 / 5**

ఇక డిసెంబర్ 31న విడుదల కానున్న అమెరికా ఫెడరల్ రిజర్వ్ మీటింగ్ మినిట్స్ కోసం ప్రపంచం మొత్తం ఎదురుచూస్తోంది. వడ్డీ రేట్లను ఫెడ్ తగ్గించే అవకాశముందని గత కొంతకాలంగా వార్తలు వస్తున్నాయి. దీనిపై సరైన స్పష్టత లేకపోవడం వల్ల ధరలు పెరుగుతున్నాయి. దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉన్న క్రమంలో



గోల్డ్, వెండి రేట్లు తగ్గుముఖం పడుతున్నాయి.

**4 / 5**

ఇక రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి ఎండ్ కార్డ్ పడితే బంగారం ధరలు భారీగా పడిపోనున్నాయి. అంతర్జాతీయంగా దేశాల మధ్య ఉద్రిక్తతలు చోటుచేసుకున్న సమయంలో పెట్టుబడిదారులు బంగారంలో ఎక్కువ పెట్టుబడులు పెడతారు. దీని వల్ల బంగారం రేట్లు పెరుగుతాయి.

# కేవలం రూ.755 పెట్టుబడితో రూ.15 లక్షలు మీ సొంతం..




పోస్టాఫీస్‌లో ఎవరికీ తెలియని అద్భుత స్కీమ్.. ఛాన్స్ మిస్సవ్వకండి బ్యాంకులకు పోటీగా పోస్టల్ శాఖ ప్రజలకు లాభం చేకూర్చేందుకు అనేక పథకాలను ప్రవేశపెడుతోంది. అందులో భాగంగా పోస్టాఫీసులో ఓ ప్రమాద బీమా ప్లాన్ అందుబాటులో ఉంది. ఇందులో మీరు తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం పొందవచ్చు. దీని వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం. కవలం రూ.755 పెట్టుబడితో రూ.15 లక్షలు మీ సొంతం.. పోస్టాఫీస్‌లో ఎవరికీ తెలియని అద్భుత స్కీమ్.. ఛాన్స్ మిస్సవ్వకండి ప్రజలు తమ డబ్బులను పొదుపు చేసుకునేందుకు బ్యాంకులు, పోస్టాఫీసుల్లో అనేక స్కీమ్స్ అందుబాటులో ఉన్నాయి. అంతేకాకుండా ఎప్పటికప్పుడు కొత్త కొత్త పథకాలను ప్రవేశపెడుతున్నాయి. వీటి ద్వారా తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయంతో పొందవచ్చు. దీంతో పాటు వీటిల్లో పెట్టే పెట్టుబడికి 100 శాతం భద్రత ఉంటుంది. ఇలాంటి ప్రయోజనాలు ఎన్నో ఉన్నప్పటికీ చాలామందికి తెలియక ఉపయోగించుకోరు. ఈ స్కీమ్స్ గురించి ప్రజలకు బ్యాంకులు, పోస్టాఫీసులు విస్తృతంగా ప్రచారం చేయకపోవడంతో ప్రజలను అవగాహన ఉండటం లేదు. పోస్టాఫీస్‌లో సామాన్య ప్రజల కోసం అద్భుత ప్రమాద బీమా పథకం ఒకటి అందుబాటులో ఉంది. దీని ప్రయోజాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

### వ్యక్తిగత ప్రమాద బీమా పథకం

ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ వ్యక్తిగత ప్రమాద బీమా పథకాన్ని అందుబాటులోకి తెచ్చింది. హెల్ ప్లస్, ఎక్స్‌ప్రెస్ హెల్త్ ప్లస్ అనే రెండు విభాగాల్లో మొత్తం 3 పథకాలను అందిస్తుంది. టాటా ఏఐజీ, బజాజ్ అలియాంజ్ సంస్థలతో భాగస్వామ్యంతో ఈ ప్లాన్లు అమలు చేస్తోంది. 16 నుంచి 65 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్నవారు ఈ పథకంలో చేరడానికి అర్హులు. సంవత్సరానికి ఒకేసారి ప్రీమియం చెల్లించే వెసులుబాటు ఉంది. తక్కువ ప్రీమియంతో ఎక్కువ కవరేజీ ఇందులో పొందవచ్చు. ఒక వ్యక్తికి రూ.755 పెట్టుబడితో రూ.15 లక్షల వరకు బీమా కవరేజ్ లభిస్తుంది. వాహనాల డ్రైవర్లు, గిగ్ వర్కర్లకు ఈ ప్రమాద బీమా ప్లాన్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

### హెల్త్ ప్లస్ ఆప్షన్ 1

ఈ ప్లాన్ రూ.5 లక్షల బీమాను అందిస్తుంది. ప్రమాదశాత్తూ మరణించినా లేదా శాశ్వత అంగవైకల్యం సంభవించినా కుటుంబానికి పూర్తి సాయం అందుతుంది. దీనికి వార్షిక ప్రీమియం రూ.355 మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది.

### హెల్త్ ప్లస్ ఆప్షన్ 2

ఈ ప్లాన్ తీసుకున్న వ్యక్తికి రూ.10 లక్షల బీమా కవరేజ్ లభిస్తుంది. వార్షిక ప్రీమియం రూ.555 మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది. బీమా తీసుకున్న వ్యక్తి మరణిస్తే కుటుంబానికి రూ.10 లక్షలు అందుతుంది. ఇక హెల్త్ ప్లస్ ఆప్షన్ 3 ఎంచుకుంటే రూ.15 లక్షల బీమా అందుతుంది. దీని ప్రీమియం రూ.755గా ఉంది.

### ఎలా తీసుకోవాలి..?

మీ దగ్గర్లోని పోస్టాఫీసుల ద్వారా ఈ పాలసీ తీసుకోవచ్చు. ఇక ఇక పోస్టల్ శాఖ సేవింగ్ అకౌంట్ ఉన్నవారు ఇండియన్ పోస్ట్ వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. ఇక పోస్టల్ శాఖ ఉద్యోగిని సంప్రదించి కూడా పాలసీ తీసుకోవచ్చు.

## యూపీఐ యాప్స్ వాడేవారికి బ్యాడ్ న్యూస్.. త్వరలో మారనున్న రూల్స్.. బాదుడే బాదుడు




యూపీఐ యాప్స్ వాడేవారికి బ్యాడ్‌న్యూస్. యూపీఐ లావాదేవీలను పర్యవేక్షించే నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా త్వరలోనే కొత్త రూల్స్‌ను అమల్లోకి తెచ్చేందుకు ప్రయత్నాలు చేస్తోంది. యూపీఐ ట్రాన్సాక్షన్లలో మోసాలను అరికట్టే దిశగా కొన్ని రూల్స్‌ను తీసుకొచ్చేందుకు కసరత్తులు చేస్తోంది. వాటి వివరాలు ఇలా.. డిజిటల్ లావాదేవీలు సులువుగా నిర్వహించుకునేందుకు ప్రతీఒక్కరూ యూపీఐ యాప్‌లు వాడుతున్నారు. బ్యాంకులు కూడా ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాల్సిందిగా కస్టమర్లను ప్రోత్సహిస్తున్నాయి. బ్యాంకులు తమ డిజిటల్ ఫ్లాట్‌ఫామ్స్‌లో యూపీఐ ద్వారా పేమెంట్స్ చేసే ఆప్షన్ తీసుకురాగా.. ఇక మార్కెట్లో గూగుల్ పే, ఫోన్ పే, క్రెడ్, పేటీఎం అమెజాన్ పే, మోబిక్విక్ లాంటి అనేక యాప్స్ సర్వీసులు అందిస్తున్నాయి. బ్యాంకింగ్ యాప్స్ కంటే ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎం లాంటి యాప్స్‌నే ఎక్కువమంది వాడుతున్నారు. దేశంలో ప్రతీ ఏడాది యూపీఐ లావాదేవీలు పెరుగుతూనే ఉన్నాయి. దీంతో యూపీఐ లావాదేవీలకు సంబంధించి ఆర్బీఐ ఆదేశాలతో నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(%చీూజ×%) పలు మార్పులు తీసుకొస్తోంది. త్వరలో మరికొన్ని మార్పులను అమలు చేసేందుకు సిద్ధమవుతోంది. వాటి గురించి తెలుసుకుందాం.

### రానున్న కొత్త నియమాలు ఇవే

ప్రస్తుతం యూపీఐ లావాదేవీలకు సంబంధించి ఎలాంటి ఛార్జీలు విధించడం లేదు. క్రెడిట్ కార్డు ద్వారా చేసే పేమెంట్స్‌కు మాత్రమే ఛార్జీలు వసూలు చేస్తున్నారు. భవిష్యత్తులో డెబిట్ కార్డు, బ్యాంక్ అకౌంట్, క్రెడిట్ కార్డుల ద్వారా చేసే లావాదేవీలకు ఛార్జించే విధించే అవకాశాన్ని పరిశీలిస్తున్నారు. రూ.2 వేలకు మంచి చేసే లావేదేవీలపై ఛార్జీలు విధించనున్నారని తెలుస్తోంది. అయితే ఛార్జీలు తక్కువగా ఉండే ఛాన్స్ ఉంది. కొత్త ఏడాదిలో ఈ నిర్ణయాన్ని అమల్లోకి తెచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి . ఇది అమల్లోకి వస్తే యూపీఐ వినియోగదారులపై భారం పడనుంది

### ఓటీపీ వెరిఫికేషన్

రూ.50 వేలపైన చేసే లావాదేవీలకు ఓటీపీ ధృవీకరణ తప్పనిసరి చేయనున్నారు. ప్రస్తుతం మనం యూపీఐ పిన్ ఎంటర్ చేసి లావాదేవీలు చేసుకుంటున్నాం. కానీ మోసపూరిత లావాదేవీలను అరికట్టేందుకు రూ.50 వేలకు మించి చేసే ట్రాన్సక్షన్లకు ఓటీపీ వెరిఫై చేయాల్సి ఉంటుంది. దీని వల్ల యూపీఐ ఫ్లాట్‌ఫామ్స్‌లో పెద్ద మొత్తంలో లావాదేవీలు జరుపాలంటే ఓటీపీ ధృవీకరించాల్సి ఉంటుంది.

## సడెన్‌గా మారిన బంగారం ధరలు.. ఒక్కసారిగా రూ.6 వేలు డౌన్.. రేట్లు ఇప్పుడిలా..




బంగారం ధరలు మెల్లమెల్లగా శాంతిస్తున్నాయి. మొన్నటివరకు పెరగ్గా.. ఈ వారంలో తగ్గుతూ వస్తున్నాయి. న్యూ ఇయర్ వస్తుండటంతో బంగారం కొనుగోలు చేయలనుకునేవారికి ఇది శుభపరిణామం. ఇక సంక్రాంతి వస్తుండటంతో గోల్డ్ కొనుగోలు చేసేవారికి ఇది గుడ్ న్యూస్ అని చెప్పవచ్చు. ప్రస్తుతం రేట్లు ఇలా.. గత కొద్దిరోజులుగా భారీగా పెరుగుతూ వస్తోన్న బంగారం ధరలు ఒక్కసారి కుప్పకూలాయి. సోమవారం నుంచి వరుసగా భారీగా పతనమవుతూ వస్తోన్నాయి. రోజురోజుకు గోల్డ్, వెండి రేట్లు డౌన్ అవుతూ వస్తోన్నాయి. గత వారంలో భారీగా పెరిగిన ధరలు.. ఈ వారంలో ఒక్కసారిగా ధమాల్ అవ్వుతుండటంతో కొనుగోలుదారులకు ఊరట కలిగినట్లయింది. రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధం ముగియనుందనే వార్తలతో బంగారం రేట్లు తగ్గుముఖం పడుతూ వస్తోన్నాయి. ఈ వారంలో మరింతగా బంగారం ధరలు తగ్గే అవకాశాలు కనిపిస్తున్నాయి.

### రెండు రోజుల్లో రూ.6 వేల పతనం

సోమవారం, మంగళవారం వరుసగా రెండు రోజులు బంగారం ధరలు భారీగా తగ్గుముఖం పట్టాయి. రెండు రోజుల్లో బంగారం రేటు ఏకంగా రూ.6 వేలు పడిపోయింది. హైదరాబాద్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల ప్యూర్ గోల్డ్ ప్రస్తుతం రూ.1,36,200 వద్ద కొనసాగుతోంది. ఇక 22 క్యారెట్ల బంగారం ధర రూ.5700 ఈ రెండు రోజుల్లో తగ్గింది. దీంతో ప్రస్తుతం రూ.1,24,850 వద్ద కొనసాగుతోంది. చెన్నైలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారంపై రూ.5450 తగ్గగా.. ప్రస్తుతం రూ. 1,37,460 వద్ద కొనసాగుతోంది. ఇక 22 క్యారెట్ల ధరపై రూ.5 వేలు తగ్గింది. దీంతో ప్రస్తుతం దీని ధర రూ.1,26,000 వద్ద కొనసాగుతోంది. ఇక బెంగళూరులో కూడా ఇవే ధరలు కొనసాగుతున్నాయి. అటు ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం రూ.1,36,350 వద్ద కొనసాగుతుండగా.. 22 క్యారెట్ల ధర రూ.1,25,000గా ఉంది.

## జస్ట్ మూడు నిమిషాల్లోనే ఆర్టీసీ టికెట్ బుకింగ్.. వాట్సప్‌లో ఈ ఒక్క నెంబర్ ఉంటే చాలు..



జస్ట్ మూడే మూడు నిమిషాల్లో మీరు వాట్సప్ ద్వారా ఆర్టీసీ బస్సుల్లో టికెట్ బుక్ చేసుకోవచ్చు. టికెట్ కోసం రిజర్వేషన్ కౌంటర్‌కు వెళ్లాల్సిన అవసరం లేదు. వేరే వెబ్‌సైట్లు ఏమీ ఓపెన్ చేయాల్సిన అవసరం కూడా లేదు. మీరు రోజూ వాడే వాట్సప్ ద్వారా ఆర్టీసీ టికెట్లు బుక్ చేసుకోండిలా.. ఒకప్పుడు ఆర్టీసీ బస్సుల్లో టికెట్ బుక్ చేసుకోవాలంటే బస్టాండ్లలోని రిజర్వేషన్ కౌంటర్‌కు వెళ్లాల్సి వచ్చేది. అక్కడ గంటల కొద్ది క్యూలైన్లలో వెయిట్ చేయాల్సి వచ్చేది. ఆ తర్వాత టెక్నాలజీని ఆర్టీసీ అందుబాటులోకి తీసుకురావడంతో ఆర్టీసీ అధికారిక వెబ్‌సైట్ ద్వారా టికెట్లు బుక్ చేసుకునే అవకాశం అందుబాటులోకి వచ్చింది. ప్రస్తుతం ఆర్టీసీ బస్సుల్లో టికెట్లు బుక్ చేసుకునేందుకు ఆర్టీసీ వెబ్‌సైట్‌నే కాకుండా అబీ బస్, రెడ్ బస్ లాంటి అనేక ఫ్లాట్‌ఫామ్స్ అందుబాటులోకి వచ్చాయి. వీటి ద్వారా నిమిషాల్లోనే ఏ బస్సులో అయినా టికెట్ బుక్ చేసుకుని ప్రయాణం చేయవచ్చు. ప్రయాణానికి 60 రోజుల ముందుగానే మీరు టికెట్ బుకింగ్ చేసుకునే వెసులుబాటు ఉంది. అయితే ఇప్పుడు వేరే వేరే వెబ్‌సైట్లు ఓపెన్ చేయకుండానే వాట్సప్ ద్వారా సింపుల్‌గా ఏపీఎస్‌ఆర్టీసీ బస్సుల్లో టికెట్ బుకింగ్ చేసుకోవచ్చు. అదెలానో చూద్దాం.

### వాట్సప్ ద్వారా టికెట్ బుక్ చేసుకోండిలా..

ఏపీ ప్రభుత్వం వాట్సప్ గవర్నెన్స్‌ను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. దీని ద్వారా ప్రజలు వాట్సప్ ద్వారానే అన్నీ ప్రభుత్వ సేవలు ఈజీగా పొందవచ్చు. ప్రభుత్వ ధృవీకరణ పత్రాలతో పాటు దేవాలయాల్లో దర్శన టికెట్లు, పర్యాటక ప్రదేశాల ఎంట్రీ టికెట్లు, ఆర్టీసీ బస్సుల్లో టికెట్ల బుకింగ్ చేసుకోవచ్చు. వాట్సప్ ద్వారానే పేమెంట్ చేసి ఆర్టీసీ బస్సుల్లో అత్యంత సులువుగా రిజర్వేషన్ చేసుకోవచ్చు. కేవలం మూడు నిమిషాల్లోనే టికెట్ బుకింగ్ చేసుకోవచ్చు.

### ఎలానో చూడండి

మన మిత్ర వాట్సప్ గవర్నెన్స్ నెంబర్ 95523 00009 మీ ఫోన్‌లో సేవ్ చేసుకోండి %-% ఫోన్‌లో వాట్సప్ ఓపెన్ చేసి ఆ నెంబర్‌కు హాయ్ అని మెస్సేజ్ పెట్టండి -ఆర్టీసీ సేవలను ఎంచుకుని టికెట్ బుకింగ్ ఆప్షన్ ఎంచుకోండి -ఎక్కడ నుంచి ఎక్కడికి వెళ్లాలనుకుంటున్నారనే వివరాలు ఎంటర్ చేయండి -ప్రయాణం తేదీని సెలక్ట్ చేసుకోండి -బస్సు, సీటును ఎంచుకుని పేమెంట్ చేయండి -బుకింగ్ వివరాలు మీకు వాట్సప్ మెస్సేజ్ ద్వారా అందుతాయి -ఆ వివరాలు చూపించి ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించవచ్చు

## ఇది దేశంలోనే అత్యంత చౌకైన ఆటోమేటిక్ 7-సీటర్ కారు.. బెస్ట్ మైలేజీ



తక్కువ ధరల్లో లభించే ఈ కారులో ఆరు ఎయిర్‌బ్యాగులు, %ూడీూ, జుదీణ%లను కలిగి ఉంది. అంతేకాదు ఇది మారుతి ఎర్టిగా, కియా కారెన్స్, మహీంద్రా బొలెరో నియో, మారుతి ఈకో కార్లలతో పోటీపడుతుంది. బడ్జెట్‌లో 7-సీటర్.. మీరు నగర డ్రైవింగ్ కోసం సరసమైన, సౌకర్యవంతమైన ఏడు సీట్ల ఆటోమేటిక్ కారు కోసం చూస్తున్నట్లయితే, రెనాల్ట్ ట్రైబర్ మంచి ఎంపిక కావచ్చు. ఇది ప్రస్తుతం భారతదేశంలో అత్యంత సరసమైన 7 సీట్ల ఆటోమేటిక్ %వీూఎ%గా పరిగణిస్తున్నారు. దీని తక్కువ ధర, మంచి ఇంధన ఆర్థిక వ్యవస్థ, సులభమైన డ్రైవింగ్ చిన్న, మధ్యతరగతి కుటుంబాలకు గొప్ప ఎంపికగా నిలుస్తాయి. దీని ఆటోమేటిక్ గేర్‌బాక్స్ ముఖ్యంగా నగర ట్రాఫిక్‌లో సహాయపడుతుంది. దీని లక్షణాలను పరిశీలిద్దాం.

రెనాల్ట్ ట్రైబర్ ధర ఎందుకు తక్కువగా ఉంది?

రెనాల్ట్ ట్రైబర్ ధర దాదాపు రూ.5.76 లక్షల (ఎక్స్-షోరూమ్) నుండి ప్రారంభమవుతుంది. ఇది బడ్జెట్ విభాగంలో అత్యంత సరసమైన 7-సీటర్‌గా నిలిచింది. దీని ఆటోమేటిక్ %ూమీ% వేరియంట్ దాదాపు రూ.8.39 లక్షల నుండి ప్రారంభమవుతుంది. ఈ ధర వద్ద 7 సీట్లు, ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్‌ను పొందడం మారుతి ఎర్టిగా, కియా కారెన్స్ కంటే చాలా సరసమైనదిగా ఉంటుంది. బడ్జెట్‌లో విశాలమైన కుటుంబ కారు కోసం చూస్తున్న వారికి ఇది గొప్ప ఎంపిక.

ఇంజిన్, పనితీరు, మైలేజ్:

రెనాల్ట్ ట్రైబర్ 1.0-లీటర్, 3-సిలిండర్ పెట్రోల్ ఇంజిన్‌తో పనిచేస్తుంది. ఇది దాదాపు 72 %ూూ% పవర్, 96 %చీఎ% టార్క్ ఉత్పత్తి చేస్తుంది. ఈ ఇంజిన్ దాని మృదువైన డ్రైవింగ్‌కు ప్రసిద్ధి చెందింది. రోజువారీ నగర డ్రైవింగ్‌కు సరైనది. ఇది మాన్యువల్, ఏఎంటీ ఆటోమేటిక్ ఎంపికలలో లభిస్తుంది. ఇంధన ఆర్థిక వ్యవస్థ పరంగా ట్రైబర్ దాదాపు 17 నుండి 20 కిమీ/లీ వరకు అందిస్తుంది. ఇది ఈ విభాగంలో 7-సీట్ల కారుకు చాలా మంచిది. రెనాల్ట్ ట్రైబర్ 8-అంగుళాల టచ్‌స్క్రీన్, ఆండ్రాయిడ్ ఆటో, ఆపిల్ కార్‌ప్లే, వెనుక %ూజ% వెంట్స్, క్రూయిజ్ కంట్రోల్, పార్కింగ్ సెన్సార్లు వంటి ముఖ్యమైన లక్షణాలను అందిస్తుంది. భద్రత పరంగా ఇది ఆరు ఎయిర్‌బ్యాగులు, %ూడీూ, జుదీణ%లను కలిగి ఉంది. ఇది మారుతి ఎర్టిగా, కియా కారెన్స్, మహీంద్రా బొలెరో నియో, మారుతి ఈకోలతో పోటీపడుతుంది. కానీ ధర పరంగా ట్రైబర్ ముందుంది. బడ్జెట్‌లో 7-సీట్ల ఆటోమేటిక్ కారు కోసం చూస్తున్న వారికి రెనాల్ట్ ట్రైబర్ ఒక గొప్ప కారు.

# విశ్వ బంధువే.. కానీ ఒంటరి!



మార్చి 10 నాటి బీజేపీకి సంబంధించిన ఒక సోషల్ మీడియా పోస్టులో ఇలా ఉంది. భారత ఇమేజ్‌ను ప్రధాని మోదీ ప్రపంచ స్థాయికి తీసుకెళ్తున్నారని, అనన్యసామాన్యమైన గ్లోబల్ గుర్తింపుతో భారతదేశాన్ని ఆయన నడిపిస్తున్నారని, మోదీకి 20కి పైగా ప్రతిష్టాత్మక అంతర్జాతీయ పురస్కారాలు లభించడం ఆయన నాయకత్వానికే కాదు, ప్రపంచ వేదికపై 140 కోట్ల మంది భారతీయులకు దక్కిన గౌరవమని ఆ పోస్టులో బీజేపీ రాసుకొచ్చింది. సంక్షిప్తంగా చెప్పాలంటే.. మోదీ ప్రపంచవ్యాప్తంగా మిత్రులను, పురస్కారాలను, ప్రశంసలను సంపాదించి, వివిధ దేశాల ప్రభుత్వాధినేతలతో సమావేశమవడం, ఫొటోలు దిగడం ద్వారా 140 కోట్ల మంది భారతీయులు గర్వపడే పనిచేశారని, తద్వారా ప్రపంచ యవనికపై ప్రతి భారతీయుడి గౌరవం ఇనుమడించిందని, మోదీ విదేశీ పర్యటనలు, అక్కడ ఆయన చేసే కార్యక్రమాల పట్ల భారతీయులు గర్వపడాలన్నది ఆ పోస్ట్ సారాంశం. సరిగ్గా రెండు నెలల తర్వాత మే 10న 55 ఏండ్ల కిందటి ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. విదేశీ శక్తులతో భారత ప్రధాని ఎలా వ్యవహరించాలో హిందూ జాతీయవాదులకు తెలియజేయడమే ఈ వీడియో ప్రధాన ఉద్దేశం. 'మూణ్నాలుగు వేల మైళ్ల దూరంలో ఉన్న ఏ దేశమైనా సరే వర్ణాధిపత్యం ఆధారంగా భారతీయులకు ఆదేశాలిచ్చే కాలం చెల్లింది' అని 1971లో అమెరికా అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్‌కు నాటి ప్రధాని ఇందిరాగాంధీ చెప్పిన సందేశం ఆ వీడియోలో ఉంది. అమెరికా, చైనా హెచ్చరికలను సైతం ధిక్కరించి పాకిస్థాన్ విభజనకు కారణమైన యుద్ధాన్ని ఇందిరాగాంధీ ఎలా కొనసాగించారన్న విషయాన్ని మోదీ విమర్శకులు ఈ వీడియోలో ప్రముఖంగా చూపించారు.

మే 10న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత ప్రధాని మోదీకి అత్యంత ఇబ్బందికరమైన పరిణామాల్లో ఒకదాన్ని సృష్టించారు. భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణను భారత్ కంటే ముందు ప్రకటించడమే కాదు, కాల్పుల విరమణ ఘనత తనదేనని కూడా ట్రంప్ చెప్పారు. అది కూడా వాణిజ్యం నిలిపివేస్తాననే బెదిరింపుల ద్వారా ఇరు దేశాలను ఒప్పించానని ఆయన పేర్కొన్నారు. మోదీ హయాంలో భారత స్థాయి పెరుగుదలను హిందూ జాతీయవాద సంస్థలు రాజకీయ లబ్ధి కోసం బాగా ఉపయోగించుకున్నాయి. 2023లో అవిశ్వాస తీర్మానంపై పార్లమెంట్‌లో చర్చ సందర్భంగా భారతదేశంపై అంతర్జాతీయంగా నమ్మకం పెరిగిందని మోదీ స్వయంగా చెప్పారు. తత్ఫలితంగా భారతీయుల్లోనూ విశ్వాసం పెరిగిందని ఆయన అన్నారు. 2024లో ప్రధాని మోదీ జోక్యం కారణంగా రష్యా-ఉక్రెయిన్ యుద్ధం కొంతకాలం ఆగిందని, తద్వారా భారతీయ విద్యార్థులను తరలించేందుకు వీలు కలిగిందని బీజేపీ నేతలు ప్రకటించారు. అయితే, భారత్-పాకిస్థాన్ యుద్ధాన్ని ఆపివేసిన ఘనత తనదేనని ట్రంప్ ప్రకటించడంపై సోషల్ మీడియాలో ఎన్నో మీమ్స్ పేలాయి. వీటిని లక్షల మంది షేర్ చేశారు కూడా. భారతదేశ విధానాలు, నిర్ణాయక స్వాతంత్ర్యంపై ప్రశ్నించే అవకాశాన్ని ఈ ఘటన విపక్షాలకు కల్పించింది మోదీ హయాంలో భారత్ విశ్వబంధుగా ఎదిగిందని బీజేపీ ప్రచారం చేసుకున్నప్పటికీ, ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి తర్వాత మోదీ మిత్రులు లేనివాడిగా, ఒంటరిగా కనిపించారు. పలు దేశాలు, కూటములు ఉగ్రదాడిని ఖండించి, భారతదేశానికి సంఘీభావం ప్రకటించాయి. కానీ, పాకిస్థాన్ పేరెత్తకుండా ఉగ్రవాదులకు ఆశ్రయం ఇస్తున్నట్టు ఆరోపించాయి. 2014 నుంచి ప్రధాని మోదీ 151 విదేశీ పర్యటనలు చేశారని, 72 దేశాలను సందర్శించారని, అమెరికాను పది సార్లు సందర్శించారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే పేర్కొన్నారు. అయినప్పటికీ, మోదీ ప్రభుత్వ విదేశాంగ విధానం కారణంగా మన దేశం ఒంటరిగా మిగిలిపోయిందని ఖర్గే విమర్శించారు.

ట్రంప్ తన మిత్రుడని మోదీ గతంలో స్వయంగా ప్రకటించారు. మతపరమైన వివక్ష, మైనారిటీల అణచివేత లాంటి సున్నితమైన భారతదేశ ఆంతరంగిక వ్యవహారాల్లో ట్రంప్ తక్కువగా జోక్యం చేసుకుంటారని కేంద్ర పాలకులు భావించారు. కానీ, అందుకు విరుద్ధంగా జాతీయ భద్రత, అంతర్జాతీయ వ్యవహారాల్లో వైఖరి వంటి ఎంతో ముఖ్యమైన విషయాల్లో మోదీని ట్రంప్ ఇరుకునపెట్టారు. ట్రంప్ ఉగ్రవాదానికి సహజ వ్యతిరేకి అని భారత హిందూ జాతీయవాదులు భావించారు. ట్రంప్ ముస్లిం వ్యతిరేక ప్రచారాన్ని చూసి వారు అలా భావించి ఉండొచ్చు. అయితే, ట్రంప్ మాత్రం భారత్‌కు కొరుకుడుపడని విధంగా పాకిస్థాన్‌కు ఎక్కువ విలువిచ్చారు. భారత ప్రధాన శత్రువు పాక్ సైన్యాధిపతి అసిమ్ మునీర్‌తో కలిసి ఆయన భోజనం కూడా చేశారు. అయితే, ఈ ఒంటరితనం కాలక్రమేణా మరింత స్పష్టమైంది. ఐరాస భద్రతా మండలి సభ్యులను ఒప్పించడానికి అఖిలపక్ష బృందాలను కేంద్రం పంపినప్పటికీ పాక్‌ను తాలిబన్ ఆంక్షల కమిటీ చైర్మన్, కౌంటర్ టెర్రరిజం కమిటీ వైస్ చైర్మన్‌గా ఎన్నిక కాకుండా ఆపడంలో భారత్ విఫలమైంది. పాకిస్థాన్‌ను ఉగ్రవాద సంస్థలకు ఆశ్రయం ఇస్తున్న దేశంగా ప్రపంచ ముందు ఒంటరిని చేయలేకపోయింది. బదులుగా భారతదేశమే ఒంటరిగా నిలిచినట్టు కనిపిస్తున్నది. భారత్ అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ ఐఎంఎఫ్, ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంక్‌ల నుంచి పాక్ భారీగా రుణాలను పొందింది. ఉగ్రవాదులకు ఆశ్రయం ఇస్తున్నందుకు పాక్‌ను ప్రపంచవ్యాప్తంగా ఒంటరిని చేయాలని భారత్ భావించింది. కానీ, వాస్తవానికి భారతే ఒంటరైంది. రష్యా నుంచి ముడిచమురు కొనుగోలు విషయంలో పశ్చిమ దేశాల ఆంక్షలను ధిక్కరించడం వల్ల మొదలైన టారిఫ్ యుద్ధం మోదీ-ట్రంప్ బంధాన్ని మరింత సంక్లిష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఆగస్టులో చైనాతో మోదీ స్నేహం చేయాల్సి వచ్చింది. అయితే, గత కొన్నేండ్లుగా భారత హిందూ జాతీయవాదులకు దేశీయ కథనాలు అల్లడంలో చైనాయే ప్రధాన ముడిసరుకుగా ఉన్న విషయం విదితమే. అమెరికా, చైనా వంటి ప్రపంచ శక్తులు మాత్రమే కాదు, ఇతర దేశాలు కూడా భారత్‌ను కాదని పాక్‌కు గట్టి మద్దతుగా నిలిచాయి. మోదీ ప్రభుత్వం ఎప్పటినుంచో చెప్తున్నట్టు గ్లోబల్ సౌత్ గొంతుకగా మారడంలో కూడా భారత్ విఫలమైంది. ఇజ్రాయెల్-గాజా యుద్ధం ప్రపంచ సమస్యగా మారుతున్న సమయంలో దృఢమైన పాలస్తీనా అనుకూల వైఖరి చైనా గ్లోబల్ సౌత్ గొంతుకగా మారడానికి దోహదపడింది. మరోవైపు భారతదేశం తన సాంప్రదాయ పాలస్తీనా అనుకూల వైఖరి నుంచి దూరం జరిగి ఇజ్రాయెల్‌తో సన్నిహిత సంబంధాలను నెరిపింది.

ఇజ్రాయెల్ ఆర్థిక మంత్రి బెజాలెల్‌ను భారత్‌కు ఆహ్వానించడాన్ని సెప్టెంబర్ 9న కేరళ ముఖ్యమంత్రి పినరాయి విజయన్ తీవ్రంగా ఖండించారు. బెజాలెల్‌ను రైట్ వింగ్ తీవ్రవాదిగా, ఇజ్రాయెల్ ఆక్రమణ, విస్తరణవాద ఎజెండాకు ప్రధాన కారకుడిగా విజయన్ వర్ణించారు. గాజాలో మారణహోమం జరుగుతున్న సమయంలో నెతన్యాహు సర్కారుతో ఒప్పందాలు కుదుర్చుకోవడం పాలస్తీనా పట్ల భారత చారిత్రక సంఘీభావానికి తీరని ద్రోహం చేయడమేనని విమర్శించారు. పాలస్తీనా సమస్యకు న్యాయమైన, శాశ్వత శాంతి మార్గం అన్వేషించకుండా ఇజ్రాయెల్‌తో సైనిక, భద్రత, ఆర్థిక సంబంధాలను కొనసాగించడం నీచమని దుయ్యబట్టారు. పశ్చిమ ఆసియాలోని ముస్లిం మెజారిటీ దేశాల పట్ల ఇజ్రాయెల్ వైఖరి భారత్-ఇజ్రాయెల్ దోస్తీకి ఒక కారణమని హిందూ జాతీయవాదులు అనుకోవచ్చు. కానీ, 21వ శతాబ్దంలోనే అత్యంత దారుణమైన మారణహోమం జరుగుతున్న సమయంలో ఆయుధాలు, సాంకేతిక ఒప్పందాలు చేసుకోవడమనేది అన్ని సిద్ధాంతాలను కాలరాయడమే. మోదీ ప్రభుత్వం విదేశాంగ విధాన ప్రాధాన్యాల్లో జాతీయ భద్రత, పొరుగు దేశాలకు అగ్ర పీఠం ఉంటుందని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ గతంలో చెప్పారు. 2019 స్వాతంత్ర్య దినోత్సవ ఉపన్యాసంలో మోదీ కూడా ఇదే అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. ఉగ్రవాదులకు ఆశ్రయమిచ్చేవారిని, ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే వారిని, ఉగ్రవాదాన్ని ఎగుమతి చేసేవారిని ప్రపంచం ముందు దోషులుగా నిలబెట్టేందుకు భారత్ అన్ని శక్తులను ఏకం చేయాల్సిన అవసరం ఉన్నదని ఆయన పేర్కొన్నారు. సరిహద్దు భద్రత, ఉగ్రవాదంపై పోరు తమ సర్కారు తొలి ప్రాధాన్యమని కూడా అన్నారు. అయితే, వేగంగా మారుతున్న ఈ ప్రపంచంలో భారత శక్తిని మోదీ సర్కారు అతిగా అంచనా వేసిందా? అన్నది ఇక్కడ ప్రశ్న.

### 2025 నాటికి దక్షిణాసియాలో భారత ప్రభావం చాలా తగ్గిపోయింది.

షేక్ హసీనాకు భారత్ మద్దతివ్వడం, ఆమె భారత్‌లో ఏడాదిపాటు ఆశ్రయం పొందడం కారణంగా బంగ్లాదేశ్‌తో సంబంధాలు దాదాపుగా దిగజారాయి. మయన్మార్‌తో సరిహద్దును పంచుకునే మణిపూర్, నాగాలాండ్, మిజోరం రాష్ట్రాల్లో ఫ్రీ మూవ్‌మెంట్ రెజీమ్ (ఎఫ్ఎంఆర్)ను పరిమితం చేయడం, సరిహద్దు వెంబడి కంచె వేయడం, పౌరసత్వంపై విచారణలు వంటి విధానాల మూలంగా మయన్మార్‌తో సంబంధాలు సంక్లిష్టంగా మారాయి. మాల్దీవులు, శ్రీలంకల సంబంధాల విషయంలో భారత్‌కు చైనా తీవ్రంగా పోటీ ఇస్తున్నది. 2015లో రాజ్యాంగ సంక్షోభం తర్వాత నేపాల్‌తోనూ సంబంధాలు క్షీణించాయి. సరిహద్దు వివాదంతో పాటు ప్రపంచవ్యాప్తంగా చైనా ప్రభావం పెరుగుతున్న కారణంగా డ్రాగన్‌తో మళ్లీ మళ్లీ వివాదాలు తలెత్తుతున్నాయి. దక్షిణాసియాలో సమన్వయం కోసం సార్క్‌కు ప్రత్యామ్నాయంగా భారతదేశం సమర్థవంతమైన మరో కూటమిని నిర్మించలేకపోయింది. అయితే చైనా-పాక్-బంగ్లాదేశ్ కూటమిగా ఏర్పడుతున్న సంకేతాలు వెలువడుతున్నాయి. దక్షిణాసియా, మధ్య ఆసియా, ఆఫ్రికాలో చైనా విస్తరణకు బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ (బీఆర్ఐ) సహాయపడుతున్నది. బ్రిక్స్‌లో చైనా ఆధిపత్య శక్తిగా ఉద్భవించింది. చైనాను ఎదుర్కొనేందుకు భారత్ చేసిన క్వాడ్ లాంటి ప్రయత్నాలు ఇంకా ఫలితాలివ్వలేదు. భారత్, ఇజ్రాయెల్, యూఏఈలతో కూడిన ఐ2యూ2 గ్రూప్‌పై సమయం, శక్తి, వనరులను ఇండియా పెట్టుబడిగా పెడుతున్నది. అయితే, ఆర్థిక, సాంకేతిక అంశాల్లో మాత్రమే సహకారం అందిస్తూ, భద్రతా సంబంధిత అంశాలను మినహాయించడం ద్వారా ఇది ప్రారంభమైంది. కరీబియన్ దేశాలతో సంబంధాలను మరింత పెంచుకునేందుకు భారత్ ప్రయత్నిస్తున్నది. అయితే 2025 సెప్టెంబర్‌లో చేపట్టిన ఇంటర్నేషనల్ సోలార్ అలయన్స్ ఇండియా-మిడిల్ ఈస్ట్-యూరప్ ఎకనామిక్ కారిడార్ (ఐఎంఈసీ) వంటి భారత సొంత ప్రయత్నాలు చైనా బీఆర్ఐతో పోలిస్తే చాలా తక్కువనే చెప్పాలి. భారతీయులు తనకు మరో అవకాశమిచ్చారని, ఈ అవకాశం భారత్‌ను విశ్వగురును చేస్తుందని 2019 లోక్‌సభ విజయం తర్వాత గుజరాత్‌లో జరిగిన ఒక ర్యాలీలో మోదీ అన్నారు. క్రమంగా భారత్ తనను తాను విశ్వబంధుగా ప్రచారం చేసుకున్నది. 2023 స్వాతంత్ర్య దినోత్సవ ఉపన్యాసంలో భారత్ గ్లోబల్ సౌత్ గొంతుకగా మారుతున్నదని మోదీ చెప్పారు. ఒక నెల తర్వాత 2023 సెప్టెంబర్ 18న మోదీ పార్లమెంట్‌లో భారతదేశం విశ్వబంధుగా స్థానం సంపాదించుకోవడం గర్వకారణమని, యావత్ ప్రపంచం భారతదేశాన్ని మిత్రుడిగా చూస్తున్నదని తనకు

### తానుగా కితాబిచ్చుకున్నారు.

నిస్సందేహంగా భారత్ జీ20 సదస్సుకు అధ్యక్షత వహించడం గుర్తించదగిన విజయమే. ఆఫ్రికన్ యూనియన్ (ఏయూ)ని శాశ్వత సభ్యుడిగా చేర్చడంతోపాటు గ్లోబల్ సౌత్ గొంతుకగా మారేందుకు భారత్ నిబద్ధతను ప్రదర్శించింది. అయితే, ఇజ్రాయెల్-గాజా, రష్యా-ఉక్రెయిన్ యుద్ధాలు, గ్లోబల్ వార్మింగ్‌ను తీవ్రతరం చేసిన నష్టానికి పశ్చిమ దేశాలు ప్రపంచానికి పరిహారం ఇవ్వడానికి నిరాకరించడం వంటి కీలక అంశాల పట్ల ఎలాంటి వైఖరిని తీసుకోలేకపోవడం భారతదేశ 'విశ్వబంధు' బ్రాండింగ్‌కు ఏమాత్రం సరితూగలేదు. ఐరాస భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కోసం అంతర్జాతీయ మద్దతును కూడగట్టడంలో భారత్ విఫలమవడమూ ఆశ్చర్యం కలిగించలేదు.

## ఉల్లిపాయలను నేరుగా తినడం ఇష్టం లేదా..? అయితే వాటితో టీ ఇలా తయారు చేసి తాగండి.. ఎన్నో లాభాలు కలుగుతాయి..!



ఉల్లిపాయలను మనం రోజువారి ఆహారంలో భాగంగా తింటూనే ఉంటాం. ఉల్లిపాయలను మనం రోజూ కూరల్లో లేదా వివిధ రకాల వంటల్లో వేస్తుంటాం. దీని వల్ల వంటలకు చక్కని రుచి వస్తుంది. ఉల్లిపాయలను కొందరు రోజూ పచ్చిగానే తింటుంటారు. అయితే ఉల్లిపాయలు ఘాటుగా ఉంటాయి కనుక కొందరు పచ్చిగా తినేందుకు ఇష్టపడరు. పైగా ఉల్లిపాయలను తింటే నోరు వాసన వస్తుంది. కనుక ఉల్లిపాయలను తినేందుకు కొందరు ఇష్టపడరు. అయితే ఉల్లిపాయలతో టీ తయారు చేసి తాగవచ్చు. దీంతో అనేక లాభాలు కలుగుతాయి. ఉల్లిపాయలను పచ్చిగా తింటే ఎలాంటి లాభాలు కలుగుతాయో, దీంతో టీ తయారు చేసి తాగినా కూడా అలాంటి లాభాలే కలుగుతాయి. పైగా ఘాటుదనం కాస్త తగ్గుతుంది. నోరు కూడా వాసన రాదు. కనుక ఉల్లిపాయల టీని ఎవరైనా సరే తాగవచ్చు. దీంతో అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

### సీజనల్ వ్యాధులకు చెక్..

ఉల్లిపాయల టీని పలు సంప్రదాయ వైద్య విధానాల్లో ఔషధంగా కూడా ఉపయోగిస్తారు. ఇది గొంతు సమస్యలను తగ్గిస్తుంది. దగ్గు నుంచి ఉపశమనం లభించేలా చేస్తుంది. ఉల్లిపాయల్లో క్వర్సెటిన్, ఇతర యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి కనుక ఇవి యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ వైరల్ గుణాలను కలిగి ఉంటాయి. ఇవి ఇన్ ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తాయి. దీంతో సీజనల్ వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. దగ్గు, జలుబు వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఉల్లిపాయల్లో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తాయి. దీని వల్ల శరీరం ఇన్‌ఫెక్షన్లు, వ్యాధులకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. దీంతో రోగాల నుంచి త్వరగా బయట పడవచ్చు.


### జీర్ణ వ్యవస్థకు..

ఉల్లిపాయల్లో ఉండే క్వర్సెటిన్ యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటుంది కనుక శరీరంలోని తీవ్రమైన వాపులు సైతం తగ్గిపోతాయి. ముఖ్యంగా కీళ్ల నొప్పులు, ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. కీళ్ల నొప్పులు, వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఉల్లిపాయల టీ సహజసిద్ధమైన ఎక్స్ పెక్టోరెంట్ గా పనిచేస్తుంది. ఇది గొంతు, ఊపిరితిత్తులలో ఉండే కఫాన్ని తొలగిస్తుంది. దీని వల్ల ఛాతి పట్టేయడం, ముక్కు దిబ్బడ వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. బ్రాంకైటిస్ తగ్గుతుంది. ఉల్లిపాయల టీ జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. అజీర్తిని తగ్గిస్తుంది. ఈ టీ ప్రీ బయోటిక్ ఆహారంగా కూడా పనిచేస్తుంది. దీని వల్ల జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. జీర్ణ సమస్యలు రాకుండా చేస్తుంది.

### ఎలా తయారు చేయాలి..?

బీపీ ఉన్నవారికి ఉల్లిపాయల టీ ఎంతో మేలు చేస్తుంది. ఉల్లిపాయల్లో ఉండే క్వర్సెటిన్, సల్ఫర్ సమ్మేళనాలు రక్త నాళాలను ప్రశాంతంగా మారుస్తాయి. దీంతో బీపీ నియంత్రణలో ఉంటుంది. గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది. ఇక ఉల్లిపాయల టీని ఎలా తయారు చేయాలో చూద్దాం. ఇందుకు గాను 1 మీడియం సైజ్ ఉల్లిపాయ, 2 నుంచి 3 కప్పుల నీళ్లు, కొన్ని అల్లం ముక్కలు, 2 టీస్పూన్ల తేనె, కొద్దిగా నిమ్మరసం తీసుకోవాలి. ఉల్లిపాయను చిన్న ముక్కలుగా కట్ చేయాలి. పాత్రలో నీటిని పోసి అందులో ఉల్లిపాయ, అల్లం ముక్కలు వేసి నీటిని బాగా మరిగించాలి. స్టవ్‌ను సిమ్‌లో పెట్టి నీళ్లను 10 నుంచి 15 నిమిషాల పాటు మరిగించిన తరువాత ఆ నీళ్లను వడకట్టి అందులో తేనె, నిమ్మరసం కలపాలి. దీంతో ఉల్లిపాయల టీ రెడీ అవుతుంది. దీన్ని గోరు వెచ్చగా ఉన్నప్పుడు తాగేయాలి. ఈ టీని రోజూ ఒక కప్పు మోతాదులో తాగుతున్నా చాలు, అనేక లాభాలు కలుగుతాయి.

# చార్యపాము చావలే!



పడగ నలిగింది కానీ
కక్ర విరగలే పాము చావలే
సరిహద్దుల ఆవల
వీలు చూసుకొని బుస కొడుతున్నది!
మన దురదృష్టమేమంటే
చిత్రమేమంటే పాములు పట్టేవాడు
పాము ఆడించినట్లు ఆడుతున్నాడు
ఇక్కడే పుటి ఇక్కడే పెరిగినా
ఈ మట్టి వాసన అతనికబ్బలే!
అతనిప్పుడు ఏమైనా కావచ్చు
అవకాశం వచ్చింది కదా అని
ప్రాంతాన్ని తల తాకట్టు పెడితే
చరిత్రహీనుల లిస్టులో చేరిపోతాడు!
అరుదైన అవకాశం దొరికినప్పుడైనా
చెట్టంత ఆదర్శంగా ఎదగాలి
పోరు నేలలో మొలకెత్తిన బిడ్డలు
ఎన్నడూ లొంగుబాటును సహించరు
ఈ రోజు నీ మాట చెల్లుబాటు కావచ్చు
చరిత్రకారులకు ఆధారాలతో చిక్కిపోతావు
పాము కుక్క ఎన్నటికీ ఒకటి కాదు
దానికి పగ తప్ప విశ్వాసం ఉండదు
నువ్వు ఎన్ని పాలు తాగించినా
నీవే కాదు ఎవరినైనా
కాటు వేయడం దాని సహజ లక్షణం!
ఇది నీకు పరీక్షా కాలం
నీవు నిటారుగా నిలబడని రోజు
జాతి మొత్తం దుమ్మెత్తి పోస్తుంది!!

## ఎండు మిర్చిని తినవచ్చా..? వీటితో ఎలాంటి లాభాలు కలుగుతాయి..? ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి..?



ఎండు మిర్చిని మనం రోజూ వంటల్లో వేస్తూనే ఉంటాం. వీటితో కూరలు, పచ్చళ్లు చేస్తుంటారు. చారు, రసం వంటి వాటి తయారీలోనూ ఎండు మిర్చిని ఉపయోగిస్తారు. పులిహోరలో వేసే ఎండు మిర్చి ఎంతో రుచిగా ఉంటుంది. ఘాటు కావాలని కోరుకునే వారు ఎండు మిర్చిని ఎక్కువగా తింటుంటారు. ఎండు మిర్చి వేయడం వల్ల వంటకాలకు చక్కని రుచి, రంగు, వాసన వస్తాయి. అయితే ఎండు మిర్చి మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ఎండు మిర్చిలో క్యాప్సెయిసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది మనల్ని ఆరోగ్యంగా ఉంచడంలో, రోగాలను నయం చేయడంలో సహాయం చేస్తుంది. ఎండు మిర్చిని ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక లాభాలు కలుగుతాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. వీటిని తింటుంటే పలు వ్యాధులు నయం అవుతాయని అంటున్నారు.

### బరువు తగ్గేందుకు..

ఎండు మిర్చిలో అధికంగా ఉండే క్యాప్సెయిసిన్ కారణంగా బరువు తగ్గాలనుకునే వారికి ఎంతో మేలు చేస్తుంది. క్యాప్సెయిసిన్ వల్ల శరీరం వేడెక్కి మెటబాలిజం పెరుగుతుంది. దీంతో క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు త్వరగా కరిగిపోతుంది. ఫలితంగా అధిక బరువు వేగంగా తగ్గుతారు. ఆకలి నియంత్రణలో ఉంటుంది. ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. అధిక బరువును తగ్గించుకోవాలని చూస్తున్నవారు ఎండు మిర్చిని తింటుంటే ప్రయోజనం ఉంటుంది. ఎండు మిర్చిలో ఉండే క్యాప్సెయిసిన్ కారణంగా నొప్పి నివారిణిగా పనిచేస్తుంది. కనుక ఎండు మిర్చిని తింటే శరీరంలోని నొప్పులు తగ్గుతాయి. ముఖ్యంగా కండరాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది.

### కొలెస్ట్రాల్ స్థాయిలకు..

ఎండు మిర్చిని ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. ట్రై గ్లిజరైడ్ స్థాయిలు తగ్గుతాయి. దీని వల్ల రక్త నాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. గుండె జబ్బులు రాకుండా చూసుకోవచ్చు. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. గుండె సంబంధిత వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ఎండు మిర్చిలో విటమిన్ సి కూడా అధిక మొత్తంలో ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌లా పనిచేస్తుంది. రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. దీని వల్ల ఇన్‌ఫెక్షన్లు తగ్గిపోతాయి. తెల్ల రక్త కణాల ఉత్పత్తి పెరుగుతుంది. వ్యాధుల నుంచి బయట పడవచ్చు. ఎండు మిర్చిలో విటమిన్ సితోపాటు కెరోటినాయిడ్స్, ఫ్లేవనాయిడ్స్ అనే యాంటీ ఆక్సిడెంట్లు కూడా అధికంగానే ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. ప్రాణాంతక వ్యాధులు రాకుండా రక్షిస్తాయి. ఎండు మిర్చిని తీసుకోవడం వల్ల జీర్ణ వ్యవస్థకు రక్త సరఫరా మెరుగు పడుతుంది. దీని వల్ల జీర్ణ రసాలు ఉత్పత్తి అవుతాయి. దీంతో తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. అజీర్తి తగ్గుతుంది.

### జాగ్రత్తలు తప్పనిసరి..

100 గ్రాముల ఎండు మిర్చిలో 318 క్యాలరీల శక్తి ఉంటుంది. పిండి పదార్థాలు 57 గ్రాములు, ఫైబర్ 25 గ్రాములు, ప్రోటీన్లు 12 గ్రాములు, కొవ్వులు 17 గ్రాములు ఉంటాయి. అలాగే విటమిన్లు సి, బి6, ఎలతోపాటు ఐరన్, పొటాషియం వంటి పోషకాలు కూడా అధిక మొత్తంలో ఉంటాయి.

# చూచిరాత.. మెదడుకు మేత!



చూచిరాత అనేది ఒకప్పుడు స్కూల్స్‌లో సర్వసాధారణ విషయం. రోజూ తెలుగు, ఇంగ్లిష్ అవసరమైతే హిందీ చూచిరాత పిల్లలకు హోమ్‌వర్క్‌లో భాగంగా ఉండేది. పరీక్షలో తక్కువ మార్కులు వచ్చినా, క్లాస్ అల్లరి చేసినా ప్రశ్నలకు జవాబులను పదిసార్లో, ఇరవైసార్లో చూసి రాయమనడం శిక్షగా ఉండేది. ఇది తెలియకుండానే పిల్లలను పాఠాలు నేర్చుకునేటట్లు చేసేది. ఇప్పుడు పరిస్థితి మారింది. నోట్ పుస్తకాల స్థానంలో ఫోన్ నోట్స్, ట్యాబ్‌లు వచ్చేశాయి. పిల్లలు రోజూ కాపీ రైటింగ్ రాయడం అనేది తగ్గిపోయింది. దీని ప్రభావం పిల్లలు నేర్చుకోవడంపై పడుతున్నది. పెద్దల మాట చద్దన్నం మూట అన్నట్లుగానే చేత్తో రాయడం అనేది నేర్చుకునే ప్రక్రియను పరిపుష్టం చేస్తుంది. స్మార్ట్‌ఫోన్‌లు, డిజిటల్ టెక్నాలజీతో అలవాటు పడిన ఈ రోజుల్లో చేతితో రాసే పద్ధతి పాతదిగా అనిపించవచ్చు. తరగతిలో నోట్స్ చేతితో రాసుకోవడం మంచిదని అనేక పరిశోధనలు చెబుతున్నాయి. చిన్నపిల్లలకు చేతితో రాయడం నేర్పించడం చాలా అవసరం. ఇటీవల సైంటిస్టులు చేతితో రాయడం వల్ల కలిగే ప్రయోజనాలను తెలుసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. అవి ఇలా ఉన్నాయి. గుర్తించడం సులభం.. ఫ్రాంటియర్స్ ఇన్ సైకాలజీలో ప్రచురితమైన ఒక అధ్యయనం ప్రకారం విద్యార్థులు చేతితో నోట్స్ రాసుకున్నప్పుడు వారి మెదడులోని మోటార్, విజువల్, సెన్సరీ, మెమొరీకి సంబంధించిన భాగాలు ఎక్కువ పని చేస్తున్నాయి. మన చేతి వేళ్లు అక్షరాలను రాసేటప్పుడు మెదడులోని వివిధ భాగాలు చురుకుగా పనిచేస్తాయి. దీంతో అక్షరాలను గుర్తించడం, వాటిని గుర్తుపెట్టుకోవడం సులభం అవుతుంది. బుర్రలో కసరత్తు.. కంప్యూటర్‌లో టైప్ చేసేటప్పుడు, మనం కేవలం లెక్చరర్ చెప్పింది వినకుండా టైప్ చేస్తాం. అప్పుడు మనం విన్న సమాచారాన్ని మెదడులో ప్రాసెస్ చేయడం తక్కువగా ఉంటుంది. చేతితో రాసేటప్పుడు ప్రతి పదాన్ని రాయడం కష్టం. దానివల్ల మనం ముఖ్యమైన పాయింట్లను మాత్రమే ఎంచుకొని వాటిని మనకు ఇప్పటికే తెలిసిన విషయాలతో పోల్చి రాసుకుంటాం. ఇలా చేయడం వల్ల మనం కొత్త విషయాలను సులభంగా అర్థం చేసుకోగలుగుతాం. వేళ్ల కదలిక.. చేతితో రాసేటప్పుడు, మన వేళ్లు అక్షరాలను రాసేటప్పుడు, ప్రతి అక్షరానికి ఒక ప్రత్యేకమైన కదలిక అవసరం.

## ఇండిగో C E O రాజీనామా..! ఆయన ప్లేస్‌లో సంస్థను నడిపించేది ఎవరంటే?



భారతదేశంలోని అతిపెద్ద విమానయాన సంస్థ ఇండిగో సీఈఓ పీటర్ ఎల్బర్స్ తన పదవికి రాజీనామా చేశారు. గత మూడు నెలలుగా ఎదురైన కార్యకలాపాల సమస్యల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. తాత్కాలికం గా రాహుల్ భాటియా సంస్థ నిర్వహణ బాధ్యతలు చేపడతారు. భారతదేశంలోని అతిపెద్ద విమానయాన సంస్థ ఇండిగో సీఈఓ పీటర్ ఎల్బర్స్ మంగళవారం తన పదవికి రాజీనామా చేశారు. గత మూడు నెలలుగా ఎయిర్‌లైన్ కార్యకలాపాల్లో ఎదురైన సమస్యల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. కంపెనీ విడుదల చేసిన ప్రకటన ప్రకారం కొత్త సీఈఓని నియమించే వరకు ఎయిర్‌లైన్ మేనేజింగ్ డైరెక్టర్ రాహుల్ భాటియా సంస్థ నిర్వహణ బాధ్యతలను చేపడతారు. ఇండిగోను నిర్వహిస్తున్న సంస్థ ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ చైర్మన్ విక్రమ్ సింగ్ మెహతా మాట్లాడుతూ.. కంపెనీ సంస్కృతిని బలోపేతం చేయడం, కార్యాచరణ సామర్థ్యాన్ని మెరుగుపరచడం, వినియోగదారులకు మరింత విశ్వసనీయమైన సేవలను అందించడం లక్ష్యంగా రాహుల్ భాటియా తిరిగి బాధ్యతలు చేపడుతున్నారని తెలిపారు.

### 4,500 విమానాలు రద్దు

గత డిసెంబర్ మొదటి వారంలో ఇండిగో దాదాపు 4,500 విమానాలను రద్దు చేయాల్సి వచ్చింది. పైలట్ డ్యూటీ సమయాలకు సంబంధించిన ప్రభుత్వ నిబంధనలను పాటించడంలో సమస్యలు తలెత్తడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. దీంతో ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి ఎయిర్‌లైన్ క్షమాపణలు చెప్పింది. ఈ సంఘటన భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న విమానయాన రంగంలో పోటీ పరిస్థితులపై కూడా చర్చకు దారి తీసింది. ఇండిగోలో అతిపెద్ద వాటాను ఇంటర్‌గ్లోబ్ ఎంటర్‌ప్రైజెస్ కలిగి ఉంది. డిసెంబర్ నాటికి ఈ సంస్థకు ఇండిగో ఆపరేటర్ అయిన ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్‌లో సుమారు 35.69 శాతం వాటా ఉంది.

### షేర్ మార్కెట్‌లో పెరుగుదల

సీఈఓ రాజీనామా వార్తల మధ్య కూడా కంపెనీ షేర్లు పెరుగుదల నమోదు చేశాయి. ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ లిమిటెడ్ షేర్లు బీఎస్ఈలో 3.46 శాతం లేదా రూ.146.45 పెరిగి రూ.4,382.45 వద్ద ముగిశాయి. ట్రేడింగ్ సమయంలో షేర్ ధర రూ.4,475.25 వరకు పెరిగింది. నిపుణుల ప్రకారం.. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు తగ్గడం, యుద్ధ ఉద్రిక్తతలు తగ్గవచ్చని డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యల కారణంగా విమానయాన రంగ షేర్లకు మద్దతు లభించిందని చెబుతున్నారు.

## మహిళలకు అదిరిపోయే శుభవార్త.. ష్యూరిటీ లేకుండా 10లక్షల వరకు లోన్.. ఇలా చేస్తే చాలు!



కేంద్ర ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రధాన మంత్రి ముద్ర యోజన పథకం ద్వారా రూ.10 లక్షల వరకు ష్యూరిటీ లేని రుణాలను అందిస్తోంది. సొంత వ్యాపారం ప్రారంభించాలనుకునే లేదా విస్తరించాలనుకునే మహిళలకు ఇది గొప్ప అవకాశం. శిశు, కిషోర్, తరుణ్ లోన్ల ద్వారా ఎలాంటి పూచీకత్తు లేకుండా సులభంగా రుణాలు పొందవచ్చు. కాబట్టి దరఖాస్తు ప్రక్రియ, అవసరమైన పత్రాల ఏమిటో తెలుసుకోండి. ఒకప్పుడంటే మహిళలు కేవలం ఇంటికి మాత్రమే పరిమితమయ్యేవారు. కానీ ఇప్పుడు పురుషులతో సమానంలో అన్ని రంగాల్లో వాళ్లు కూడా రానిస్తున్నారు. పురుషులకు తాము కూడా తక్కువేమి కాదని నిరూపిస్తున్నారు.ఈ నేపథ్యంలో వారిని మరింత ఆర్థికంగా బలపరిచేందుకు కేంద్ర ప్రభుత్వం సరికొత్త నిర్ణయం తీసుకుంది. ప్రధాన మంత్రి ముద్ర యోజన పథకంతో మహిళల ఆర్థిక ఎదుగుదలకు తోల్పడుతుంది. ఈ పథకం కింద సొంత వ్యాపారం పెట్టుకోవాలనుకునే మహిళలకు కేంద్ర ప్రభుత్వం రూ.10లక్షల వరకు ష్యూరిటీ లేని రుణాలను అందిస్తోంది. కాబట్టి ఈ పథకం కింద ఎలా రుణాలు పొందాలి.. దీనికి ఎలా దరఖాస్తు చేసుకోవాలో పూర్తి సమాచారం తెలుసుకుందాం. ప్రధాన మంత్రి ముద్ర యోజన పథకం ప్రధాన లక్ష్యం ఏమిటంటే స్వయం ఉపాధిని ప్రోత్సహించడం. అంటే ఈ పథకంలో ఉన్న పెద్ద వెసులుబాటు ఏమిటంటే మీరు ఎలాంటి ష్యూరిటీ లేకుండా లోన్ పొందవచ్చు. మహిళా వ్యవస్థాపకులను ప్రోత్సహించడానికి, ముఖ్యం ప్రభుత్వం దీనిని మూడు వర్గాలుగా విభజించింది అవేంటంటే, శిశు లోన్, కిషోర్ లోన్, తరుణ్ లోన్

**మూడు వర్గాలుగా లోన్ విభజన**

శిశు లోన్: ఇది కొత్తగా వ్యాపారాన్ని ప్రారంభించాలనుకునే వారికి లేదా చాలా చిన్న స్థాయిలో ఉన్న వ్యాపారుల కోసం ఉద్దేశించబడింది దీనికి కింద రూ. 50,000 వరకు రుణం పొందవచ్చు.

కిషోర్ లోన్: వ్యాపారాన్ని ఇప్పటికే ప్రారంభించి, దానిని మరికొంత విస్తరించాలనుకునే వారికి ఈ లోన్ ఇస్తారు. దీనికి కింద రూ. 50,000 నుండి రూ. 5 లక్షల వరకు రుణం పొందచ్చు.

తరుణ్ లోన్: ఎవరైనా వ్యాపారం స్టార్ట్ చేసి బాగా నడుస్తుంటే దాన్ని పెద్ద ఎత్తున విస్తరించడానికి లేదా ఆధునీకరించడానికి ఈ లోన్ ఇస్తారు. ఈ పథకం కింద రూ. 5 లక్షల నుండి రూ. 10 లక్షల వరకు రుణం పొందచ్చువు.

**మహిళలకు ప్రత్యేక ప్రయోజనాలు**

ఈ ముద్ర పథకం కింద మహిళా దరఖాస్తుదారులకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుంది. అనేక బ్యాంకులు, ఆర్థిక సంస్థలు మహిళా వ్యవస్థాపకులకు 0.25% నుండి 0.50% వరకు ప్రత్యేక వడ్డీ రేటు రాయితీలను కూడా అందిస్తాయి. అంతేకాకుండా, రుణ ప్రక్రియ కూడా చాలా సులభం, గ్రామీణ, పట్టణ ప్రాంతాల మహిళలు దీని నుండి ఎక్కువ ప్రయోజనం పొందవచ్చు.

ఏ ప్రయోజనం కోసం రుణం పొందవచ్చు?

మీ ఆసక్తిని బట్టి మీరు ఏదైనా చిన్న వ్యాపారానికి దరఖాస్తు చేసుకోవచ్చు, టైలరింగ్ లేదా బోటిక్ షాప్, లేదా బ్యూటీ పార్లర్ లేదా సెలూన్ , టిఫిన్ సర్వీస్ లేదా ఊరగాయ-తాటి వ్యాపారం, చేతిపనులు, కుటీర పరిశ్రమలు, కిరాణా దుకాణం లేదా ఏదైనా చిన్న తయారీ యూనిట్ ఇలా మీరు ఏ వ్యాపారం పెట్టుకోవాలి అన్న ముద్ధ పథకం కింద లోన్ పొందచ్చు. దరఖాస్తు చేయాలి?

## ఏటీఎంలు వాడేవారికి గుడ్ న్యూస్.. ఇక నుంచి రూ.10, రూ.20, రూ.50 నోట్లు కూడా విత్ డ్రా.. ఎలానో చూడండి..



చిన్న విలువ నగదు డిమాండ్‌ను నోట్లు, నాణేల కలయిక ద్వారా తీర్చవచ్చని కేంద్ర ప్రభుత్వం రాజ్యసభలో ప్రకటించింది. ఈ మేరకు కేంద్ర ఆర్థికశాఖ సహాయమంత్రి పంకజ్ చౌదరి కీలక ప్రకటన చేశారు. ఏటీఎంల ద్వారా చిన్న కరెన్సీ నోట్ల విత్ డ్రాపై ప్రకటన చేశారు. ఏటీఎంలలో ప్రస్తుతం రూ.500, రూ.200, రూ.100 నోట్లు వస్తున్నాయి. అన్నింటికంటే రూ.500 నోట్లు ఎక్కువగా వస్తున్నాయి. అయితే పెద్ద నోట్లను మాత్రమే ఏటీఎం నుంచి విత్ డ్రా చేసుకునే వెసులుబాటు ఉండగా.. చిన్న నోట్లను ఉపసంహరించుకునే సదుపాయం ఇప్పటివరకు అందుబాటులో లేదు. అయితే త్వరలో ఏటీఎం నుంచి రూ.10, రూ.20, రూ.50 లాంటి చిన్న నోట్లను కూడా విత్ డ్రా చేసుకోవచ్చు. ఈ విధానాన్ని ప్రవేశపెట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం పైలట్ ప్రాజెక్టుగా సాంప్రదాయ ఏటీఎంల నుంచి చిన్న విలువ కలిగిన నోట్లను పంపిణీ చేసే కార్యక్రమం మోదలైందని రాజ్యసభలో కేంద్ర ఆర్థికశాఖ సహాయమంత్రి పంకజ్ చౌదరి తెలిపారు. దేశంలో చిన్న నోట్ల కొరత లేదని స్పష్టం చేశారు.

### తగినంతగా అందుబాటులో..

పార్లమెంట్‌లో ఓ ప్రశ్నకు పంకజ్ చౌదరి సమాధానమిస్తూ.. దేశంలో చిన్న నోట్ల కొరత లేదని, తగినంతగా అందుబాటులో ఉన్నాయని చెప్పారు. రూ.10, రూ.20, రూ.50 చిన్న విలువ కలిగిన నోట్లు ఇప్పటికే తగినంత సంఖ్యలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రూ.500, రూ.100, రూ.200 నోట్లు ఏటీఎంల నుంచి ఎక్కువగా వస్తున్నాయి. వీటి ద్వారా ఏదైనా కొనుగోలు చేయాలంటే చిల్లర సమస్య ఏర్పడుతుంది. ఇక ప్రజలు ఆన్‌లైన్‌లో ఎక్కువగా చెల్లింపులు చేయడం వల్ల చిన్న నోట్ల కొరత ఏర్పడుతుంది. అయితే దీనికి చెక్ పెట్టేందుకు ఏటీఎంల నుంచి చిన్న నోట్లను కూడా పంపిణీ చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. చిల్లర సమస్యను అధిగమించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు పంకజ్ చౌదరి స్పష్టం చేశారు. ప్రస్తుతం ప్రత్యేక చిన్న విలువ డిస్పెన్సర్లు పరీక్షించబడుతున్నాయని, ఇవి ప్రజలు నేరుగా చిన్న కరెన్సీ నోట్లను విత్ డ్రా చేసుకోవడానికి సహాయపడుతుందన్నారు. ప్రజలను ఏటీఎంల నుంచి ఈ విధానంలో చిల్లర పొందగలుగుతారని పేర్కొన్నారు.

### ఎన్ని నోట్లు ఉన్నాయంటే..?

చిన్న కరెన్సీ నోట్లు ఎన్ని అందుబాటులో ఉన్నాయనే దానిపై కేంద్ర ప్రభుత్వ రాజ్యసభలో వివరాలు వెల్లడించింది. ఫిబ్రవరి 26 వరకు కేంద్ర బ్యాంకు రూ.439.4 కోట్ల విలువైన రూ.10 నోట్లు సరఫరా చేయగా.. రూ.193.7 కోట్ల రూ.20 నోట్లు, రూ.130 కోట్ల రూ.50 నోట్లు సరఫరా చేసినట్లు తెలిపింద. ఇక గత ఆర్థిక సంవత్సరంలో రూ.180 కోట్ల రూ.10 నోట్లు, రూ.150 కోట్ల రూ.20 నోట్లు సరఫరా చేయగా.. ఇక రూ.300 కోట్ల రూ.50 నోట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పంపిణీ చేసినట్లు స్పష్టం చేసింది. వివిధ విలువల కరెన్సీలకు ఉన్న డిమాండ్‌ను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా క్రమం తప్పకుండా సమీక్షిస్తుందని, ఎన్ని నోట్లను ముద్రించాలో సిఫార్సు చేస్తుందని పేర్కొంది.

## ఈపీఎఫ్‌వో ఉద్యోగులకు శుభవార్త.. త్వరలోనే రూ.7,500కి పెరగనుందా..? కేంద్రం నిర్ణయం..!

ఈపీఎఫ్‌వో పెన్షన్ పరిమితి పెంచాలనే డిమాండ్లు తీవ్రతరం అవుతున్నాయి. ప్రస్తుతం కనీస పెన్షన్ లిమిట్ రూ.వెయ్యిగా ఉంది. అయితే దీనిని రూ.7,500కు పెంచాలనే డిమాండ్లు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం త్వరలోనే పెంచుతుందని వార్తలు వినిపిస్తున్నాయి. కానీ ఇప్పటివరకు క్లారిటీ లేదు. ఈపీఎఫ్‌వో కనీస నెలవారీ పెన్షన్ ప్రస్తుతం రూ.వెయ్యిగా ఉండగా.. దీనిని పెంచాలనే డిమాండ్లు ఎప్పటినుంచో వినిపిస్తున్నాయి. ఉద్యోగ సంఘాలు కేంద్ర ప్రభుత్వంపై గత కొన్నేళ్లుగా ఈ విషయంపై ఒత్తిడి తీసుకొస్తున్నాయి. అంతేకాకుండా ఆందోళన కూడా చేపడుతూ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతూనే ఉన్నాయి. ఈపీఎస్-95 పథకం కింద కనీస పెన్షన్ రూ.వెయ్యిగా 2014లో నిర్ణయించారు. అయితే గత 11 ఏళ్లుగా ఇందులో ఎలాంటి మార్పులు చేయలేదు. పెరుగుతున్న ఖర్చులు, పెరుగుతున్న ద్రవ్యల్బణం, మెడికల్ ఖర్చులను దృష్టిలో పెట్టుకుని పెన్షన్ పరిమితిని పెంచాలని ఉద్యోగ సంఘాలు కోరుతున్నాయి. అందులో భాగంగా మార్చి 9వ తేదీ నుంచి 11వ తేదీ వరకు ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద నిరసన కార్యక్రమాలను చేపడుతున్నాయి. ఈ ఆందోళనల్లో పెద్ద సంఖ్యలో పెన్షనర్లు పాల్గొంటున్నారు. ఈపీఎస్-95 జాతీయ ఆందోలన కమిటీ ఆధ్వర్యంలో ఈ ఆందోళనలు జరుగుతున్నాయి.

### రూ.7,500కు పెంచాలని డిమాండ్

ప్రస్తుతం ఈపీఎఫ్‌వో కనీస నెలవారీ పెన్షన్ పరిమితి రూ.వెయ్యి ఉండగా.. ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల క్రమంలో రూ.7,500కు పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. దాదాపు 30 నుంచి 35 సంవత్సరాలుగా లక్షలాది మంది పెన్షనర్లు ఈపీఎఫ్‌వోకు విరాళాలు అందిస్తున్నారు. ప్రస్తుతం సగటు నెలవారీ పెన్షన్ రూ.1,171గా ఉంది. అయితే తమ రోజువారీ ఖర్చులను ఈ పెన్షన్ సరిపోవడం లేదని పెన్షనర్లు డిమాండ్ చేస్తున్నారు. అనేక ప్రభుత్వ పథకాలు చందాలు కూడా లేకుండా పెన్షన్ అందిస్తున్నాయని చెబుతున్నారు.






ప్రస్తుతం ఉన్న పెన్షన్ రిటైర్మెంట్ అయ్యాక వృద్ధాప ఖర్చులకు సరిపోవడం లేదని వాపోతున్నారు. ప్రస్తుతం ఉన్న ద్రవ్యోల్బణంతో పోలిస్తే పెన్షన్ సొమ్ము చాలా తక్కువగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీస పెన్షన్ పరిమితి రూ.7,500కు పెంచి మెరుగైన సామాజిక భద్రత లభిస్తుందని డిమాండ్ చేస్తున్నారు.

### డూ ఆర్ డై పేరుతో నిరసన

డూ ఆర్ డై పేరుతో ఉద్యోగ సంఘాలు ఈ నిరసన చేపడుతున్నాయి. వివిధ రాష్ట్రాల్లోని పెన్షనర్లు ఈ ఆందోళన కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. అనేక రాజకీయ పార్టీల ఎంపీలు కూడా ఈ నిరసనలకు మద్దతు తెలుపుతున్నారు. ఇక పెన్షన్ పరిమితి పెంచడంతో పాటు డియర్ నెస్ అలవెన్స్, కుటుంబ పెన్షన్, పెన్షనర్ల కుటుంబసభ్యులు ఉచిత ఆరోగ్య సంరక్షణ కోసం డిమాండ్ చేస్తున్నారు. నవంబర్ 4,2022న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం అర్హులైన ఉద్యోగులందరికీ అధిక పెన్షన్ ప్రయోజనాలు అందించాలని డిమాండ్ చేస్తున్నారు. 8.1 మిలియన్ల మంది పెన్షనర్లు తొమ్మిది ఏళు ్లగా పెన్షన్ లిమిట్ పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. కానీ ప్రభుత్వం నుంచి క్లారిటీ రావడం లేదు.

## FDI నిబంధనల్లో సడలింపు! ఇక చైనా కంపెనీలకు తలుపులు తెరిచినట్టేనా?



ప్రధాని మోదీ అధ్యక్షతన కేంద్ర క్యాబినెట్ ఖీణ× నిబంధనల్లో కీలక మార్పులు చేసింది. 2020లో భూ సరిహద్దు దేశాల పెట్టుబడులకు తప్పనిసరి అనుమతి విధానాన్ని (ప్రెస్ నోట్-3) సడలించింది. దీనివల్ల చైనా వంటి దేశాల కంపెనీలు భారతీయ సంస్థలతో జాయింట్ వెంచర్‌లు ఏర్పాటు చేయడానికి సులభతరం అవుతుంది. IBC, కార్పొరేట్ చట్టాల్లో సవరణలకూ ఆమోదం లభించింది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (FDI) నిబంధనల్లో కీలక మార్పులు చేశారు. ఈ నిర్ణయంతో భారతదేశంతో భూ సరిహద్దు పంచుకునే దేశాల నుంచి వచ్చే పెట్టుబడులకు కొంత ఉపశమనం లభించింది. ముఖ్యంగా చైనాకు చెందిన కంపెనీలు భారతీయ సంస్థలతో కలిసి జాయింట్ వెంచర్‌ల ద్వారా వ్యాపారం చేయడానికి మార్గం సుగమమైంది. 2020లో కోవిడ్ మహమ్మారి సమయంలో కేంద్ర ప్రభుత్వం ప్రెస్ నోట్-3 అనే విధానాన్ని అమలు చేసింది. దీని ప్రకారం భారత్‌తో భూ సరిహద్దు పంచుకునే దేశాల నుండి వచ్చే పెట్టుబడులకు తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతి అవసరం. దీనిని అవకాశవాద టేకోవర్లు లేదా భారతీయ కంపెనీలను విదేశీ సంస్థలు ఆక్రమించకుండా నిరోధించడానికి తీసుకువచ్చారు. అయితే ఇప్పుడు కేంద్రం ఆ నిబంధనల్లో కొంత సడలింపు ఇచ్చింది. దీని వల్ల చైనా సహా సరిహద్దు దేశాలకు చెందిన కంపెనీలు భారతీయ సంస్థలతో కలిసి పెట్టుబడులు పెట్టడానికి సులభతరం అవుతుంది. ఇప్పటికే కొన్ని భారతీయ కంపెనీలు చైనా సంస్థలతో జాయింట్ వెంచర్‌ల కోసం ఎదురుచూస్తున్నాయి.

### IBC, కార్పొరేట్ చట్టాల్లో మార్పులు

ఈ సమావేశంలో ప్రభుత్వం ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్‌రప్టసీ కోడ్‌కు సంబంధించిన సవరణలకూ ఆమోదం తెలిపింది. 2025లో తీసుకురాబోయే సవరణల ద్వారా దివాలా ప్రక్రియను మరింత సులభతరం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. అలాగే కార్పొరేట్ చట్టాల సవరణ బిల్లుకూ క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ప్రస్తుతం చైనా భారత్‌కు రెండవ అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉంది. 2024-25లో భారత్ నుంచి చైనాకు ఎగుమతులు 14.25 బిలియన్ డాలర్లు కాగా, 2023-24లో ఇది 16.66 బిలియన్ డాలర్లుగా ఉంది. మరోవైపు చైనా నుంచి దిగుమతులు 113.45 బిలియన్ డాలర్లకు పెరిగాయి. దీంతో రెండు దేశాల మధ్య వాణిజ్య లోటు కూడా పెరిగింది. 2023-24లో ఇది సుమారు 85 బిలియన్ డాలర్లు ఉండగా, 2024-25లో 99.2 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్-జనవరి కాలంలో భారత్ చైనాకు ఎగుమతులు 15.88 బిలియన్ డాలర్లు, దిగుమతులు 108.18 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి.

## తెలుగు రాష్ట్రాలకు మరో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్.. రేపే ప్రారంభం.. రూట్, టైమింగ్స్ ఇవే..



తెలుగు రాష్ట్రాల రైల్వే ప్రయాణికులకు శుభవార్త. ఏపీ, తెలంగాణకు

రైల్వేశాఖ మరో అమృత్ భారత్ రైలు ప్రకటించింది. ఇది తమిళనాడు నుంచి కేరళ మీదుగా ఏపీ, తెలంగాణకు సర్వీసులు అందించనుంది. ఈ నెల 11వ తేదీన దీనిని ప్రారంభించనున్నారు. ఈ మేరకు ప్రకటన వచ్చింది. తెలుగు రాష్ట్రాల రైల్వే ప్రయాణికులకు తీపికబురు. ఈ మేరకు రైల్వేశాఖ శు భవార్త అందించింది. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో అనేక అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు సర్వీసులు అందిస్తుండగా.. మరో రైలు సామాన్య ప్రయాణికుల కోసం ప్రవేశపెట్టేందుకు రెడీ అయింది. ఈ మేరకు రైలు ప్రారంభానికి ముహూర్తం కూడా ఫిక్స్ అయింది. ఈ కొత్త అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌ను మార్చి 11వ తేదీన ప్రారంభించనున్నట్లు రైల్వేశాఖ మంగళవారం ఓ ప్రకటన విడుదల చేసింది. అలాగే ఈ రైళ్ల టైమ్ షెడ్యూల్స్, ఏయే స్టేషన్లలో ఆగుతుంది? అనే వివరాలను కూడా ప్రకటించింది. వాటి వివరాలు ఏంటో ఒకసారి చూద్దాం.

**ఈ ప్రాంతాల మధ్య సర్వీసులు**

నాగర్ కోయిల్-చర్లపల్లి-నాగర్ కోయల్ మధ్య కొత్త అమృత్ భారత్ రైలు ప్రారంభించేందుకు రైల్వే బోర్డు అనుమతులు మంజూరు చేసినట్లు మార్చి 10వ తేదీన దక్షిణ మధ్య రైల్వే ఓ ప్రకటన విడుదల చేసింది. తమిళనాడులోని నాగర్ కోయిల్, హైదరాబాద్‌లోని చర్లపల్లి మధ్య ఈ రైలు సర్వీసులు అందించనుంది. బుధవారం ఈ రైలు ప్రారంభం కానుంది. నాగర్ కోయిల్-చర్లపల్లి(06357) రైలు బుధవారం 17.30 గంటలు నాగర్ కోయిల్ నుంచి బయల్దేరుతుంది. వల్లియూర్ స్టేషన్‌కు 18.20, తిరుణెవల్లికి రూ.19.35, కొవిల్ పట్టికి 20.33, సాతూర్‌కు 20.53కు, విరుదునగర్‌కు 21.53 గంటలకు, మధురైకు 22.40కు, దుండిగల్‌కు 23.43కు, తిరుచాచిపల్లి 01.40, తంజావూర్ 02.43, పాపనాశనంకు 03.05 గంటలకు, కుంభకోణంకు 03.18కు, చిదంబరంకు 5 గంటలు, విల్లుపురం జంక్షన్‌కు 06.55 గంటలకు, చెన్నై ఎగ్మోర్‌కు 09.55కు, సుళ్లూరుపేటకు 11.48కు, నెల్లూరుకు 13.18కు, ఒంగోలుకు 14.48కు, చీరాలకు 15.20కు, బాపట్లకు 15.35కు, తెనాలికి 16.48 గంటలకు చేరుకుంటుంది.

**నాలుగు రాష్ట్రాలకు కనెక్టివిటీ**

ఇక గుంటూరుకు 17.40 గంటలకు, సత్తెనపల్లికి 18.59 గంటలకు, మిర్యాలగూడకు 20.59 గంటలకు, నల్లగొండకు 21.29 గంటలకు చేరుకోనుంది. ఇక చర్లపల్లికి 23.45 గంటలకు చేరుకుంటుందని రైల్వేశాఖ తన ప్రకటనలో తెలిపింది. ఈ రైలు తెలంగాణ, ఏపీ, తమిళనాడు, కేరళ రాష్ట్రాలను కవర్ చేస్తోంది. దీంతో నాలుగు రాష్ట్రాల రైల్వే ప్రయాణికులకు ప్రయోజనం కలగనుంది. ఇందులో నాన్ ఏసీ స్లీపర్, జనరల్ క్లాసులు అందుబాటులో ఉంటాయి. సదూర ప్రాంతాలకు వెళ్లేవారికి ఇది సేవలు అందించనుంది. తక్కువ ధరతో వీటిల్లో ప్రయాణం చేయవచ్చు. ఇప్పటికే హైదరాబాద్ నుంచి రెండు అమృత్ భారత్ రైళ్లు ప్రయాణం చేస్తున్నాయి. ఇది మూడో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌గా చెప్పవచ్చు. అటు త్వరలో చర్లపల్లి-కామాఖ్య మధ్య మరో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ అందుబాటులోకి రానుంది. ఇప్పటికే రైల్వేశాఖ నుంచి ప్రకటన రాగా.. త్వరలోనే ప్రారంభించనున్నారని తెలుస్తోంది.



# తంగం చూపుల్లో తడిసి ముద్దయ్యేలా..!

శ్రీదేవి తనయురాలు తెరంగేట్రం అనగానే అటు బాలీవుడ్ లోనే కాదు సౌత్ లో కూడా ఆమె గురించి డిస్కషన్స్ పెట్టారు. 2018 లో దడక్ తో ఎంట్రీ ఇచ్చిన జాన్వి కపూర్ ఒక్కో సినిమా చేస్తూ ప్రేక్షకులకు దగ్గరవుతూ వచ్చింది. ఇక సౌత్ లో ఆమెకు ఉన్న క్రేజ్ చూసి ఎన్టీఆర్ దేవర సినిమాకు ఓకే చెప్పింది. తెలుగు తెర మీద జాన్వి అందాల ప్రదర్శన దేవర్ 1కు కలిసి వచ్చిందని చెప్పొచ్చు. ఇక దేవర 1 తర్వాత వెంటనే చరణ్ తో కూడా లక్కీ ఛాన్స్ పట్టేసింది. చరణ్ బుచ్చి బాబు కాంబో సినిమాలో జాన్వి కథానాయికగా నటిస్తుంది. వీటితో పాటు బాలీవుడ్ సినిమాలు కూడా చేస్తుంది. ఐతే దేవర తో సౌత్ ఆడియన్స్ ముఖ్యంగా తెలుగు ప్రేక్షకుల ప్రేమను రుచి చూసిన జాన్వి కపూర్ ఇక్కడే వరుస సినిమాలు చేయాలని చూస్తుంది. ఐతే సినిమాలతోనే కాదు తన ఫోటో షూట్స్ తో కూడా జాన్వి కపూర్ ఆడియన్స్ ని మెప్పిస్తుంది. చూపు తిప్పుకోలేని విధంగా జాన్వి అందాల జాతర తన ఫాలోవర్స్ కు స్పెషల్ ట్రీట్ అందిస్తుంది. లేటెస్ట్ గా అమ్మడు మరో క్రేజీ ఫోటో షూట్ తో జాన్వి అదరగొట్టేస్తుంది. లైట్ కలర్ డ్రస్ తో లూజ్ హెయిర్ వేసుకుని అలా తన ఓర చూపులతో మత్తుజల్లేస్తుంది అమ్మడు. అలా తనను చూస్తూ ఉండిపోవాల్సిందే అనేంతగా అమ్మడి లుక్స్ ఉన్నాయి. దేవరలో తంగం గా తన అందచందాలతో అదరగొట్టిన జాన్వి కపూర్ ఓ పక్క నటిగా తనని తాను ప్రూవ్ చేసుకుంటూనే మరోపక్క గ్లామర్ పరంగా తన స్ట్రెంగ్త్ చూపిస్తుంది. జాన్వి చేసే ఫోటో షూట్స్ కి సెపరేట్ ఫ్యాన్స్ ఉన్నారు. ఆమె గ్లామర్ షోకి పిచ్చెక్కిపోతున్న ఫాలోవర్స్ చాలామంది ఉన్నారు. తెలుగులో తంగం అదే మన జాన్వి ఫ్యాన్ ఫాలోయింగ్ ఎక్కువ కాగా కచ్చితంగా రాబోతున్న సినిమాలతో అమ్మడు మరింత క్రేజ్ తెచ్చుకుంటుందని చెప్పొచ్చు. ఈమధ్య తెలుగు సినిమాలు పాన్ ఇండియా వైడ్ గా సత్తా చాటుతున్న ఈ టైం లో జాన్వి కపూర్ కూడా ఇక్కడే ఎక్కువ ఫోకస్ చేయాలని చూస్తుంది. అటు సినిమాలు ఇటు ఫోటో షూట్స్ రెండు బ్యాలెన్స్ చేస్తూ జాన్వి దుమ్ముదులిపేస్తుంది.



# కేథరిన్ మూడ్ ఛేంజ్ అయినట్టుందే..!

కేథరిన్ థ్రెసా పరిచయం అవసరం లేదు. టాలీవుడ్ లో అగ్ర కథానాయకుల సరసన నటించింది ఈ బ్యూటీ. బన్ని సరసన %-%సరైనోడు%-% చిత్రంలో లేడీ ఎమ్మెల్యేగా చక్కని నటనతో ఆకట్టుకున్న కేథరిన్ థ్రెసా కెరీర్ లో నటించినవి కొన్ని సినిమాలే అయినా తనకంటూ నటిగా ప్రత్యేకమైన గుర్తింపును తెచ్చుకుంది. / బెల్లంకొండ సరసన %-%జయ జానకి నాయక%-% చిత్రంలో.. కళ్యాణ్ రామ్ సరసన -%బింబిసార - అనే పునర్జన్మల నేపథ్యంలోని ఫాంటసీ డ్రామాలో నటించింది. %-%మాచర్ల నియోజకవర్గం%-%లో నితిన్ సరసన నటించింది. కానీ వీటిలో బింబిసార మాత్రమే హిట్టు. ఇతర సినిమాలు తనకు కలిసి రాలేదు. చిరు వాల్తేరు వీరయ్యలోను ఈ బ్యూటీ కనిపించింది. కానీ ఇటీవల చాలా కాలంగా తెలుగు చిత్రసీమకు దూరమైంది. ప్రస్తుతం సోషల్ మీడియాల్లో అభిమానులకు చేరువగానే ఉన్న ఈ బ్యూటీ తాజా హోలి ఫోటోషూట్ వైరల్ అవుతోంది. కేథరిన్ కిల్లర్ హోలి లుక్ మతులు చెడగొడుతోంది. అందమైన థై స్లిట్ ఫ్రాకులో కేథరిన్ చెలరేగి ఫోజులిచ్చింది. ఈ ఫోటోషూట్ కి కేథరిన్ ఆసక్తికర క్యాప్షన్ ఇచ్చింది. ఒకటే డ్రెస్ కానీ..మల్టిపుల్ అంటూ ఆసమూడ్స్ క్తికర క్యాప్షన్ ని ఇచ్చింది. ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోషూట్ అంతర్జాలంలో వైరల్ గా మారింది. ఇటీవల సినిమాల్లేవ్ కాబట్టి కేథరిన్ ఆల్టర్నేట్ ఆదాయ మార్గాలను ఎంపిక చేసుకుంది. సోషల్ మీడియాల్లో నిరంతరం గ్లామరస్ ఫోటోషూట్లు షేర్ చేస్తూ ఫాలోవర్స్ ని పెంచుకుంటున్న కేథరిన్ ఇటీవల పాపులర్ రేస్ కోర్స్ (హార్స్ రైడింగ్) సంస్థతో డీల్ కుదుర్చుకుంది. అందుకు సంబంధించిన వీడియో ఇన్ స్టాలో షేర్ చేసింది కేథరిన్.






# ట్రెడిషినల్ లుక్స్ తోనే భాగ్యశ్రీ హై గ్లామర్ ట్రీట్



తెలుగు సినిమా రంగంలో తన ప్రత్యేకమైన అందంతో యువత హృదయాలను గెలుచుకున్న భాగ్యశ్రీ బోర్సే, తాజాగా మరోసారి తన సోషల్ మీడియాలో ప్రత్యేకమైన లుక్స్ తో ఆకట్టుకుంటోంది. గుండెల్ని తాకే ఎరుపు డ్రెస్ లో భాగ్యశ్రీ చూపిన స్టిల్ ప్యూర్ మ్యాజిక్ అని చెప్పొచ్చు. ఈ ఫోటోల్లో ఆమె చూపులు, చిరునవ్వు నెటిజన్లను మంత్రముగ్ధులను చేశాయి. / భాగ్యశ్రీ కెరీర్ హిందీ చిత్రం యారియాన్ 2 ద్వారా ప్రారంభమైంది. ఆ తర్వాత తెలుగులో హరీష్ శంకర్ దర్శకత్వంలో రూపొందిన మిస్టర్ బచ్చన్ చిత్రంతో పరిచయం అయింది. ఈ చిత్రంలో భాగ్యశ్రీ తన గ్లామర్ ప్రెజెన్స్‌తో యూత్‌ని బాగా ఆకర్షించింది. అయితే ఈ సినిమా ఆశించిన విజయం సాధించకపోయినప్పటికీ ఆమె అందానికి ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్ తగ్గలేదు. ప్రస్తుతం భాగ్యశ్రీ విజయ్ దేవరకొండ ప్రధాన పాత్రలో రూపొందుతోన్న పాన్-ఇండియా చిత్రం %ఎఱ%12లో కథానాయికగా నటిస్తూ మరింత గుర్తింపును అందుకునే దిశగా అడుగులు వేస్తోంది. అలాగే రామ్ పోతినేని తో కూడా ఒక సినిమా చేసేందుకు సిద్ధమైంది. అమ్మడు ఇండస్ట్రీలో గట్టిగానే ఆఫర్స్ అందుకుంటోంది. ఇక లేటెస్ట్ ఫోటోషూట్‌లో భాగ్యశ్రీ ఎరుపు డ్రెస్ లో సంప్రదాయిక లుక్స్ తో పాటు, లేటెస్ట్ గ్లామర్ హంగులతో ఆకట్టుకుంటోంది. ఆమె బొంగురు జుట్టు, తేలికైన ఆభరణాలు ఆమె లుక్‌కు అదనపు ఆకర్షణను తెచ్చిపెట్టాయి. ప్రస్తుతం ఆమె దుల్కర్ సల్మాన్, రానా దగ్గుబాటి కాంబినేషన్‌లో తెరకెక్కుతోన్న మరో చిత్రంలో కూడా నటించనుంది. భాగ్యశ్రీ తన ఫోటోషూట్‌లతో, నిత్యం సోషల్ మీడియా ద్వారా అభిమానులను మెప్పించడంలో ముందుంది. ఈ లేటెస్ట్ ఫోటోలు ఆమె వింటేజ్ అందానికి ఒక నిదర్శనమని చెప్పుకోవచ్చు. ఆమె కెరీర్‌లో సక్సెస్ ల్యాండ్‌మార్క్ సాధిస్తే, భాగ్యశ్రీని నెక్ట్ జనరేషన్ స్టార్ హీరోయిన్‌గా వెలుగుతుందని చెప్పవచ్చు. ఎందుకంటే ప్రస్తుతం ఇండస్ట్రీలో హీరోయిన్స్ కొరత ఉంది. సీనియర్ బ్యూటీలు ఫామ్ లో లేరు. సక్సెస్ ట్రాక్ లో ఉన్న బ్యూటీలు బిజీగా ఉన్నారు. కాబట్టి ఓ వర్గం హీరోలకు హీరోయిన్స్ కావాల్సి ఉంది. ఈ తరుణంలో భాగ్య శ్రీకి మంచి అవకాశాలు వచ్చే ఛాన్స్ ఉంది. ఇక తన ఫోటోల ద్వారా భాగ్యశ్రీ అందం, అభినయం రెండింటినీ బలంగా చాటుతోంది. మరి ఆమె తర్వాతి చిత్రాలు మరింత గుర్తింపు తీసుకువస్తాయో లేదో చూడాలి!





# చీరకట్టులో కవ్విస్తున్న రుక్మిణి అందం





కన్నడ భామ రుక్మిణి వసంత్ 'సప్తసాగరాలు దాటి' మూవీ సిరీస్ తో మంచి గుర్తింపు అందుకుంది. అందులో సెటిల్డ్ పెర్ఫార్మెన్స్ తో ఆకట్టుకుంది. ఈ సినిమా తర్వాత కన్నడ నాట రుక్మిణి స్టార్ట్ హీరోయిన్ గా మారిపోయింది. ఇక తెలుగు, తమిళ్ భాషలలో కూడా తెరంగేట్రం చేసింది. తెలుగులోకి ఇప్పటికే 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' సినిమాతో రుక్మిణి హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. ఈ మూవీ పెద్దగా ఆకట్టుకోలేదు. / కన్నడంలో 'బగీరా' మూవీతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ మూవీ డిజాస్టర్ అయ్యింది. శివరాజ్ కుమార్ తో 'భారతి రంగల్' మూవీ రీసెంట్ గా రిలీజ్ అయ్యి పాజిటివ్ టాక్ సొంతం చేసుకుంది. ఇక తమిళంలో విజయ్ సేతుపతి కి జోడీగా 'ఏస్' అనే సినిమా చేస్తోంది. అలాగే శివ కార్తికేయన్ ఏ ఆర్ మురుగదాస్ కాంబినేషన్ లో తెరకెక్కుతోన్న చిత్రంలో కూడా రుక్మిణి వసంత్ హీరోయిన్ గా చేస్తోంది. తెలుగులో కొన్ని సినిమాలు డిస్కషన్ స్టేజ్ లో ఉన్నాయని తెలుస్తోంది. ఇలా మెల్లగా ఒక్కో మెట్టు ఎక్కుతూ తన టాలెంట్ తో రుక్మిణి వసంత్ అందరికి చేరువ అవుతోంది. మరీ ఎక్కువగా గ్లామర్ అవుట్ ఫిట్ లతో కనిపించకపోయిన చక్కనైన చీరకట్టులో కూడా రుక్మిణి వసంత్ సమ్మోహనం చేస్తోంది. అందుకే ఆమెకి కుర్రాళ్ళు ఫ్యాన్స్ గా మారిపోతున్నారు. ఈ బ్యూటీని తెలుగులో మంచి సక్సెస్ ఫుల్ మూవీలో చూడాలని ఆమె ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. ఇదిలా ఉంటే రుక్మిణి వసంత్ ఇన్ స్టాగ్రామ్ లో యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా తన అప్డేట్స్ ని షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా ఆమె చేసిన బగీరా మూవీ ఓటీటీలోకి వచ్చింది. ఇందులో ఆమె లుక్స్ కి సంబందించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. చీరకట్టులో చాలా చక్కగా రుక్మిణి ఉందనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. మెస్మరైజ్ చేసే అందంతో, మాయ చేసే నవ్వుతో ఇట్టే ఆకట్టుకుంటుంది. ఈ ఫోటోలు ప్రస్తుతం ట్రెండ్ అవుతున్నాయి. పాన్ ఇండియా రేంజ్ లో ఒక్క సక్సెస్ పడితే ఆమె రేంజ్ అమాంతం పెరిగిపోతుందని ఫ్యాన్స్ ఎక్స్ పెక్ట్ చేస్తున్నారు.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com